VISALAANDHRA Phone No. 75301 ఉదయం *** Regd. No. H/VJ 47

విశాలాంధ్ర

సంపుటి 26 సంచిక 202 | విజయవాడ 17—11—76 బుధవారం | 6 పేజీలు 30 పైసలు

విశాలాంధ్ర చందా వివరాలు

	ఏజెంట్లుద్వారా	పోస్టుద్వారా
నెల చందా	9–20	9–80
మూడు నెలలు	27–60	29–40
ఆరు నెలలు	55–20	58–80
సంవత్సరం	110–40	117–60

ఈ రేటు అడ్వాన్సుగా చందా చెల్లించినవారికి మాత్రమే వర్తించును

1898 నుండి ప్రసిద్ధి గాంచినది పండిత డి.గోపాలాచార్యులవారి జీవామృతం ఆరోగ్యమునకు - బలమునకు ఆయుర్వేదాశ్రమం (ప్రై) లిమిటెడ్ 100 జి.ఎన్.రోడ్ మదరాసు,17

సోవియట్ - యుగోస్లావియా మైత్రీ సంబంధాల పటిష్టత : బెల్గ్రేడ్ లో బ్రెజ్నెవ్ ఉద్ఘాటన

బెల్గ్రేడ్, నవంబరు 15

యుగోస్లావియాను ఆక్రమించాలనే ఉద్దేశం సోవియట్‌కులేదని, ఇది పట్టిమాన వృద్ధింపజేసిన కాకమ్మ కథలి సోవియట్ కమ్యూనిస్టుపార్టీ ప్రధానకార్యదర్శిలియొనిడ్ బ్రెజ్నెవ్ నేడు యిక్కడ తన గౌరవార్థం యుగోస్లావియా అధ్యక్షులు జోసెఫ్ బ్రోజ్ టిటో ఏర్పాటుచేసిన విందులో అన్నాడు.

"మేతోగలంపామంచి సంబంధాలను కలుషితం చేయ పూనుకోవడం వక్రమార్గమే కొన్ని ప్రాంతాలలో ఇటీవల ఒక నరదాగా వుందని" బ్రెజ్నెవ్‌అన్నారు.

యుగోస్లావియాను రక్షణ లేనటువంటి పాప అయిన రెడ్ రైడింగ్ హుడ్‌గానూ, సోవియట్‌ను ముక్కలు ముక్కలు చీల్చి తినేందుకు సిద్ధంగా వున్న క్రూరమైన తోడేలుగానూ చూపేందుకు ఈ కాకమ్మ కథల రచయితలు ప్రయత్నిస్తున్నారని ఆయన అన్నారు.

ఈ కాకమ్మకథల అంతరార్థమేమిటో తెలియదు. సోషలిస్టుదేశాలమధ్యఉండే సంబంధాలనుఅర్థంచేసుకోవడంలోలోపమైన కావచ్చు లేదా నిరంతరంగా ప్రచారంలోపెట్టే అబద్ధాన్ని ప్రజలు నమ్మేస్తారనే దుష్ట అభిప్రాయమైనా కావచ్చునని బ్రెజ్నెవ్ వివరించారు.

యుగోస్లావియాతో స్నేహసంబంధాలను పూర్తి సమానం పరస్పర గౌరవం పరియు విశ్వాసం, ఒకరి ఆంతరంగిక వ్యవహారాల్లో మరొకరు జోక్యం చేసుకోకుండా వుండే ప్రాతిపదికపై అభివృద్ధి పరచుకునేందుకు పటిష్టం చేసుకునేందుకు సోవియట్ యూనియన్ ప్రయత్నిస్తున్నదని బ్రెజ్నెవ్ అన్నారు.

సోషలిస్టు నిర్మాణంలో సోవియట్, యుగోస్లావియాల మధ్య తేడాలున్నప్పటికి సోవియట్. యూగోస్లావియాల సంబంధాలను యింకా ముందుకు తీసుకెళ్ళి అభివృద్ధి చేసుకునేందుకు పటిష్టమైన పునాది వుందని బ్రెజ్నెవ్ అన్నారు.

సోవియట్ యూనియన్,యుగోస్లావియాలలో సోషలిస్టు, కమ్యూనిస్టు నిర్మాణ నిర్దిష్ట సమస్యల పరిష్కారం మార్గాలు పలు విషయాల్లో భిన్నంగా వున్నాయి. కాని మౌలికమైన సమస్యలైన కార్మికవర్గానికి కార్మిక ప్రజలందరికీ అగ్రభాగాన నిలిచే కమ్యూనిస్టుపార్టీ ప్రధానపాత్ర, సోషలిస్టు ప్రజాస్వామ్యాభివృద్ధి, శ్రామిక ప్రజల పాదార్థిక, ఆత్మిక అవసరాలను సంతృప్తి పరచేందుకు సామాజిక ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంపొందించడంలో రెండు దేశాలకు మార్క్సిజం - లెనినిజం సూత్రాలు ప్రాతిపదికగా వున్నాయి.

మన పార్టీల, మన ప్రజల స్నేహాన్ని అధికాధికంగా ప్రోదిచేసే మహోన్నతం ఈ మార్క్సిజం - లెనినిజంలోనే దినదినాభివృద్ధి చెందుకున్నాయని ఆయన అన్నారు.

స్నేహ సహకారాభివృద్ధిలో సోవియట్ యూనియన్, యుగోస్లావియాలు యిదివరకే ఎంతో సాధించాయి. గత ఐదుసంవత్సరాల్లో సోవియట్ యుగోస్లావియా వాణిజ్యం రెట్టింపు అయింది. ఇవుడే ప్రారంభమైన మూడవ పంచవర్ష వాణిజ్యం రెట్టింపుకన్నా మించే అవకాశాలు న్నాయని ఆయన అన్నారు.

ప్రస్తుత ప్రపంచ రాజకీయాల మౌలిక సమస్యలపై సోవియట్ యూనియన్ యుగోస్లావియాలు ఒకే విధమైన, సన్నిహితమైన వైఖరులు కలిగి వున్నాయని ఆయన అన్నారు.

టిటోతో ప్రసంగం

సోవియట్‌యూనియన్-యుగోస్లావియాల మధ్య సన్నిహిత సంబంధాలు అభివృద్ధికావడం రెండు దేశాల ప్రజలకు మాత్రమే ప్రాధాన్యత కల్గిన అంశం కాదనీ, శాంతి, చురుకైన శాంతియుత సహజీవన పోరాటానికి, సామాజిక ప్రగతి పోషణకునికి ఈ దారితోడ్పడిందని బ్రెజ్నెవ్ ప్రసంగానికి సమాధానంగా అధ్యక్షులు టిటో అన్నారు.

విజయవంతమైన మన సహకారం స్వాతంత్ర్య సూత్రాలపట్ల పరస్పర గౌరవం, ఆంతరంగిక అభివృద్ధిలోగల కనిష్ట జ్ఞానపట్ల గౌరవం, అంతర్జాతీయ పరిస్థితిపై మన దేశాలు, మన పార్టీలకు గల యుక్తాయుక్త విచక్షణ పునాదిపై అధారపడి వున్నాయన్నారు.

అంతర్జాతీయ పరిస్థితి యిప్పటికీసంతృప్తికరంగా లేదని ఆయన అన్నారు.

బ్రెజ్నెవ్‌కు "స్వాతంత్ర్యయోధుడు" బిరుదు ప్రదానం

మార్షల్ టిటోచే

బెల్గ్రేడ్, నవంబరు 15

ప్రస్తుతం యుగోస్లావియాలో పర్యటిస్తున్న సోవియట్ కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి లియొనిడ్ బ్రెజ్నెవ్‌కు యుగోస్లావియాలో అత్యంత ఉన్నతమైన సైనిక గౌరవానికి ప్రతీక అయిన "స్వాతంత్ర్య యోధుడు" అనే అవార్డు బహూకరించబడింది.

ప్రత్యేక ఉత్సవంలో యుగోస్లావియా అధ్యక్షులు మార్షల్ టిటో బహూకరించారు.

ఈ సందర్భంగా బ్రెజ్నెవ్ ప్రముఖ సోవియట్ చిత్రకారుడు గురిజనోవ్ చిత్రించిన టిటో చిత్రపటాన్ని టిటోకు బహూకరించారు.

రెండో ప్రపంచ యుద్ధంలో సోవియట్ యూనియన్, యుగోస్లావియా, యితర దేశాలపోపాలు కలసి హిట్లర్‌కు వ్యతిరేకంగా తమ స్వాతంత్ర్యం, యూరప్‌స్వాతంత్ర్యం, మానవాళి స్వాతంత్ర్యంకొరకు పోరాటాన్ని బ్రెజ్నెవ్ గుర్తు చేస్తూ ప్రసంగించారు.

రాష్ట్రంలో దుర్భిక్ష పరిస్థితులపై చర్చకు శాసనసభ సమావేశం

సభ్యుల డిమాండ్‌కు శ్రీ ముఖ్యమంత్రి సుముఖత

(విశాలాంధ్ర విలేకరి)

హైద్రాబాదు నవంబరు 16

రాష్ట్రంలో ఏర్పడిన కరువు పరిస్థితిని చర్చించడానికి శాసనసభ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేద్దామని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేడు యిక్కడ ప్రకటించారు.

నేడు యిక్కడ సమావేశమయిన శాసన సభ 44వ రాజ్యాంగసవరణను ధృవీకరణను ప్రధానంగా చర్చిస్తున్న కారణంగా ప్రశ్నోత్తరాలను, సావధాన తీర్మానాలను సభలో అనుమతించలేదు.

సభ్యులు పలువురు పలు అభ్యంతరాలు తెలియజేశారు.

ముఖ్యమంత్రి కల్పించుకొని, దుర్భిక్ష పరిస్థితినిగూర్చి చర్చించడానికి ప్రత్యేకమైన ఒక సమావేశాన్ని పిలవడానికి సుముఖత ప్రకటించారు.

ఎప్పుడని కమ్యూనిస్టు పక్ష నాయకులు శ్రీ వేములపల్లి శ్రీకృష్ణ అడిగిన ప్రశ్నకు ముఖ్యమంత్రి జవాబును యివ్వకుండా దాట వేశారు.

సభలో ప్రశ్నోత్తరాలకు, సావధాన తీర్మానాలకు అవకాశం లేకుండా సమావేశ పరచడం నిబంధనలకు భిన్నమని శాసనసభలో మంత్రి శ్రీ సర్వారెడ్డి ప్రవేశ పెట్టిన తీర్మానంపై శ్రీ ఎ. శ్రీరాములు అభ్యంతరం తెలిపారు.

ప్రత్యేక సమావేశాలను ఏర్పరిచే అవకాశం నిబంధనావళిలో లేదని శ్రీ సి.వి.కె. రావు తెలియజేశారు.

కమ్యూనిస్టుపక్ష నాయకులు శ్రీ వేముల పల్లి శ్రీకృష్ణ రాష్ట్రంలో చాలా తీవ్రంగా ఏర్పడిన 'కరువు' పరిస్థితులను సభ చర్చనీయాంశం కాకుండా ప్రశ్నోత్తరాలు ఎజెండా ప్రవేశ పెట్టడం సమంజసనీయం కాదని అన్నారు.

ప్రశ్నోత్తరాలకు, సావధాన తీర్మానాలకు అవకాశంకల్పించాలనికోరారు. ప్రభుత్వం పునరాలోచించాలని కోరారు.

ప్రభుత్వం ప్రతిపాదించిన సమస్యలను తప్ప మరేయితర సమస్యలను చర్చించకూడదనేది నిబంధనలకు విరుద్ధమని శ్రీ వంకా సత్యనారాయణ (కమ్యూనిస్టు) అభ్యంతరం తెల్పారు.

శ్రీ పందపాటి నాగిరెడ్డి, శ్రీమతిఈశ్వరీ బాయిలు కూడా ఇల్లాంటి అభ్యంతరాలనే లేవనెత్తారు.

స్పీకరు శ్రీ దశరథరామిరెడ్డి సభ్యుల అభ్యంతరాలకు సమాధాన మిచ్చి త్రోసి పుచ్చారు.

శాసనమండలిలో

రాష్ట్రంలో ఇటీవల అనావృష్టి, తుపాను వల్ల అనేక ప్రాంతాల్లో ఏర్పడిన దుర్భర పరిస్థితులు, పేదప్రజల బాధలను గురించి, చేబట్టాల్సిన చర్యలను గురించి చర్చించడానికి అవకాశం ఇవ్వాలని నేడు శాసనమండలిలో కమ్యూనిస్టుపార్టీ తదితర ప్రతిపక్ష సభ్యులంతా డిమాండ్ చేశారు.

ప్రస్తుత సమావేశాలు ప్రభుత్వ కార్యక్రమం మినహా సభ్యుల ఏ ఇతర అంశాలు చర్చించబోవని, దానికి సంబంధించిన పత్ర నిబంధనలు, సూత్రాలు ప్రస్తుత సమావేశానికి వర్తించకుండా సస్పెండ్ చేయాలని సభా నాయకులు ప్రవేశపెట్టిన తీర్మానాలలో కోరారు.

రెండు సభలోను తీర్మానాలు మూజువాణి ఓటులో ఆమోదించడం జరిగింది.

శాసన మండలిలో శ్రీకృష్ణమూర్తి నాయుడు తీర్మానం ప్రవేశ పెట్టిన వెంటనే శ్రీ వి. వి. రాఘవాచారి లేచి రాజ్యాంగ సవరణలను ఆమోదించాల్సిన అవశ్యకతను తాము కాదనడం లేదని అయితే రాష్ట్రంలో ఏర్పడిన తీవ్ర అనావృష్టి పరిస్థితులు, తుపాను వల్ల ప్రజలకు ఏర్పడిన కష్టాలు, బాధలను సభలో చెప్పడానికి కూడా అవకాశం కల్పించాలని కోరారు.

రాజ్యాంగ సవరణలను ఆమోదించిన అనంతరమైనాసరే రాష్ట్రంలోని తీవ్రసమస్యలను గురించి చర్చించడానికి అవకాశమివ్వాలని శ్రీ రాఘవాచారి కోరారు.

కమ్యూనిస్టుపక్ష నాయకులు శ్రీ వై. వి. కృష్ణారావు ఈ సమావేశాన్నిప్రత్యేక సమావేశంగా పిలవడం ఎలాసాధ్యమని ప్రశ్నించారు. ఈ సమావేశ కార్యక్రమంలో ఒక్క రాజ్యాంగ సవరణలకే పరిమితంకాక ఏడు ఆర్డినెన్సుల స్థానే బిల్లులను కూడా చేర్చినందున ఇవి ప్రత్యేక సమావేశం కాబోదని ఆయన అన్నారు.

అందువల్ల రాష్ట్ర తీవ్ర సమస్యల చర్చకు అవకాశమివ్వాలని అన్నారు.

రాష్ట్రంలో ఏర్పడిన తీవ్ర సమస్యలను చర్చించకపోతే ప్రతిపక్షమో, ప్రభుత్వ పక్షమో అని కాక మొత్తం సభే తన బాధ్యతలు, విధులను నిర్వర్తించడంలో విఫలమైనట్లు అవుతుందని ఆయన పేర్కొన్నారు.

శ్రీ కె. యస్. మహేంద్ర తీర్మానం పట్ల తమ నిరసనను తెలుపుతూ రెండు రోజుల సమావేశంలో అతి ముఖ్యమైన రాజ్యాంగ సవరణలను, ఏడు అతి ముఖ్యమైన బిల్లులను పరిశీలించడం ఎలా సాధ్యమని ప్రశ్నించారు.

రాజ్యాంగ సవరణలకు ప్రాధాన్యత ఇవ్వడం అవసరమని, అయితే యింకుకు ఇతర కార్యక్రమాలు రద్దుచేయాల్సిన అగత్యంలేదని అన్నారు.

అసలు శీతాకాల సమావేశం ఈ రోజుల్లో జరగాల్సి వుంది. ఈ సమావేశం జరుపుతున్నారు. రాష్ట్రం ఎదుర్కొంటున్న అత్యవసర సమస్యలను మళ్ళీ ఏప్రిల్ వరకు అంటే అరు నెలలపాటు వాయిదా వేయాలనడంలో ఔచిత్యాన్ని శ్రీ మహేంద్ర ప్రశ్నించారు.

సభా నాయకులు శ్రీ కృష్ణమూర్తి నాయుడు జోక్యం కల్పించుకొంటూ ఏప్రిల్ వరకు ఆగాల్సిన పనిలేదని యీ లోగానే సమావేశాన్ని అన్నీ చర్చించవచ్చాడు. అయితే అయన మళ్ళీ సమావేశం లేదేని గురించి స్పష్టంగా ఏమీ చెప్పలేదు. అనంతరం తీర్మానాన్ని సభ మూజువాణి ఓటులో ఆమోదించింది.

అమెరికా వీటో

ఐ. రా. స, నవంబరు 15

ఐ. రా. స. సభ్యత్వానికి వియత్నాం పెట్టుకొన్న దరఖాస్తుపై భద్రతా సంఘంలో అమెరికా నేడు తిరిగి వీటో ప్రయోగించింది.

భద్రతా సంఘంలో రెండేళ్ళలో అమెరికా వీటో చేయడం యిది పదవసారి. భద్రతా సంఘంలో గల 15 దేశాలలో 14 దేశాలు వియత్నాంకు అనుకూలంగా ఓటు చేశాయి.

తన వీటోకు అమెరికా పాత కారణాన్నే పల్లించింది. వియత్నాం యుద్ధంలో జోక్యం తెలియకుండా పోయిన అమెరికా పైనికుల సంఖ్యను వియత్నాం తెలియజేయలేదనే సాకుతో వీటో చేసింది.

తొలుత చర్చల్లో భద్రతా సంఘంలోని సభ్యులు కొనటువంటి భారత్‌తో సహా పలు దేశాలు వియత్నాంకు తక్షణమే సభ్యత్వం మివ్వాలని వాదించాయి. వియత్నాం శాంతి కాముకదేశం. అందువల్ల అది ఐ. రా. స. సభ్యత్వానికి అర్హమైనదని ఈ దేశాలు వాదించాయి.

వియత్నాంకు సభ్యత్వం నిరాకరించడం విషాదకరమే అవుతుందనీ, ఐ. రా. స. పత్రంలోని అన్ని షరతులను సంతృప్తి పరచిన వియత్నాం సభ్యత్వానికి వ్యతిరేకంగా వీటో ప్రయోగించడం వింతగా వుంటుందని తొలుత భారత శాశ్వత ప్రతినిధి శ్రీ రిఖి జైపాల్ అన్నారు.

ఈ సమస్యపై అమెరికా వీటో వినియోగించకుండా వున్నచో ఐ. రా. స. ప్రతిష్ట పెరగడమే కాకుండా దాని ప్రతిష్టకూడా పెరుగుతుందని అన్నాడు. వియత్నాం సభ్యత్వానికి వ్యతిరేకంగా ఒక్కటొకటుకూడారాకూడదనిగత సంవత్సరం ఐ.రా.స. సర్వసభ్య సమావేశం చేసినప్రకటనను శ్రీ రిఖిజైపాల్ గుర్తు చేశారు.

"యుద్ధంలో పాడతెలియని సైనికులు అని అమెరికాచేస్తున్న ఆరోపణకు ఐ.రా.స పత్రానికి సంబంధంలేదనీ, అమెరికా ప్రతినిధి ప్రసంగం తన ప్రభుత్వ తప్పుడు, పనలేని వాదనలను సమర్థించు కునేందుకు చేసిన వృథా ప్రయాసేనని రాయబారి దిగ్విజయ్ అన్నారు.

అమెరికా వీటో మొదటిసదనీ, ఏకపక్షమైనదనీ, అమానవీయమైనదని పలుదేశాలు పలు రకాలుగా వర్ణించాయి.

ఐక్య వియత్నాంగా ఏర్పాటైన తరువాత వియత్నాం ఈ సంవత్సరం ప్రారంభంలో ఐరా స సభ్యత్వానికి తిరిగి దరఖాస్తు చేసింది. ఈ సమస్య భద్రతా సంఘంలో సెప్టెంబరు నెలలో చర్చకు వచ్చింది. కాని అధ్యక్ష ఎన్నికల తరువాత సమస్యను ఏకాభిప్రాయంతో తీసుకోవాలని భద్రతా సభ్యత్వంచేసిన సూచనను వియత్నాం, దాన్ని అంగీకరించే దేశాలు అంగీకరించాయి.

భారత - బల్గేరియాల మధ్య పటిష్ట సంబంధాలు : జివ్‌కోవ ఆశాభావం

న్యూఢిల్లీ, నవంబరు 16

ప్రధాని శ్రీమతి గాంధీతో తాను జరిపే "ఫలప్రదమైన చర్చలు" ఉభయదేశాల మధ్య స్నేహ సంబంధాలను మరింత పటిష్టం చేయగలవని బల్గేరియా అధ్యక్షులు జివ్‌కోవ్ ఆశాభావం వ్యక్తం చేశారు.

ఇక్కడి విమానాశ్రయంలో అయన పత్రికలవారితో మాట్లాడుతూ, భారత్ సువంపన్నమైన సాంస్కృతిక వారసత్వం కలిగివుందని, మానవ నాగరికతకు అది ఎంతగానో తోడ్పడిందని ఆయన పేర్కొన్నారు. వివిధ రంగాలలో భారత్‌సాధించిన ఘన విజయాలను బల్గేరియా హర్షిస్తున్నదన్నారు.

ఉభయ దేశాల మధ్య స్నేహసహకారం ప్రపంచ శాంతిని పటిష్టం చేయడంలో శ్రీమతి గాంధీ చేసిన కృషిపట్ల బల్గేరియాలో అత్యంత గౌరవ భావం ఉందని ఆయన తెలిపారు.

అంతకు ముందు, ఆయన బెల్‌గ్రేడ్‌నుండి దిగుతుండగా గౌరవ సూచకంగా 21 ఫిరంగులు ప్రేల్చిన అనంతరం ఆయనను భారత నాయకులు పూలమాలతో ముంచెత్తారు. తర్వాత ఆయన పైనిక గౌరవందండం స్వీకరించారు.

ఆయనకు స్వాగతం పలికిన వారిలో సీనియర్ సైనిక, పౌర అధికారులు, పార్లమెంటు సభ్యులు, పెద్ద సంఖ్యలో దౌత్య వ్యవహర్తలు వున్నారు.

జివ్‌కోవ్ వెంట వచ్చిన 37 మంది సభ్యులతో బల్గేరియా విదేశాంగ మంత్రి పెట్షో డెనోవ్, మిషన్ బిల్డింగ్, మెటలర్జీ మంత్రి నికోలా కాల్పేవ్, విదేశ వాణిజ్యమంత్రి ఇవాన్‌నెదెవ్, ఇతర ఉన్నత శ్రేణి బల్గేరియా అధికారులు వున్నారు.

ప్రధాని శ్రీమతి గాంధి ఆయన గౌరవార్థం దేవు విందు చేస్తారు.

ఆయన యిక్కడవున్న సమయంలో ఆర్థిక, సాంకేతిక సహకారానికి చెందిన కొన్ని ఒప్పందాలపై సంతకాలు చేస్తారు ఆయన బెంగుళూరులోని పారిశ్రామికసంస్థలను కూడా సందర్శిస్తారు.

భారత అణు పరిశోధన కేంద్రం సందర్శించడానికి ఆయన ఈనెల 20 న బొంబాయి వెళతారు.

బల్గేరియా పత్రికల ఆసక్తి

సోఫియా, నవంబర్ 16

భారత్‌తో తమ దేశం ఆర్థిక, సాంస్కృతిక సంబంధాలను పెంపు చేసుకోవడంపట్ల బల్గేరియా పత్రికలు, నాయకులు విశేష ఆసక్తిని ప్రదర్శిస్తున్నారు.

రు. 20వేల గోధుమ స్వాధీనం

బెంగుళూరు, నవంబరు 15

తమిళనాడుకుచు 20 వేలవిలువచేసేగోధుమను దొంగ రవాణాచేస్తున్న లారీనిఅహారశాఖ అధికారులు నేడు యిక్కడ స్వాధీనం చేసుకున్నారు.

లారీ డ్రైవరును, క్లీనరును అరెస్టుచేశారని అధికారి ప్రకటనలో తెలుపబడింది.

44వ రాజ్యాంగ సవరణ బిల్లుకు రాష్ట్ర శాసనసభ ధృవీకరణ

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాదు, నవంబరు 16

నేడిక్కడ ప్రారంభమైన రాష్ట్ర శాసన సభ సాయంత్రం చర్చల అనంతరం పార్లమెంటు ఉభయ సభలు ఆమోదించిన 44 వ రాజ్యాంగ సవరణ బిల్లును ధృవీకరించింది.

సభ్యుల చర్చలకు ముఖ్యమంత్రి సమాధానమిచ్చిన అనంతరంతీర్మానాన్ని సభ్యులు ధృవీకరించారు. నిర్ణయించిన సమయం కన్నా 10 నిముషాలు ముందే శాసనసభ రేపటికి వాయిదా పడింది.

అంతకుముందు జరిగినచర్చలకు ముఖ్యమంత్రి సమాధానమిస్తూ, ప్రజాస్వామ్యానికి పరిరక్షకులుగా తామే పట్టామన్నట్లు ఇద్దరు, ముగ్గురు సభ్యులు సవరణల వ్యతిరేక ప్రసంగాలను ప్రస్తావించి, "అది మాకు వుంది. దాని రక్షణకే ఈ మార్పులు. 28 సంవత్సరాల అనుభవంతో, చాలా అలస్యంగా చాలా చాలా చర్చించి తీసుకొని వస్తున్నాం" అని అన్నారు.

28 సంవత్సరాలుగా దేశంలో చెలరేగిన గందరగోళం తర్వాత సుప్రీంకోర్టు కన్నా పార్లమెంటే అధిక్యత అని నిర్ధారణ చేయడానికి ఈ సవరణలు తీసుకు వచ్చాం.

రాజ్యాంగం భగవద్గీత, బుర్రాన్ వంటిది కాదు. ప్రజల అవసరాలకు అనుగుణంగా ఇప్పుడు, ఎప్పుడూ మార్చాల్సి వుంటుందని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు తెలియజేశారు.

సవరణలపై వ్యతిరేకతలను ప్రస్తావించి, రాజా రామమోహన్‌రాయ్ సతీ సహగమనం వ్యతిరేకించినప్పుడు, కందుకూరి వితంతు వివాహాలను ప్రోత్సహించినప్పుడు గాంధీ మహాత్ముడు హరిజనుల దేవాలయ ప్రవేశానికి మద్దతు యిచ్చినప్పుడు వ్యతిరేకించిన వారు వున్నారని అయన జవాబిచ్చారు.

ఎన్నికలను ఒక సంవత్సరం వాయిదా వేయడాన్ని అయన సమర్థిస్తూ, ఈనాడు ఎన్నికలు నిర్వహిస్తే మాకే లాభం తప్ప మీకు లేదు. ఇప్పుడు నిర్వహించినా ఈ రాష్ట్రంలో మాకు మెజారిటీ వస్తుంది. అత్యవసర పరిస్థితి తొలగించకుండా రాష్ట్ర ప్రభుత్వాన్ని మేము ఈనాడు నడపగల ధైర్యం మాకుందని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు ప్రకటించారు.

నేటి ఈ పరిస్థితికికారణం కోర్టులు తీసుకువచ్చాయి. కార్యనిర్వాహక హక్కులనుకూడా చేజిక్కించుకోడానికి ప్రయత్నాలుచేస్తున్న సందర్భంగా వాటి పరిధిని నిర్ణయించాల్సి వచ్చిందన్నారు.

చర్చను అంతకుముందు కమ్యూనిస్టు సభ్యులు శ్రీ వంకా సత్యనారాయణముగిస్తూ, సోషలిజంపై ధ్యేయంగాప్రకటించుకున్నంత మాత్రాన సోషలిజం రాదు. దీన్ని అధారంగా చేసుకొని గుత్త సంస్థలపై పోరాటం జరిపినప్పుడే అది సాధ్యమని చెప్పారు.

20 అంశాల అమలు పేరుతో ఎన్నికలు వాయిదా వేయడం సరయినది కాదన్నారు. ప్రజల అభిప్రాయాలకు భిన్నంగా వ్యవహరిస్తే పలితాలు భిన్నమే కాకుండా అభివృద్ధి నిరోధకులకు పనియోగపడతాయని ఆయన హెచ్చరించారు.

రాజ్యాంగమౌలిక స్వరూపంలో మరికొన్ని మార్పుల ఆవశ్యకత

చర్చను ప్రారంభిస్తూ శ్రీ శ్రీకృష్ణ స్పష్టీకరణ

(విశాలాంధ్ర విలేకరి)

హైద్రాబాదు, నవంబరు 16

దేశంలో నేడు వివిధ రాజకీయ శక్తుల మధ్య జరుగుతున్న ఘర్షణల పలితంగా ప్రవేశపెట్టిన రాజ్యాంగ సవరణలు స్థూలంగా దేశ పురోభివృద్ధికి దోహదపడే సరైన మార్గంలో వున్నాయని నేడిక్కడ శాసన సభలో కమ్యూనిస్టుపక్ష నాయకులు శ్రీవేముల పల్లి శ్రీకృష్ణ స్పష్టీకరించారు.

పార్లమెంటు ఉభయసభలు ఆమోదించిన 44 వ రాజ్యాంగ సవరణ బిల్లును ధృవీకరించడానికి నేడిక్కడ ప్రారంభమైన శాసన సభ ప్రత్యేక సమావేశంలో దానికిసంబంధించిన తీర్మానంపై శ్రీ శ్రీకృష్ణ చర్చను ప్రారంభిస్తూ కమ్యూనిస్టుపార్టీ వైఖరివెల్లడించారు.

ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు సవరణ బిల్లు ధృవీకరణకై తీర్మానాన్ని అంతకు ముందు సభలో ప్రవేశపెట్టారు.

శ్రీ శ్రీకృష్ణ చర్చను ప్రారంభిస్తూ మన శాసనసభకు పార్లమెంటుచేసిన బిలునుధృవీకరించే లేదా తిరస్కరించే అవకాశం వుంది. కమ్యూనిస్టుపార్టీగా మేము హృదయ పూర్వకంగా బలపర్చే సవరణలను అందులోఇంకా సమీక్షించవలసిన సవరణలను పూర్తిగా తిరస్కరించే మరికొన్ని సవరణలు ప్రవేశపెట్టిన రాజ్యాంగ సవరణ తీర్మానంలో వున్నాయని అయన చెప్పారు.

అదేక సూత్రాలలో 'సోషలిజం, సెక్యులరిజం' పదాలను చేర్చడం పట్ల అభినందిస్తున్నాం. అంతమాత్రాన ఈ రాజ్యాంగం సోషలిస్టురాజ్యాంగా కమ్యూనిస్టు పార్టీ గతంలో పరిగణించలేదు, యిప్పుడు పరిగణించదు" అని శ్రీ శ్రీకృష్ణ అన్నారు. ఏ సోషలిస్టు రాజ్యాంగంలో, వ్యవస్థలో ఆస్తి హక్కు లేదు. దీన్ని రద్దు చెయ్యడానికి పనిచేసే హక్కు కల్పించడానికి మరికొన్ని పరిశ్రమలను జాతీయం చెయ్యడానికి రాజ్యాంగ మౌలిక స్వరూపం ఇంకా మార్చాల్సిన అవసరం వుందని శ్రీ శ్రీకృష్ణ వ్యక్తంచేశారు.

ప్రభుత్వ ప్రజాతంత్ర వ్యతిరేక చర్యలను ప్రస్తావిస్తూ ఎన్నికలను వాయిదా వేయాల్సిన అవసరం ఎందుకు ఏర్పడిందో అర్థం కావడంలేదన్నారు. పార్లమెంటు పదవీ కాలం అదు సంవత్సరాలకు పొడిగించాల్సిన అవసరమేమిటని ప్రశ్నించారు.

ప్రస్తుత రాజ్యాంగాన్ని కాలానుగుణంగా మార్చాల్సిన అవసరమేమిటని ప్రశ్నించారు.

పవిత్రమైన సోషలిస్టు లక్ష్యాన్ని ఆమోదించుకున్న తర్వాత కూడా నిర్ధారించకుండా, సోషలిజం లేదని చెప్పేవారుట్ల అప్రమత్తతగా వ్యవహరించాలని శ్రీ శ్రీకృష్ణ హెచ్చరించారు.

ప్రజాప్రాతమిక విషయాలను పదలిపెట్టి ప్రక్కదార్లు పట్టించే సంఘటనలు, కరువు ప్రాంతానికి వెళ్ళి ఒక మొక్క నాటి పది దండలు వేసుకొని వచ్చే వ్యక్తులపట్ల విదారాన్ని వెలిబుచ్చారు.

దేశంలో కొనసాగుతున్న అభివృద్ధినిరోధ

[మిగతా 5 వ పేజీలో]

రాజ్యాంగ సవరణ బిల్లుకు రాజస్థాన్ అసెంబ్లీ ఆమోదం

జైపూర్, నవంబరు 16

రాజస్థాన్ అసెంబ్లీలో ప్రవేశపెట్టిన 44వ రాజ్యాంగ సవరణ బిల్లును ధృవీకరించే అధికార తీర్మానాన్ని మూజువాణి ఓటులో నేడు రెండు సభలు ఆమోదించాయి.

కోస్తాఆంధ్రకు తుఫాన్‌హెచ్చరిక

మద్రాసు, నవంబరు 16

మరో తుఫాన్ తాకిడి ఆంధ్ర కోస్తా ప్రాంతానికి తాకవచ్చు.

బంగాళా ఖాతంలో గత సాయంత్రం మద్రాసుకు 760 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకరించివున్న వాయుగుండం తీవ్రమై నేటి సాయంత్రానికి మద్రాసుకు 170 కిలోమీటర్ల దూరానికి చేరుకున్నది. రేపు ఉదయం ఒంగోలు, మచిలీపట్నంల మధ్య తీరాన్ని దాటవచ్చు.

వచ్చే 48 గంటల్లో తమిళనాడులోని చెంగల్‌పట్, జిల్లాలోనూ ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు, ప్రకాశం, గుంటూరు, కృష్ణా జిల్లాల్లోనూ విస్తారంగావర్షాలుకురియవచ్చునని ఇక్కడి వాతావరణ పరిశోధన కేంద్రం తెలియజేస్తున్నది. గాలి 120 మొదలుకొని 140 కిలో మీటర్ల వేగముతో నేటి సాయంత్రం తీరప్రాంతాల్లో వీయవచ్చునని వాయుగుండం తీరప్రాంతాన్ని దాటినపుడు సముద్రపుటలలు మామూలుకన్నా రెండు మీటర్ల ఎత్తు ఎక్కువగా ఎగియవచ్చునని బులిటిన్‌లో పేర్కొనబడింది.

ఊరికంబంసుండి పెళ్ళి పీటలకు....

న్యూయార్కు, నవంబరు 16

ఉరి రాష్ట్ర జైలులో ఈనెల మరణ దండనకు గురికానున్న వ్యక్తి అతడు క్షణాలకు ముందు తనకు పెళ్ళిచేయాలని కోరుకున్నాడు.

21 ఏళ్ళ వయసుగల నికోల్ బారెట్‌ను పెళ్ళిచేసుకుంటానని జైలు గారీ మార్క్‌గిల్‌మోర్ చెప్పాడు. గత జన్మలో ఇద్దరం కలిసి ఉండిఉంటామనీ చావు తర్వాత మరో జన్మలో తిరిగి కలుసుకుంటామనీ వీరి విశ్వాసం.

ప్రోవోలో ఒక యువకుణ్ణి హత్య చేసినందుకు గిల్‌మోర్‌కు మరణ దండన విధించారు. వచ్చే వారం క్షమాదాన సంఘం సమీక్షలో గిల్‌మోర్ తుది కోరికను పరిశీలిస్తారు. ఈ సమీక్షలో మరణ దండనను యావజ్జీవ శిక్షను మార్చవచ్చు; లేదా కేసును తిరిగి సమీక్షించాలని ఉత్తర్వు చేయవచ్చు. లేదా మరణ దండన అమలు చేయాలని కోర్టుకు విజ్ఞాపన చేయవచ్చు.

అధిక సేవకు — అత్యుత్తమ సేవకు

ఆంధ్రా బ్యాంకు నేడే

ఈ క్రింది బ్రాంచీలను ప్రారంభిస్తున్నదని తెలపడానికి సంతోషిస్తున్నాము.

468 వ బ్రాంచి బిట్స్యాల్ (వరంగల్ జిల్లా)

ప్రారంభకులు : శ్రీ ఎస్. రే ఐ. ఎ. ఎస్. (వరంగల్ జిల్లా కలెక్టర్).

అధ్యక్షులు : శ్రీ ఎ. రాజిరెడ్డి ఐ. ఎ. ఎస్. (వరంగల్‌జిల్లా రెవిన్యూ ఆఫీసరు.)

ప్రకాశం జిల్లాలోని ఈ క్రింది గ్రామాలకు వర్తింపచేస్తూ

ఒంగోలు క్లస్టర్ బ్రాంచి

1. వెంగుమక్కపాలెం
2. కొణిజేడు
3. ఎర్రజెర్ల
4. కరవది
5. నాగులుప్పలపాడు
6. చదలవాడ
7. మంగమూరు

మీ అమూల్యమైన అదరణ కోరుతూ

ది ఆంధ్రా బ్యాంక్ లిమిటెడ్

రిజిస్టర్డు & సెంట్రల్ ఆఫీసు : హైదరాబాదు - 500 001

ఎస్. నాగరాజన్ జనరల్ మేనేజరు

ఓ. స్వామిరావరెడ్డి చైర్మన్

విశాలాంధ్ర

1976 నవంబరు 17 బుధవారం

సహాయక చర్యలు

రాష్ట్రంలో యీ ఏడాది విపత్కర పరిస్థితి ఏర్పడింది. అనావృష్టి, అతివృష్టి రెండూ రాష్ట్ర ప్రజల్ని ముఖ్యంగా రెతాంగాన్ని వేధించుకు తింటున్నాయి. అతివృష్టి మూలంగా ఒక్క కృష్ణా, గుంటూరు జిల్లాలలోనే దాదాపు 10 లక్షల ఎకరాల్లో పంటనష్టం జరిగింది. చెరకు, అరటి, మామిడి తదితర పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. గోదావరి డెల్టాలో గోదావరి ఆనకట్టకు గండిపడిన ఫలితంగా కొంత నష్టం జరిగింది.

అలాగే తెలంగాణా ప్రాంతం, రాయలసీమ జిల్లాలు పూర్తి అనావృష్టికి గురయ్యాయి. వేరుశనగలాంటి వాణిజ్య పంటలతో సహా మెట్టపంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. మంచినీటికి కటకటగావుంది. పశుగ్రాసం పరిస్థితి చాలా ఆందోళనకరంగా వుంది. అయితే కోస్తాప్రాంతంలో మెట్టపంటల పరిస్థితి కొన్నిచోట ఆశాజనకంగా వున్నప్పటికీ యిటీవలి తుపాను వల్ల దిగుబడితగ్గే ప్రమాదం లేకపోలేదు.

అతివృష్టి వల్ల, అనావృష్టి వల్ల యీ యేడాది ధాన్యం ఉత్పత్తి లక్ష్యం తల్లక్రిందులుగా నున్నది. గత సంవత్సరం 90 లక్షల టన్నుల ధాన్యం పండింది. ఈ సంవత్సరం కోటి టన్నుల ధాన్యాన్ని ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెటుకోవడం జరిగింది. అయితే ప్రస్తుతం ఏర్పడిన ప్రకృతి వైపరీత్యాలవల్ల అటు ఖరీఫ్ పంట, యిటు రాబిపంట రెండూ దెబ్బతింటున్నాయి.

ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం సహాయక చర్యలు ప్రారంభించి అమలుజరుపుతూ వున్నది. అన్ని జిల్లాలలోనూ సహాయక చర్యల నిమిత్తం 2 కోట్ల రూపాయలు విడుదల చేసినట్లు ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు చెప్పారు. గాజులదిన్నె మధ్యతరహా నీటి పారుదల కోసం 60 లక్షల రూపాయలు కేటాయించామని, అసంపూర్తిగా వున్న మైనర్ ఇరిగేషన్ కార్యక్రమాలను చేపట్టనున్నామని ఆయన తెలిపారు.

అనావృష్టి, అతివృష్టి సంభవించిన ప్రాంతాల్లో తక్షణమే సహాయక కార్యక్రమాలు శీఘ్రగతిన ప్రారంభించడంతో పాటు, భూమిశిస్తు రెమిషన్, అన్నిరకాల రుణాల వసూలు నాయిదా, వచ్చే పంటలకు ఉదారంగా రుణాల మంజూరు, ఆహారధాన్యాల పశుగ్రాసం సరఫరా వంటి తక్షణ చర్యలు తీసుకొని రాష్ట్ర రైతాంగాన్ని, ప్రజల్ని ఆదుకోవడం నేడు ప్రభుత్వం ముందున్న ప్రధాన బాధ్యత.

రాష్ట్రంలో పరిస్థితి తీవ్రతరమైన్నా రాష్ట్ర ప్రభుత్వంతో బాటు కేంద్ర ప్రభుత్వం కూడా తక్షణ సహాయక చర్యలు ప్రారంభించడానికి తగు ఆర్థిక సహాయం చేయవలసిన అవసరం వున్నది. తుపాను, కరువు పరిస్థితులపై చర్చలు చేసిన రాష్ట్ర మంత్రివర్గం ఒక పరిశీలక బృందాన్ని పంపాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది కూడా. అందువల్ల కేంద్ర సహాయం తక్షణమే అందితే రాష్ట్ర ప్రజలకు కొంత ఊరట కలుగుతుంది.

గిరిజన సహకార వ్యవసాయ క్షేత్రం: గంగవరంలో

పెద్దాపురం, నవంబరు 14

అక్టోబరులో సమితి గంగవరం గ్రామంలో గిరిజన సహకార వ్యవసాయ క్షేత్రానికి ఈ నెల 4 న మంత్రి శ్రీ బత్తిన సుబ్బారావు ప్రారంభోత్సవం చేశారు. కాసన సమ్మేళనాలు జుబూరి టి. రత్నబాబు స్వాగతం చెప్పారు

మంత్రికి అక్టోబరులో, గంగవరం వై. రామవరం, రాజమండ్రిలలో ఘనసన్మానం జరిగింది.

గంగవరంలో ఏర్పాటు చేసిన వ్యవసాయ క్షేత్రానికి 80 ఎకరాల భూమి వుంటే ఇందులో 16 మంది గిరిజనులు సభ్యులుగా చేరారు. ఈ క్షేత్రానికి జిల్లా కలెక్టరు శ్రీ యు. వి. రామమోహనప్రసాదు గిరిజనాభివృద్ధి సంస్థ నుండి రు. 42,500 మంజూరు చేశారు. 12 మందికి పాడలు, నారవాలు, 8 జతల ఎడ్లు యిచ్చారు. మరో 20 మందికి ఎడ్లి జతల నల్లలు యిస్తామన్నారు.

ఇప్పటికే గంగవరం గ్రామం ఆశ్రమ పాఠశాల బాలబాలికలకు మంత్రి పలకలు పంచి పెట్టారు.

అక్టోబరులో

అక్టోబరులో మంత్రి శ్రీ సుబ్బారావు లైబ్రరీ భవనానికి శంకుస్థాపన చేశారు. దీనికి లైబ్రరీ శాఖ రూ. 15 వేలు, జిల్లా కలెక్టరు రైబ్రరీసంస్థనుండి రు. 15 వేలు మంజూరుచేశారు.

సమావేశంలో గ్రామీణ ఆసుపత్రి, ఎగ్జిబిషన్ ఇంజనీరు, జిల్లాపరిషత్ కార్యదర్శి పాల్గొన్నారు.

సమితి ఆఫీసులో జరిగిన సమావేశానికి జుబూరి టి. రత్నాబాబు అధ్యక్షత వహించారు. పెద్దాపురం డిప్యూటి కలెక్టరు శ్రీ యం. శ్రీరామమూర్తి 20 అంశాల కార్యక్రమం అమలు జరిపే సమర్పణ చేశారు.

తాడేపల్లిగూడెంలో

సు॥ గో॥ జిల్లా వ్యాయామ సంఘ సమావేశం

తాడేపల్లిగూడెం, నవంబరు 1

పశ్చిమగోదావరిజిల్లా తాడేపల్లిగూడెం రైస్‌మిల్స్ అసోసియేషన్ హాలులో జిల్లా వ్యాయామ సంఘ సమావేశం ఎం. ఎల్. సి. శ్రీ డి. శివరామరాజు అధ్యక్షతన జరిగింది. తణుకు హైస్కూలు. ప్రధానోపాధ్యాయులు శ్రీ సి. సీతారామయ్య, జాతీయ ఉపాధ్యాయ సమాజపు గ్రహీత శ్రీ వి. నారాయణస్వామి రెడ్డి, సి. ఇ. టి. వీరభద్రరావులను సన్మానం చేశారు. ఈ సంఘ కార్యదర్శి శ్రీ ఎం. దానియేలు, అధ్యక్షులు శ్రీ సి. సుందరరావు సన్మాన పత్రాలను అందచేశారు.

పశ్చిమ గోదావరిజిల్లా విద్యాశాఖాధికారి శ్రీ కె. కృష్ణమూర్తి, జిల్లా గెజిటెడ్ ఇన్‌స్పెక్టరు శ్రీ సుబ్బారావు, శ్రీ రుస్తాన్ రెడ్డి, శ్రీ నరసింహారావు, పరిషత్ విద్యాశాఖాధికారి శ్రీ రమణారావు గుంటూరు రీజియన్ వ్యాయామ విద్యాధికారి శ్రీ సి. సుబ్బారావు, రాజమండ్రి రీజియన్ వ్యాయామ విద్యాధికారి శ్రీ సూర్య నారాయణ, గుంటూరుజిల్లా వ్యాయామవిద్యా సంఘ కార్యదర్శి శ్రీ అంజిరెడ్డి తదితరులు ప్రసంగించారు. 500 మంది ప్రతినిధులు హాజరయ్యారు. శ్రీ ఎం. దానియేలు వందన సమర్పణ చేశారు.

ఖమ్మం జిల్లా వార్తలు

కటింగ్ యూనిట్

ఖమ్మం, నవంబరు 16

రెండు మూడు జిల్లాలకు ఉపయోగపడే విధంగా ఖమ్మంలో రెడీమేడ్ దుస్తులకు ఒక కటింగ్ యూనిట్ ఏర్పాటు చేస్తామని రాష్ట్ర అవతరణోత్సవాల సందర్భంగా సహకార దినోత్సవానికి ప్రారంభోత్సవం చేస్తూ చేనేత పరిశ్రమల మంత్రి శ్రీ కె. వి. కేశవులు ఈ నెల 9 న ప్రకటించారు.

ఖమ్మం జిల్లాలోని మూలపడిన ఐదు కోఆపరేటివ్‌వీవర్స్‌సొసైటీలకు అవసరమైన ఆర్థిక సహాయం చేస్తామన్నారు. జిల్లాలోని వ్యవసాయాభివృద్ధి బ్యాంకు, సహకార కేంద్ర బ్యాంకు చేసిన గణనీయమైన కృషిని మంత్రి మెచ్చుకున్నారు.

జిల్లాలోని అధికారులు, అధికారేతరుల మధ్య గల సహకారం తనను ముగ్ధుణ్ణి చేసిందనీ జిల్లాలో తన మూడు రోజుల పర్యటనను సమీక్షిస్తూ మంత్రితెలిపారు. రాష్ట్రంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు మాటలు కాకుండా చేతల్లో చూపిస్తున్నారని అన్నారు.

సభకు అధ్యక్షత వహించిన జిల్లా కలెక్టరు శ్రీ పి. వి. ఆర్. కె. ప్రసాద్ మాట్లాడుతూ, వచ్చే ఖరీఫ్‌లో వివిధ సహకార అప్పుల క్రింద రు. 15 కోట్లు మంజూరు చేయబడతా యన్నారు. గ్రామీణ బ్యాంకు వైరెక్టరు శ్రీ జె. కొండలరావు జిల్లాలోని సహకారోద్యమానికి సంబంధించిన సావనీరును విడుదలచేసి ప్రసంగించారు.

సభలో శ్రీయుతులు వై. రంగారెడ్డి, (జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు) కె. శాంతయ్య శ్రీమతి డి.వెంకట్రామమ్మ (ఎం.ఎల్.ఎ.లు) యస్. లక్ష్మీనరసయ్య (వ్యవసాయ అభివృద్ధి బ్యాంకు అధ్యక్షులు) సీతారాల్ మోరియాలు ప్రసంగించారు.

తొలుత జిల్లా సహకార బ్యాంకుపర్సన్ ఇన్‌చార్జి శ్రీ యు. సత్యం సహకార జెండాను ఎగురవేసి స్వాగతం చెప్పారు.

జిల్లా సహకారాధికారి శ్రీ అహ్మద్ అలీ జిల్లాలోని సహకార సంస్థల పనితీరును సంక్షిప్తంగా వివరించారు. డివిజనల్ కోఆపరేటివ్ అధికారి శ్రీ అయ్యదేవర వెంకటేశ్వరరావు కృతజ్ఞతాభివందనములు తెలిపారు.

పాల్వంచలో గిరిజన సంక్షేమ ఉత్సవాలు

ఖమ్మంజిల్లాలోని గిరిజనప్రయోజనార్థం ఇంటిగ్రేటెడ్ ట్రయిబల్ డెవలప్‌మెంటు ఏజెన్సీ చేపట్టిన పలు పథకాలను జిల్లా కలెక్టరు శ్రీ పి. వి. ఆర్. కె. ప్రసాద్ ఈనెల 8 న గిరిజన సంక్షేమదినం పాటింపు ఉత్సవాలకు అధ్యక్షత వహిస్తూ తెలియజేశారు. పలు పథకాల క్రింద ఈ సంస్థ ఈ సంవత్సరంలో రు.1.76 కోట్లు ఖర్చు చేయనున్నదన్నారు.

ప్రభుత్వం ఈ సంస్థకు ఈ సంవత్సరానికి రు. 1.14 కోట్లు కేటాయించిందని గిరిజన సంక్షేమశాఖ డాయిరెక్టర్ శ్రీ బషీరుద్దీన్ అహ్మద్ అన్నారు.

గిరిజనులనులు తమ పిల్లలకు చదువు చెప్పించాలని, జనాభా నియంత్రణ పాటించాలని, ఖరీదైన వరిత్రమలను చేపట్టాలని మంత్రి శ్రీ కేశవులు ఎజ్ఞప్తి చేశారు.

గిరిజన సంక్షేమ సంస్థ రు. 55 వేల ఖర్చు చేసిన 30 వాడి వసతులను మంత్రి పంచారు. 9 గ్రామాలకు చెందిన 104 మంది గిరిజనులకు 408 ఎకరాల భూమికి పట్టాలిచ్చారు.

శ్రీయుతులు వై. రంగారెడ్డి (జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు) కె. శాంతయ్య (శాసనసభ్యులు) (సి. దాసం) ప్రాదేశిక ఆఫీసరు) లింగయ్య (రాష్ట్ర గిరిజన సంక్షేమ సంస్థ అధ్యక్షులు) టి. శ్రీరామమూర్తి (పెడెట్రియల్ పాఠశాల ప్రిన్సిపాల్) ఈ సందర్భంగా ప్రసంగించారు.

గిరిజనులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమంలో సభ ముగిసింది.

గిరిజన సంక్షేమ అధికారి శ్రీ డి. కృష్ణమూర్తి వందన సమర్పణ చేశారు.

తల్లాడలో మంత్రి శ్రీ కె. వి. కేశవులు రు. 44 వేల ఖర్చుతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ఈనెల 8న ప్రారంభోత్సవం చేశారు. స్వయం ఉపాధికల్పనా పథకంక్రింద ఏర్పాటు చేయబడిన రోటరీ ఆయిల్ మిల్లునుకూడా ఆయన ప్రారంభించారు. కల్లూరు పంచాయతీ సమితిలోని చెన్నూరులో రు.21వేల ఖర్చుతో నిర్మించిన పశువుల ఆసుపత్రికి ప్రారంభోత్సవం చేశారు. కల్లూరులో రు. 40 వేలతో నిర్మించిన షెడ్యూల్డు కులాల బాలుర హాస్టలును ప్రారంభోత్సవం చేశారు.

కల్లూరులో హరిజన దినోత్సవం పాటింపు సందర్భంగా ప్రముఖ హరిజన స్వాతంత్ర్యయోధుడు శ్రీ కమ్మంపాటి పుల్లయ్యను మంత్రి సత్కరించారు. సత్తుపల్లి కోఆపరేటివ్ బ్యాంకు, ఆంధ్రా బ్యాంకు, వ్యవసాయాభివృద్ధి బ్యాంకులు మంజూరు చేసిన రు. 3 లక్షలను దళిత వర్గాలకు చెందిన 104 మంది చిన్న రైతులు, రైతు కుటుంబాలకు మంత్రి పంచారు.

సత్తుపల్లి తాలూకాకు చెందిన ఐదు గ్రామాలవారికి 228 యర్థ స్థలాల పట్టాలు, 159 ఎకరాలకు చెందిన 180 భూమి పట్టాలను మంత్రి పంచారు.

తరువాత జరిగిన సభలో మంత్రి ప్రసంగిస్తూ పర్మనెంటు వస్తువుల పరిశ్రమను చేపట్టాలని ఎజ్ఞప్తి చేశారు.

సభకు జిల్లా కలెక్టరు శ్రీ పి. వి. ఆర్. కె. ప్రసాద్ అధ్యక్షత వహించారు: సభలో యింకా శ్రీయుతులు వై. రంగారెడ్డి, కె. శాంతయ్యలు ప్రసంగించారు.

జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి శ్రీ కృష్ణస్వామి సభికులను ఆహ్వానించారు. శ్రీ బి. వి. ఎల్. నరసింహారావు (బి.డి.ఓ) కృతజ్ఞతాభివందనములు సమర్పించారు.

20 అంశాల కార్యక్రమం సదస్సు

ఖమ్మంలో ఈ నెల 8న 20 అంశాల కార్యక్రమం సదస్సు జరిగింది. జిల్లా పరిషత్ హాలులో ఈ సదస్సును చేనేతపరిశ్రమ మంత్రి శ్రీ కె. వి. కేశవులు వారంచారు.

ఈ సదస్సును జిల్లా సహకార శాఖ ఏర్పాటు చేసింది. ఎకరానికి రు. 25 వేలు పెట్టుబడిపెట్టి ఆరు నుండి పది వేల రూపాయల వరకు నికరలాభం ఆశించగల పట్టు పురుగుల పెంపకాన్ని చేపట్టాలని మంత్రి రైతులకు ఉద్బోధించారు.

20 అంశాల పథకం క్రింద జిల్లా సాధించిన విజయాలను సభకు అధ్యక్షత వహించిన జిల్లా కలెక్టర్ శ్రీ పి. వి. ఆర్. కె ప్రసాద్ వివరించారు.

సభలో శ్రీయుతులు కె. శాంతయ్య (ఎం.ఎల్.ఏ), గెల్లా కేశవరావు (సర్పంచ్స్ అసోసియేషన్ అధ్యక్షులు) సి. హెచ్. కాశయ్య (ఎం. ఎల్. ఏ, కె. వి. కామేశ్వర్రావు (లెక్చరర్), బి. రాఘవేంద్రమూర్తి (లెక్చరర్)లు ప్రసంగించారు.

ఖమ్మం తాలూకాకు చెందిన 263 మందికి మంత్రి పట్టాలిచ్చారు. భూమి 182 ఎకరాలు వుంటుంది. జిల్లా పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ శ్రీ ఎ. ఎస్. సుబ్రమణ్యం కృతజ్ఞతాభివందనములు తెలియచేశారు.

తొలుత మంత్రి గ్రామాధికార్ల శిక్షణా శిబిరాన్ని ప్రారంభించారు. సాంఘిక సంక్షేమ శాఖ, ఇంటిగ్రేటెడ్ ట్రయబల్ డెవలప్‌మెంటు ఏజెన్సీ ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా మంత్రి 28 మందికి పెడ్డాలు కలిగిన విద్యార్థులకు రు. 5000 ప్రివిలేజ్ స్కాలర్‌షిప్‌లు అందచేశారు. హాస్టలులోని విద్యార్థులకు 474 జతల బట్టలిచ్చారు.

ఈ సందర్భంగా జరిగిన సభకు జిల్లా కలెక్టరు అధ్యక్షతవహించారు. శ్రీకాంతయ్య శ్రీ బి. దానంలు ప్రసంగించారు.

జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి శ్రీ డి. కృష్ణమూర్తి కృతజ్ఞతాభివందనములు తెలిపారు.

జీళ్ళచెర్వు గ్రామానికి రక్షిత నీటి సరఫరా

తిరుమలాయపాలెం పంచాయతీ సమితిలోని జీళ్ళచెర్వు గ్రామ రక్షిత నీటిసరఫరా పథకానికి మంత్రి శ్రీ కె.వి. కేశవులు ఈ నెల 8 న ప్రారంభోత్సవం చేశారు. ఇది 2.63 లక్షల ఖర్చుతో నిర్మించబడింది.

వేంకటాయపల్లిలో రు. 20 వేలతో నిర్మించిన పంచాయతీ భవనాలను మంత్రి ప్రారంభోత్సవంచేశారు. వేంకటాయపల్లిలోని ఎడ్యాంక్‌ఆఫ్ ఇండియా బాధితులకు అప్పులను 150 దళితవర్గ కుటుంబాలకు మంత్రి పంచారు. ఖమ్మం తాలూకాలోని ఐదు గ్రామాలకు చెందిన 211 మందికి 107 ఎకరాల భూమి పట్టాలు యిచ్చారు.

కేంద్ర సాంఘిక సంక్షేమ సలహాబోర్డు మంజూరు చేసిన రు. 43,800 లో కొన్న 30 పాడిపశువులను కస్తూరిబా మహిళా మండలికి మంత్రి యిచ్చారు.

తరువాత మంత్రి ఖమ్మం పంచాయితీ సమితిలోని వెంకటాపురం గ్రామంలో రు 10 వేలతో నిర్మించిన కాంతి మహిళామండలి భవనానికి ప్రారంభోత్సవం చేశారు.

నేలకొండపల్లిలో కార్యక్రమాల అనంతరం బహిరంగసభ జరిగింది. సభకు జిల్లా కలెక్టరు శ్రీ పి. వి. ఆర్. కె. ప్రసాద్ అధ్యక్షత వహించారు. సభలో మంత్రి శ్రీ కేశవులు శ్రీ వై. రంగారెడ్డి, శ్రీ కె. కాంతయ్య, శ్రీ యస్. లక్ష్మీనర్సయ్య, (ఖమ్మం జిల్లా వ్యవసాయ అభివృద్ధిబ్యాంక్ చైర్మన్, ప్రసంగించారు. సర్పంచ్ శ్రీ పెండ్యాల సత్యనారాయణ అతిథులకు స్వాగతం చెప్పారు. శ్రీ రామబ్రహ్మమూర్తి (బి.డి.ఓ.) కృతజ్ఞతాభివందనములు తెలియచేశారు.

రాజమండ్రిలో జూదరుల అరెస్టు

రాజమండ్రి, నవంబరు 14

స్థానిక రేసర్లిట్‌పై డి.ఎస్.పి. శ్రీ కె. సహదేవ్. వెంకటరెడ్డి, రెండవ టౌను పోలీసు సబ్‌ఇన్‌స్పెక్టర్ శ్రీ బసవరాజు సహకారంలో దాడిచేసి పేకాడుతున్న 10 మందిని అరెస్టు చేసి, రు. 900 లకుపైగా నగదును జూదపు సామాగ్రిని పశపరచుకున్నారు.

కెమిస్ట్సు, డ్రగ్గిస్టు సర్వసభ్య సమావేశం

కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్సు జనరల్‌వాడీ సమావేశం ఈనెల 7 న హోటల్ అప్సరలో శ్రీ ఎ. రామారావు అధ్యక్షతన జరిగింది. కార్యదర్శి శ్రీ పి. గవర్రాజు, కోశాధికారి శ్రీ టి. రాజుపాల్ నివేదికలను సమర్పించారు.

అవార్డు పొందిన శ్రీ సుందరపల్లి వెంకట సుబ్బారావును ఈ సందర్భంగా సన్మానించారు. ఈ క్రింది సూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా శ్రీ టి. రాజుపాల్, ఉపాధ్యక్షులుగా ఎం. వి. సుబ్బారావు, ఎ. రామారావు, కార్యదర్శిగా పి. గవర్రాజు, సహాయ కార్యదర్శులుగా ఎం. వెంకట్రావు టి. రామమూర్తి, కోశాధికారి బలభద్ర సూర్య నారాయణమూర్తి మరి కొంతమంది కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు.

గౌతమీ గ్రంథాలయ స్వాధీనానికై విజ్ఞప్తి

రాష్ట్రంలోని ప్రాచీన గ్రంథాలయాలలో ఒకటైన గౌతమి గ్రంథాలయాన్ని ప్రభుత్వం వెంటనే స్వీకరించి ప్రాంతీయగ్రంథాలయంగా మార్చివేయవలసిన గ్రంథాలయ సర్వసభ్య సమావేశం నిర్ణయం ప్రకారం గ్రంథాలయాన్ని ప్రభుత్వం వెంటనే స్వీకరించి గ్రంథాలయ పరిరక్షణకు పూనుకోవాలనికోరుతూ ఈనెల 4 న శేషగిరి రావు పంతులు హాలులో శ్రీ పోతుల వీరభద్రరావు అధ్యక్షతన సమావేశమైన పుర ప్రముఖుల సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది.

పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ చల్లా లక్ష్మీరావు గ్రంథాలయాన్ని ప్రభుత్వం తీసుకోనేలాచేసే కృషిలో అన్ని విధాల కృషి చేస్తామన్నారు.

ఈ విషయంలో తగిన కృషి చేయడానికి గాను అధ్యక్షులుగా శ్రీ చల్లా లక్ష్మీరావు, కార్యదర్శులుగా శ్రీ బి. వి. రావు, శ్రీ ఎం. చిరంజీవి, సభ్యులుగా శ్రీ పోతుల వీరభద్రరావు, బాలరాజు మహర్షి, ఎ. వి. వై. రెడ్డి రాయవూడి రామకృష్ణ, పేదూరి సత్యన్నారాయణ, పోతు కూని సూర్యనారాయణ ప్రభృతులతో ఒక కమిటీని ఎన్నుకోవడం జరిగింది. (వి. వి.)

కొప్పుల గ్రామంలో సర్పంచ్ దౌర్జన్య కాండ

వరంగల్, నవంబర్ 16

వరంగల్లు జిల్లా పరకాల సమితిలోని కొప్పుల గ్రామంలో ఈ నెల 5వ తేదీన సాయంకాలం 7 గంటలకు శ్రీ కొంటేటి అనంతరెడ్డి అనుచరులు కలసి శ్రీ కొంటేటి వెంకటరెడ్డిపై దాడి జరపగా ఆయన తీవ్రంగా గాయపడ్డారు.

మిట్టపల్లిలో జరుగవలసిన వ్యక్తి పోలీసు స్టేషనుకు వెళ్ళిన విషయం తెలుసుకొని జన (సర్పంచు) చెందిన శ్రీ గొలి వారాయి సర్పంచ్ అయిన అనుచరులు మరో 2 గురు మంది శ్రీ కొంటేటి వెంకటరెడ్డి ఇంటి తలుపులు బద్దలుకొట్టి రు. 4 వేలు బంగారు నగలు దోపిడీ చేశారు. శ్రీలు అడ్డంగా వారిని వివరణంగా హింసించారు. ఈ సందర్భంగా 10 మందికి గాయాలు తగిలాయి. ఒకరికి కాలు విరిగింది. వీరిలో ఇద్దరి పరిస్థితి ప్రమాదంగా ఉన్నందున వరంగల్ ఆసుపత్రికి తరలించారు.

ఈ కేసును సి. ఐ. శ్రీ ఎం. ఎ. పరీక్ష, ఎస్. ఐ. శ్రీ సూర్యప్రకాశరావులు దర్యాప్తు చేస్తున్నారు. (వి. వి.)

ఉప్పల గ్రామంలో 80 మందికి కంటి అద్దాల పంపిణీ

హైదరాబాదు, నవంబర్ 16

ఇక్కడికి సమీపంలో గల ఉప్పల గ్రామంలో సుమారు 80 మంది పేదలకు కంటి అద్దాలు ఉచితంగా పంపిణీ చేశారు. హైదరాబాదు తూర్పు లయన్సు క్లబ్ ఆంధ్ర ప్రదేశ్ హోమియోపతిక్ మెడికల్ కౌన్సిల్ సంయుక్తంగా ఈ అద్దాలను పంపిణీ చేశాయి.

అక్టోబర్ 31 వ తేదీన ఈ గ్రామంలో ఉచిత కంటి చికిత్సా శిబిరం నెలకొల్పడానికి అనుగుణంగా ఈ అద్దాలను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా 20 కేసులను ఆపరేషనుకు సిఫారసు చేశారు.

యువతి అపహరణ; ఆరుగురు అరెస్టు

ఖర్గపూర్, నవంబరు 14

మిడ్నాపూర్ జిల్లా పాంసుకుడాకి సంబంధించిన రఘునాథ్‌పాడీలోని ఒక వివాహ శ్రీ బాటర్ని యిటీవల కొందరు దుండగులు అపహరించినట్లు తెలుస్తోంది. పోలీసు స్టేషన్లలో ఆ యువతిని ప్రాయించిన ఫిర్యాదులో తనకూతుర్ని కొందరుదుండగులు అపహరించి బలాత్కరించి హత్యభంగం చేసినట్లు పేర్కొంది. అయితే దీనిపై పోలీసులు ఎటువంటి తర్వ రీసుకోనందున తమ్లుక్ సబ్‌డివిజనల్ జ్యూడిషియల్ మేజిస్ట్రేటుకు పిర్యాదు చేసింది. మేజిస్ట్రేటు కలుగజేసుకున్న తర్వాత పోలీసులు అసలు విషయాలను బట్టబయలులోనికి రావడం నట్లు తెలుస్తుంది. (వి. వి.)

సామాజికమార్పులకుదోహదంచేసే విధానాన్ని ప్రతివ్యక్తి యోచించాలి

తిరుపతి సదస్సులో ప్రొఫెసర్ సరస్వతి చెన్నకేశవన్ పిలుపు

తిరుపతి, నవంబరు 14

సామాజిక మార్పులకు దోహదంచేసే విధానం లేక సిద్ధాంతం మంచిదో ప్రతి వ్యక్తి విచక్షణలో యోచించి ఎంచుకోవాలని శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం అధికారులతో "హేతువాదం-ప్రజాస్వామ్యం 20 అంశాల ఆర్థిక కార్యక్రమం" అన్న అంశంపై జరిగిన సదస్సులో విశ్వవిద్యాలయ ఫిలాసఫీ ప్రొఫెసర్ శ్రీమతి సరస్వతి చెన్నకేశవన్ ప్రారంభోపన్యాసంలో తెలిపారు. ఈ సదస్సును రాష్ట్ర విద్యార్థి ఫెడరేషన్ తిరుపతి విభాగం నిర్వహించింది.

ఆమె తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ 20 అంశాల ఆర్థిక కార్యక్రమంవల్ల అనేక రంగాల్లో పురోగతి జరుగుతుందన్నారు. శ్రీ గోవిందరాజు ఆర్టు కళాశాల ఆర్థికశాస్త్ర లెక్చరర్ డాక్టర్ వై. రామస్వామినాయుడు ప్రసంగిస్తూ ప్రజాస్వామ్యరీతిన శక్తులను మట్టు పెట్టేదిగాను, దేశ సర్వతో ముఖాభివృద్ధికి దోహద పడేదిగాను, ఆర్థిక కార్యక్రమం వుందని చెప్పారు. భారతదేశంలో శాస్త్రీయ సోషలిజాన్ని అనుసరించాలని విశ్వవిద్యాలయ డ్రాగ్రేస్ విభాగం ప్రొఫెసర్ బాలకృష్ణారెడ్డి అన్నారు.

దేశంలో వివిధ రూపాల్లో వున్న విచ్ఛిన్న తరశక్తులను విద్యార్థులు కలిపివేట్టి వుండాలని మితవాద, మతవాద అరాచక శక్తుల మూలంగా దేశ ప్రగతి దెబ్బతింటుందని ఆంధ్రప్రదేశ్ విద్యార్థి ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ టి. శ్రీనివాసులనాయుడు వివరించారు.

గిరులు, మిల్లులు, తదితరఉత్పత్తిసాధనాలు వ్యక్తుల పరంగా లేకుండా సమాజ పరమైనప్పుడే దేశంలో సోషలిజం సిద్ధిస్తుందని, అటువంటి వ్యవస్థ కొరకు విద్యార్థి ఫెడరేషన్ కృషి చేస్తుందని ప్రదేశ్ యువజన సమాఖ్య కార్యదర్శి శ్రీ కె. నారాయణ అన్నారు.

సమాజానికి జాగ్రఫీ పరిచ్ఛి స్కాలర్ శ్రీ టి. కృష్ణమూర్తి అధ్యక్షత వహించారు.

పట్టణ విద్యార్థి ఫెడరేషన్ నాయకులు శ్రీ దివాకర్ వందన సమర్పణ చేశారు.

విశాఖలో ఎ. ఐ. టి. యు. సి. సంస్థాపక దినోత్సవం

విశాఖపట్టణం, నవంబరు 14

జమ్మెడిహాల్ మహాసభ విలువుమేరకు విశాఖపట్టణంలో ఎ. ఐ. టి. యు. సి. సంస్థాపన దినోత్సవాలు జరిగాయి.

యిక్కడి పోర్టు ఆవరణలో శ్రీ ఈటి గంగయ్యదొర ఎ. ఐ. టి. యు. సి. పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హార్బర్ లాండ్ పోర్టు కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అనంతరం జరిగిన సభలో శ్రీ వి. వి. రామారావు, శ్రీ పి. వి. రమణ తదితరులు మాట్లాడారు.

జిల్లా క్రెడ్‌యూనియన్ కార్యాలయంలో జరిగిన సభకు హోటల్, సుంకా, మున్సిపల్ కార్మికులు, సినిమా, మెడికల్ ఉద్యోగులు హాజరయ్యారు.

నగర హోటల్ వర్కర్సు యూనియన్ కార్యదర్శి శ్రీ కె. వేణుగోపాల్ పతాకాన్ని ఆవిష్కరించారు.

జిల్లా కార్మిక నాయకులు శ్రీ డి. మృత్యుంజయరావు తదితరులు మాట్లాడారు.

ఆర్. టి. సి. డిపో ఆవరణలో

ఆర్. టి. సి. డిపో ఆవరణలో విశాఖ డివిజన్ కార్యదర్శి శ్రీ సిహెచ్. వెంకటేశ్వరరావు పతాకాన్ని ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా జరిగిన సభలో విశాఖ డివిజన్ నాయకులు శ్రీయుతులు కె. వి. రాఘవులు కె. వెంకట్రాజు, వి. అప్పారావు తదితరులు మాట్లాడారు.

చిట్టివలసలో

చిట్టివలసలో లేబర్ యూనియన్ ఆధ్వర్యాన ఎ. ఐ టి యు. సి. సంస్థాపన దినోత్సవం జరిగింది. ఆఫీసు ఆవరణ అంతా అరుణ తోరణాలతో అలంకరించారు. సంఘ ప్రధాన కార్యదర్శి పతాకాన్ని ఆవిష్కరించారు. సాయంత్రం జరిగిన బహిరంగ సభకు 4 వేల మంది కార్మికులు హాజరయ్యారు. సంఘ ఉపాధ్యక్షులు శ్రీ గిడుతూరి నరసింహులు అధ్యక్షత వహించారు.

ముఖ్య అతిథిగా జిల్లా ట్రేడ్‌యూనియన్ కౌన్సిల్ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. గురుమూర్తి పాల్గొన్నారు.

మార్టిన్ లింగ్ యార్డులో

వాల్తేరు మార్టిన్‌లింగ్ యార్డులో సౌత్ ఈస్టర్న్ రైల్వే మెన్స్ యూనియన్ ఎ. ఐ. టి. యు. సి. దినోత్సవాలను జరిపింది

ఈ సందర్భంగా యూనియన్ ఆఫీసు ఆవరణలో ఉపాధ్యక్షుడు శ్రీ పి. వి. హనుమాన్ జెండాను ఎగరవేశారు.

శ్రీ మహమ్మద్ యూనస్ ఉత్సవానికి ప్రారంభోత్సవం చేశారు.

శ్రీయుతులు పి. వి. రామారావు, సి. వి. సోమయాజులు తదితరులు మాట్లాడారు.

అజంజాహి మిల్స్ వర్కర్స్ యూనియన్ ఎన్నికలు

వరంగల్, నవంబర్ 12

ఈ నెల 4 వ యక్కడి లేబర్ డిప్యూటీ కమిషనర్ ఆధ్వర్యాన జరిగిన అజంజాహి మిల్స్ వర్కర్స్ యూనియన్ ఎన్నికలలో అధ్యక్షులుగా శ్రీ వి. సుందరరాజువాయుడు, ఉపాధ్యక్షులుగా శ్రీ మార్తనేశిర్, శ్రీ వి. ఏలియా, ప్రధాన కార్యదర్శిగా శ్రీ యస్. నర్సింహ రామయ్య, కార్యదర్శులుగా శ్రీయుతులు యం. కాళిదాసు, మంజూ హుస్సేన్‌లు సుమారు 200 ఓట్ల మెజారిటీతో ఎన్నికయ్యారు. బండారి నాగభూషణరావు అధ్యక్ష పానల్‌కు ఓడిందారు.

బుడాపెస్టు మహాసభ విశేషాలు

శ్రీయుతులు యం. వీరాస్వామి, పి. జగన్నాథరెడ్డి యిటీవల బుడాపెస్టులో జరిగిన ప్రపంచ అ

అక్రమపద్ధతుల్లో ధరలు పెంచితే తీవ్ర చర్యలు :

వ్యాపార వర్గాలకు శ్రీ మీర్‌ఖాసిం హెచ్చరిక

న్యూఢిల్లీ, నవంబరు 16

సరకులను దాచివేస్తూ కృత్రిమంగా గానీ లేదా యితర అసమంజస పద్ధతులద్వారా గానీ ధరలు పెంచి వినియోగదారుని దోచుకోకూడదని వాణిజ్యవర్గాలకు కేంద్ర హోం సహాయమంత్రి శ్రీ నయ్యర్‌మీర్ ఖాసిం నిన్న తిరిగి హెచ్చరికచేశారు.

వినియోగదారును సులువిధాలుగా దోచుకునేందుకు యిప్పటికీ వాణిజ్యవర్గాలలోని కొందరు దళారీలు ప్రయత్నంచేస్తున్నారు. ప్రభుత్వం అప్రమత్తంగా వుంది. పేరాస, సంఘ వ్యతిరేక అలవాట్ల అవశేషాలను తుడిచిపెట్టేందుకు మరోసారి అత్యంత కృత నిశ్చయంతో ప్రభుత్వం చర్యలు తీసుకునేందుకు వెనుకాడబోదని ఆయన అన్నారు.

యువ పారిశ్రామిక వేత్తల రెండవ జాతీయ సదస్సులో ప్రసంగిస్తూ మంత్రిపై హెచ్చరిక చేశారు.

టెక్స్‌టైలు పరిశ్రమ జాతీయానికై విజ్ఞప్తి

అద్దంకి తాలూకా రైతుసంఘ సమావేశంలో

అద్దంకి, నవంబరు 14

టెక్స్‌టైల్ పరిశ్రమను జాతీయం చెయ్యాలని, ప్రతి పంట గిట్టుబాటు ధరకు కార్పొరేషన్ వారు కొనాలని, పంటలు నష్టపోయిన రూములను పరిశీలించి మామిడి, జీడి తీరువాను రద్దు చెయ్యాలని, లేవీ దాన్యం దరకు పెంచాలని, ఇంకా అనేక తీర్మానాలను చేస్తూ, ఇటీవల అద్దంకిలో జరిగిన అద్దంకి తాలూకా రైతుసంఘ కార్యకర్తల సమావేశం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. సమావేశంలో ప్రకాశం జిల్లా రైతు సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ నాదాని వెంకటస్వామి రైతు సమస్యలపై ప్రసంగించారు.

రెండు వేల రైతు సంఘ సభ్యత్వం చేర్పించాలని 50 రైతులోకం పత్రికలను చేర్పించాలని కూడా తీర్మానం చేశారు.

ఆర్.టి.సి. కండక్టర్లకు పునశ్చరణ తరగతులు

వినుకొండలో

వినుకొండ నవంబరు 15

గుంటూరు జిల్లా వినుకొండ ఆర్.టి.సి. డిపోలో ఈ నెల 2 న సా. 3 గం॥ లకు శ్రీ సీతారామయ్య (తహశీల్‌దారు) అధ్యక్షతన కండక్టర్ల పునశ్చరణ తరగతులు ప్రారంభ మయ్యాయి.

ప్రారంభోత్సవములో శ్రీ గంగినేని వెంకటేశ్వర్రావు (ప్రముఖ అత్యుదయ రచయిత) వి. శివప్రసాద్ (తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి) పై. శేషయ్య (రైతు నాయకులు) యస్. నాగరాజు (జిల్లా మేనేజర్ ఒంగోలు) కె. చిన్నపరెడ్డి (వినుకొండడిపోహానరీ పై జర్‌యస్‌టార్టి) లు కండక్టర్ల ప్రవర్తన సక్రమముగా వుండాలని, బస్సులను శుభ్రముగా వుంచాలని కార్మికులు జాతీయ జీవనంలో భాగస్వాములు గనుక, జాతీయ సంపదను సృష్టించుటకు క్రమశిక్షణతో దేశసేవ చేయాలని చెప్పారు.

పశ్చిమ గోదావరిజిల్లాలో అంతర్జాతీయ వ్యవసాయ బృందం పర్యటన

ఏలూరు నవంబరు 15

డా॥ హెన్రిచ్ నాయకత్వాన అంతర్జాతీయ వ్యవసాయ బృందం పశ్చిమగోదావరి జిల్లాలో ఏర్పాటించిన సందర్శనం పెనుమంట్ర మండలానికి అలమూరు గ్రామాన్ని సందర్శించారు.

శ్రీయుతులు పి. సీతారామరాజు, దింగా రాజు పొలాలలో చేపట్టిన యాజమాన్య పద్ధతుల్ని ముఖ్యంగా దోమబాటు నివారణకు తీసుకొన్న చర్యల్ని గూర్చి బి. డి. వో. శ్రీ సుబ్బిరెడ్డి, సహాయ వ్యవసాయాధికారి శ్రీ వేమూరి జనార్దనరావు సభ్యులకు వివరించారు.

తొలుత గ్రామ సర్పంచ్ శ్రీ పి. వి. సత్యనారాయణరాజు బృందానికి స్వాగత మిచ్చారు.

పెనుమంట్ర మండల సమితిలో కుటుంబ నియంత్రణ

తణుకు, నవంబరు 15

తణుకు తాలూకా పెనుమంట్ర మండలిలో బి. డి. వో. శ్రీ పి. సుబ్బిరెడ్డి అధ్యక్షతన జరుగుతున్న కుటుంబ నియంత్రణ ప్రచారాన్ని విస్తృతం గావించి, అక్టోబరు నెలలో 234 ఆపరేషన్లు చేయించారు. ఈ సంవత్సరం ఏప్రిల్‌నుండి ఇంతవరకు 1136 ఆపరేషన్లు చేయించినట్లు శ్రీ సుబ్బిరెడ్డి తెలిపారు.

మండలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టరు కె. క్లెండిన, డాక్టరు కె. కృపాదానం శస్త్ర చికిత్సలను చేశారు.

విప్పలమడకలో

మదిర, నవంబరు 15

ఈ నెల 5 న మదిర పంచాయతీ సమితిలోని విప్పలమడక గ్రామంలో కుటుంబ నియంత్రణ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. 112 పెళ్ళిళ్ళ మీద ఆపరేషన్లు నిర్వహించారు.

సమితి, రెవిన్యూ, వైద్య సిబ్బంది, యువజన కాంగ్రెస్ కార్యకర్తల సహకారంతో బి. డి. వో మహమ్మద్ హమీదుద్దీన్ మార్గదర్శకత్వం క్రింద వైద్యులు చెందిన ఇద్దరు డాక్టర్లు ఈ శిబిరంలో పని చేశారు.

జలంధర్ సభలకు వెళ్లిన మహిళా ప్రతినిధులకు సన్మానం

రాజమండ్రి, నవంబరు 14

ఇటీవల రాజేంద్రనగర్‌లో శ్రీమతి సరోజినీ నాయుడు మహిళా సంఘ సర్వసభ్య సమావేశం సంఘ కార్యాలయంలో జరిగింది. సంఘ కార్యకలాపాలు సంహర్షజ్ఞులాలు శ్రీమతి పి. కృష్ణవేణి వివరించారు. చేరమహాబాబ్ సభకు అధ్యక్షత వహించారు

జాతీయ స్థాయిలో జరిగిన జలంధర్ మహిళాసభకు హాజరయిన ప్రతినిధులు శ్రీమతి సీతామహాలక్ష్మి, శ్రీమతి చిట్టూరి సుశీలలకు సన్మానం చేశారు. వారు అక్కడి నిర్ణయాలను, విశేషాలను వివరించారు.

రాజానగరం సమితి ముఖ్యసేవిక శ్రీమతి జి. సుబ్బాయమ్మ, బి. డి. ఓ. శ్రీ అంజనేయులు ప్రసంగిస్తూ కుటుంబ నియంత్రణ విజయానికి ప్రజలు సహకరించాలన్నారు.

మహిళా సంఘ స్వంత కార్యాలయానికి అడికంగా తోడ్పడిన శ్రీ నందం సత్యనారాయణ ప్రసంగించారు. శ్రీమతి కృష్ణవేణి వందన సమర్పణ చేశారు.

శృంగవృక్షంలో శ్రీ నారాయణస్వామికి సన్మానం

భీమవరం, నవంబరు 15

భీమవరం తాలూకా శృంగవృక్షం గ్రామంలో లక్ష పరిశ్రమల శాఖామంత్రి శ్రీ యర్రా నారాయణస్వామికి సన్మానం చేశారు. శృంగవృక్షం పురవాసులు సమర్పించిన సన్మానపత్రం శ్రీ కలిదిండి మంగపతిరాజు చదివారు. వీరవాసరం నెహ్రూ యూత్ రిక్రియేషన్ క్లబ్‌వారు సమర్పించిన పద్యపఠనం శ్రీ ఇర్రింకి నారాయణస్వామి (టీచరు) చదివారు. డాక్టర్ ఎం. ఎస్. శాస్త్రి మాట్లాడుతూ చిన్న పరిశ్రమలు అభివృద్ధి చేయాలన్నారు. శ్రీ మెంటె పద్మనాభం, శ్రీ యార్లగడ్డి పోలారెడ్డి వేడుక సందర్శించారు. మంత్రి తమకు జరిగిన సన్మానానికి ఉపకారిణిగా సమాధానం చెప్పారు.

శ్రీ నారాయణస్వామి ప్రసంగిస్తూ 20 అంశాల ఆర్థికకార్యక్రమంఅమలుకు ప్రజలు సహకరించాలన్నారు. స్థానిక శాసనసభ్యులు శ్రీ కిజయకుమార్‌రాజు అధ్యక్షతవహించారు. శ్రీ మంగపతిరాజు వందన సమర్పణచేశారు.

శ్రీ ముసునూరి స్వామికి ప్రవేశ గంగపుత్ర సంఘం మెమొరాండం

హైదరాబాద్, నవంబరు 14

మత్స్యశాఖలో మత్స్యపారిశ్రామికులను, ఉద్యోగాల్లో 10 శాతం రిజర్వేషన్‌పుంది. అయితే ఈ నియమాన్ని సరిగా పాటించడం లేదని, పరిశీలన చర్యలు తీసుకోవాలని కోరుతూ ప్రదేశ్ గంగపుత్రసంఘ అధ్యక్షులు శ్రీ వి. ఎల్. మల్లయ్య ఇటీవల రాష్ట్రమత్స్య శాఖామంత్రి శ్రీ దామోదరంముసునూరి స్వామినికలుసుకొని ఒక మెమొరాండం సమర్పించారు. ఈవిషయమై పరిశీలించి తగు చర్యలు గైకొంటానని మంత్రి తెలిపారు.

అనకాపల్లి పంచదార ఫ్యాక్టరీ యాజమాన్యంతో ఒప్పందం

తుమ్మపాల, నవంబరు 14

తుమ్మపాలకొని అసోసియేషన్ సహకార పంచదార ఫ్యాక్టరీయాజమాన్యంతో ఫ్యాక్టరీ వర్కర్స్ యూనియన్ నాయకులు సమావేశమై అవరోధ్యకృతంగావున్న కార్మికుల సమస్యలపై ఒక ఒప్పందాన్ని తుదిరూపునున్నారు. ఇంకా కొన్ని సమస్యలు పరిష్కరించుకోవాల్సి వుంది.

యాజమాన్యం, గుర్తింపబడిన యూనియన్ మధ్య ఇంతకుముందు జరిగిన ఒప్పందం దృష్ట్యా కార్మికులుజరిగిన అన్యాయాన్ని సరిదిద్దడానికి యాజమాన్యం అంగీకరించింది.

అన్‌సీజన్‌లో శాశ్వత కార్మికులతో పాటుగా సీజన్ ఉద్యోగులకు, వారి కుటుంబాలకు వైద్య సౌకర్యాన్ని కల్పించడానికి యాజమాన్యం అంగీకరించింది.

పెంగుండిలో మార్క్సిస్టుపార్టీ ముఠా దౌర్జన్యాలు

ఏలూరు, నవంబరు 14

ఏలూరు తాలూకా పెంగుండి గ్రామంలోమార్క్సిస్టుపార్టీముఠాజరుపుతున్న దౌర్జన్యాలను వెంటనే అరికట్టి ప్రజల భయాందోళనలను తొలగించి భద్రతచేకూర్చవలసిందిగా ఈ గ్రామంలో పర్యటించిన ఒక దళం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

ఈ దళంలో తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ బోడపాటి వెంకటరెడ్డి నాయుడు, సహాయ కార్యదర్శి శ్రీ పీరవల్లి సత్యనారాయణ, తాలూకా వ్యవసాయకార్మిక సంఘ అధ్యక్షులు శ్రీ కృష్ణమూర్తి, కార్యదర్శి శ్రీ రంధుల అదినారాయణ తదితరులు వున్నారు.

విప్పలమడకలో

మదిర, నవంబరు 15

ఈ నెల 5 న మదిర పంచాయతీ సమితిలోని విప్పలమడక గ్రామంలో కుటుంబ నియంత్రణ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. 112 పెళ్ళిళ్ళ మీద ఆపరేషన్లు నిర్వహించారు.

సమితి, రెవిన్యూ, వైద్య సిబ్బంది, యువజన కాంగ్రెస్ కార్యకర్తల సహకారంతో బి. డి. వో మహమ్మద్ హమీదుద్దీన్ మార్గదర్శకత్వం క్రింద వైద్యులు చెందిన ఇద్దరు డాక్టర్లు ఈ శిబిరంలో పని చేశారు.



ఒంగోలు పట్టణంలో సాహిత్య విక్రయం

ఒంగోలులో ఉత్సాహ పూరితంగా సాగిస్తున్న సాహిత్య వారోత్సవం

ఒంగోలు, నవంబరు 16

రాష్ట్ర కమ్యూనిస్టు సమితి పిలుపు మేరకు పరించి ఒంగోలు పట్టణ కమ్యూనిస్టు సమితి ఆధ్వర్యాన యీ నెల 11 తేదీ నుండి సాహిత్య వారోత్సవం ప్రారంభించారు. పట్టణ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ గంగిశెట్టి కోటయ్య, సహాయ కార్యదర్శి శ్రీ షేక్ మొహిద్దీన్‌జీలాని, పట్టణ ముఠా పర్యవేక్షణ యూనియన్ కార్యదర్శి శ్రీ రాపెళ్ళ జాలయ్య, శ్రీ వల్లిరాములు, శ్రీ ధనిశెట్టి సుబ్బారావు, (విశాలాంధ్ర విలేకరి), మాస్టర్ శ్రీనివాస్‌లు లాగుడుకిండిపై సాహిత్యం పెట్టుకొని పట్టణంలో అన్ని సెంటర్లలో సాయంత్రం 5 గంటలనుండి 8 గంటల వరకు అమ్ముచున్నారు. మొదటి రోజు, రెండవరోజు అమ్మకం రు. 647-80 లకు అమ్మారు. పట్టణంలో మేధావులు, మధ్యతరగతివారు, మహిళలు, యువకులు బండివద్దకు వచ్చి ఎంతో ఉత్సాహంగా సాహిత్యం కొంటున్నారు. వీరుగాక యింకా విద్యార్థి ఫెడరేషన్, యువజన సమాఖ్యల ఆధ్వర్యాన కాలేజీలవద్ద, పట్టణంలో నాలుగు సెంటర్లలో సాహిత్యాన్ని పరిగిగా అమ్ముచున్నారు.

దుప్పెల్లిలో యువజన, విద్యార్థి సమాఖ్యల ప్రాంతీయ సదస్సు

రామన్నపేట, నవంబరు 15

నల్లగొండ జిల్లా, రామన్నపేట తాలూకా, దుప్పెల్లి గ్రామంలో ఈనెల 3 వ తేదీన యువజన, విద్యార్థి సమాఖ్యల ప్రాంతీయ సదస్సు శ్రీ భాజామొహిముద్దీన్ అధ్యక్షతన జరిగింది.

సమావేశ ప్రారంభానికి ముందు శ్రీ యస్. రామకృష్ణారెడ్డి యువజన పతాకాన్ని ఆవిష్కరించారు.

సమావేశంలో 12 గ్రామాలనుండి యువకులు, విద్యార్థులు 150 మంది పాల్గొన్నారు. శ్రీయుతులు యస్. రామకృష్ణారెడ్డి, కె. శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా యువజన సమాఖ్య కార్యదర్శి శ్రీ జైహింద్‌రెడ్డి, జిల్లా యువజన నాయకులు శ్రీ బి. ప్రభాకర్, తాలూకా యువజన సమాఖ్య అధ్యక్షులు పి. రాం నర్సింగం, తాలూకా నాయకులు కె. బుక్కారెడ్డిలు నూతన జాతీయ, అంతర్జాతీయ రాజకీయ పరిస్థితుల్లో యువకులు నిర్వహించాల్సిన కర్తవ్యాన్ని వివరించారు.

తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ డి. యాదగిరి కూడా మాట్లాడారు.

బహిరంగ సభ

రాత్రి 8 గంటలు దుప్పెల్లిగ్రామ యువజన శాఖ కార్యదర్శి శ్రీ డి. నర్సయ్య అధ్యక్షతన బహిరంగసభ జరిగింది.

సభారంభానికి ముందు ఊరేగింపు జరిగింది. సభలో 2 వేల మంది పాల్గొన్నారు.

సభలో యస్. రామకృష్ణారెడ్డి, బి. ప్రభాకర్, కె. శ్రీనివాస్ రెడ్డి, డి. యాదగిరి తదితరులు మాట్లాడారు.

తదనంతరం దుప్పెల్లి పి. యాదిరెడ్డి దళంచే గొల్ల కుర్మలు ప్రదర్శించబడింది.

గ్రామీణ ప్రజల్లో పొదుపు అలవాట్లుండాలి

విజ్ఞప్తి

తణుకు, నవంబరు 15

గ్రామీణ ప్రజల్లో ముఖ్యంగా పనిపాటల్లో పొదుపు అలవాట్లను అలవర్చడంలో విద్యావంతులైన మహిళలు ముందుకు రావలసిందిగా ప్రాంతీయ డైరెక్టరు శ్రీ టి. ఎన్. మూర్తి విజ్ఞప్తి చేశారు.

పెనుగొండ సమితిలోని చిన్న మొత్తాల పొదుపు ఉద్యమం మహిళా ఏజెంట్ల సూచించి మాట్లాడుతూ ఆయన పై విధంగా అన్నారు.

సభకు అధ్యక్షత వహించిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాసరావు పొదుపు జయకారపు పొదుపు ఉద్యమ ప్రచార కార్యక్రమంలో ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ పెంటపాడు స్వచ్ఛంద సేవా సంస్థల సహాయాన్ని అన్నారు.

చిన్న మొత్తాల సేకరణకు యిటీవల మహిళా ప్రచారకగా నియమింపబడిన శ్రీమతి యం.జి. లక్ష్మీదేవి ప్రారంభంగా మనూలు చేసిన పెట్టుబడిపొదుపును శ్రీ మూర్తిచే పోస్టాఫీసులో డిపాజిట్ చేయించవలసిందిగా అంచనేశారు.

తొలుత తణుకుజిల్లా సేషనల్ సేవింగ్స్ అధికారి శ్రీ పి. శ్రీరాములు స్వాగత మిచ్చారు.

పెరవలి బి. డి. వో. శ్రీ వై. బ్యాన కుమార్ ఆధ్వర్యాన నిర్వహించి ఉండ్రాజవరం గ్రామంలో పొదుపు ఉద్యమ ప్రచారం గావించారు.

మానుకోట తా॥ యువజన సమాఖ్య సమావేశం

మానుకోట, నవంబరు 15

మానుకోట తాలూకా యువజన సమాఖ్య కార్యకర్తల సమావేశం శ్రీ యం. కృష్ణమూర్తి, శ్రీ యం. డి. యాకూబ్ అధ్యక్షతన ఇటీవల జరిగింది.

సమావేశంలో రాష్ట్ర యువజన సమాఖ్య ఉపాధ్యక్షులు శ్రీ యస్. రామకృష్ణారెడ్డి జాతీయ, అంతర్జాతీయ పరిస్థితులను యువజనుల కర్తవ్యాన్ని వివరించారు.

యువజన సమాఖ్య సభ్యత్వం 7 వేలు పూర్తి చేయుటకు, 95 శాఖలను ఏర్పాటు చేయుటకు, 100 యువజన పత్రికలు చేర్పించుటకు నిర్ణయం తీసుకున్నారు.

నిరుద్యోగులైన యువకులకు బ్యాంకు నుండి రుణాలు యిప్పించి ఉపాధి కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

సమావేశంలో తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ బండ్వాల స్వామిరెడ్డి కూడా ప్రసంగించారు.

తాలూకా విద్యార్థి ఫెడరేషన్ కార్యదర్శి శ్రీ దాసరి నారాయణ వందన సమర్పణ చేశారు.

శిక్షణా తరగతుల ముగింపు సందర్భంగా సభ

నవంబర్ ఒకటో తేదీ నుండి 4 వ తేదీ వరకు మానుకోట తాలూకా కొర్వి గ్రామంలో జరిగిన శిక్షణా తరగతుల ముగింపు సందర్భంగా బహిరంగ సభ జరిగింది.

సభకు స్థానిక గ్రామశాఖ కార్యదర్శి శ్రీ కొంతం పుల్లయ్య అధ్యక్షత వహించారు. జిల్లాకమ్యూనిస్టుసమితి కార్యవర్గసభ్యులు శ్రీ యం. వెంకటనర్సు జాతీయ అంతర్జాతీయ పరిస్థితులను వివరించి 20 అంశాల కార్యక్రమం అమలు సక్రమంగా జరిగేటట్లు చూడాలని కోరారు.

శ్రీ తమ్మెర వెంకట్రామశర్మయ్య, శ్రీ బండ్వాల సోమిరెడ్డి వ్రభృతులు కూడా మాట్లాడారు.

ముమ్మిడివరం వ్యవసాయ కార్మికుల వేతనాలు పెంపు

ముమ్మిడివరం, నవంబరు 16

తూర్పు గోదావరిజిల్లా ముమ్మిడివరం గ్రామంలో పరిశోధనల ప్రారంభమైన తరుణంలో ప్రభుత్వం నిర్ణయించిన కూలిరేట్లు వ్యవసాయ కార్మికులు కోరగా డిప్యూటీ జాలీదారు, బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరు జోక్యంచేసుకొని రైతుల, వ్యవసాయ కార్మికుల సంయుక్తసమావేశం ఏర్పాటుచేసి సమస్యను పరిష్కరించారు.

అంతకు ముందు వ్యవసాయ కార్మికులు కనీసవేతన చట్టం అమలు జరపాలని కోరుతూ పై అధికారులకు మెమొరాండం ఇవ్వడం జరిగింది.

ఈనెల 11వ తేదీన జరిగిన సంయుక్త సమావేశంలో చట్టం ప్రకారం కూలిరేట్లు ఇవ్వటానికి రైతులు అంగీకరించారు. వ్యవసాయ కార్మికులు రోజుకు 6.30 గంటలు పనిచేయుటకు ఉదయం 9.30 గంటలకు పనిలో ప్రవేశించి సాయంత్రం 6-30 గంటల వరకు పనిచేయాలని, మధ్యలో మధ్యాహ్నం 1 గంట నుండి 2.30ల వరకు భోజనవిరామ సమయంగా ఉండాలని నిర్ణయం జరిగింది.

సమావేశంలో వ్యవసాయ కార్మికుల తరఫున తాలూకా వ్యవసాయ కార్మిక సంఘ కార్యదర్శి శ్రీ వనపల్లి సత్యన్నారాయణ, ఉపాధ్యక్షులు శ్రీ సర్కా పెద్దయ్య, తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ విట్టల భరతరావు, సహాయ కార్యదర్శి శ్రీ మహాపల్లి సత్యన్నారాయణ వ్రభృతులు రైతుల తరఫున గ్రామసర్పంచ్ శ్రీ పి. వి. వి సత్యన్నారాయణరాజు, శ్రీ వి. రామవీర్ద, శ్రీ నడింపల్లి రంగరాజు, శ్రీ గాంధి వెంకయ్య తదితరులు పాల్గొని ఒప్పందంపై సంతకాలు చేశారు.

సత్తుపల్లిలో పాలేర్ల సంఘం

ఖమ్మంజిల్లా సత్తుపల్లిలో ఈనెల 11 న పాలేర్ల సంఘ సమావేశం జరిగింది.

సమావేశానికి 40 మంది పాలేర్లు హాజరయ్యారు. శ్రీ చెలగాని రాములు అధ్యక్షత వహించారు.

తాలూకా కమ్యూనిస్టు సమితి సభ్యులు శ్రీ బుడెన్ సంఘ నిర్మాణం, వ్యవసాయ కార్మికుల సమస్యల సాధనను పూసుకోవాల్సిన అవసరాన్ని వివరించారు.

సమావేశంలో ఈ క్రింది నిర్ణయాలు తీసుకోబడ్డాయి.

పెద్ద పాలేర్ల వేతనం సంవత్సరానికి 14 బస్తాల నుండి 16 బస్తాలకు, చిన్న పాలేర్ల వేతనం 3 బస్తాల నుండి 4 బస్తాలకు పెంపుదలకు కృషి సల్పాలని తీర్మానించారు.

సంఘానికి శ్రీ చిరుగు పుల్లయ్య అధ్యక్షులుగాను, శ్రీ చెలగాని రాములు కార్యదర్శిగాను, శ్రీయుతులు పాశం రాములు, పిట్టల వెంకటేశు, నడికొట్టు అప్పన్న కార్యవర్గ సభ్యులుగాను ఎన్నిక చేశారు.

వెట్టిచాకిరి నుండి హరిజనునికి విముక్తి

కాళహస్తి, నవంబర్ 15

చిత్తూరుజిల్లా బంగారుపాలెం తాలూకా మొగిలి గ్రామంలో శ్రీ రోటి రామయ్య అనే హరిజనుణ్ణి వెట్టిచాకిరి నుండి ఈనెల 7 వ తేదీన డిప్యూటీ తాసీల్దారు శ్రీ పి. యస్. రామచంద్రన్ విముక్తి చేశారు.

ఒక భూస్వామి వద్ద రు. 11 వందలు అప్పు తీసుకున్నందుకుగాను 10 సంవత్సరాల అదనపైగా శ్రీ రామయ్య వెట్టిచాకిరి చేస్తున్నాడు.

వెట్టిచాకిరినుండి విముక్తి పొందిన శ్రీ రామయ్యకు 2.50 ఎకరాల భూమిని వెంటనే ప్రభుత్వం ఇచ్చింది.

ఈ జిల్లా వెట్టిచాకిరి నుండి విముక్తి పొందిన వారిలో శ్రీ రామయ్య రెండోవాడు.

141 ఎకరాల మిగులుభూమి పంపిణీ

భూ సంస్కరణ చట్టంక్రింద బంగారుపాలెం తాలూకాలో 141 ఎకరాల మిగులు భూమిని 96 మంది షెడ్యూలు కులాల, తెగలకు చెందినవారికి, 23 మంది వెనుకబడిన తరగతుల వారికి, మరో 4 గురు వేదలకు పంచిపెట్టారు. తాలూకాలో 816 ఎకరాలు మిగులు భూమిగా ప్రకటింపబడింది. ఇందులో 636 ఎకరాల్ల విషయంలో కోర్టుల అప్పీళ్లు పెండింగులో వున్నాయి.

చైనాతో సాధారణ సంబంధాల పునరుద్ధరణకు సంసిద్ధత

సోవియట్‌యూనియన్, పోలెండులసంయుక్త ప్రకటన

మాస్కో, నవంబరు 15

చైనాతో సాధారణ సంబంధాలు నెలకొల్పుకునేందుకు, సమాన, పరస్పర ప్రయోజనకరమైన సహకారాన్ని పునరుద్ధరించుకునేందుకు సోవియట్ యూనియన్, పోలెండులు తమ సంసిద్ధతను నేడు పునరుద్ఘాటించాయి.

పోలిష్ వర్కర్స్‌పార్టీ కేంద్రకమిటీ ప్రధానకార్యదర్శి, ప్రధాన కార్యదర్శి ఎడ్వర్డు గీరెక్ నాయకత్వాన ఏడు రోజుల సోవియట్ పర్యటన ముగిసిన సందర్భంగా ఈ ప్రకటన వెలువడింది.

ప్రపంచ ప్రగతిశీల శక్తులతోడ్పాటులో సోషలిస్టు సమాజ దేశాలు జరిపిన సమన్వయ ముమ్మర కార్యాచరణ, అంతర్జాతీయ వాతావరణాన్ని మెరుగు పరచడంలో గణనీయమైన పాత్ర వహించిందని ప్రకటనలో పొక్కి చెప్పబడింది.

నాంబియా, జింబాబ్వే, దక్షిణాఫ్రికాప్రజలు తుది విజయానికి కేంద్రాలను నిర్మాణంచేందుకు జరుపుతున్న జాతీయ విముక్తి పోరాటానికి గట్టి తోడ్పాటును ఈ రెండు దేశాలు ప్రకటించాయి.

పెకింగ్‌లోని భారత రాయబారకార్యాలయంలో బాలల దినోత్సవం

న్యూఢిల్లీ, నవంబరు 16

పెకింగ్‌లోని భారత రాయబార కార్యాలయంలో నిన్న బాలల దినోత్సవం జరుపబడినట్లు ఇక్కడకు అందిన సమాచారాన్ని బట్టి తెలుస్తున్నది.

బాలల దినోత్సవం సందర్భంగా బాలలకు అక్కడికక్కడే చిత్రలేఖనం పోటీలుకూడా నిర్వహించబడ్డాయి. అనేక ఆఫ్రికా, లాటిన్ అమెరికా, ఆసియా, యూరప్ దేశాల దౌత్య కార్యాలయాలు నడుపుకున్న పాఠశాలల నుండి బాలలు యీ ఉత్సవంలో పాల్గొన్నారు. కీ॥శే॥ జవహర్‌లాల్ నెహ్రూ జీవితంపై తీసిన సినిమా ప్రదర్శించబడింది.

భారత రాయబారి సతీమణి, భారత పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి ఉషా నారాయణ్ బాలల దినోత్సవ ప్రాధాన్యతను వివరించారు.

మాస్కోలోని భారత రాయబార కార్యాలయంలో బాలల దినోత్సవం

మాస్కో, నవంబర్ 15

మాస్కోలోని భారత రాయబార కార్యాలయంలో జవహర్‌లాల్‌నెహ్రూ 87 వ జన్మదినోత్సవం, భారత బాలల దినోత్సవం నేడు జరిగింది.

ఈ ఉత్సవంలో మాస్కో ప్రముఖ, పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. భారత సోవియట్ దేశాల మధ్య మైత్రి అభివృద్ధికి జవహర్‌లాల్ నెహ్రూ నిర్వహించినపాత్రను వివరించడం జరిగింది.

'వందేమాతరం' శత వార్షికోత్సవం

నెల్లూరు, నవంబరు 16

స్వాతంత్ర్య పోరాటంలో ప్రజలనుత్తేజపరచిన 'వందేమాతరం' గీతం శత వార్షికోత్సవ సభ ఈ నెల 14 న కడప పీఠ్ఠపట్టిణి డిపార్టుమెంటు ఆధ్వర్యాన ఇక్కడ జరిగింది.

ప్రముఖ కాంగ్రెస్ నాయకులు శ్రీ గండికోట హనుమారెడ్డి వందేమాతరం గీతం ఆవిర్భావం, చరిత్ర వివరిస్తూ ఈ గీతం దేశ సమైక్యతకు దోహదంచేసి, ప్రజలు స్వాతంత్ర్యపోరాటంలో పాల్గొనేందుకు ఉత్తేజపరిచిందని అన్నారు.

జిల్లా సెషన్స్ జడ్జి శ్రీ టి. ఎల్. ఎన్. రెడ్డి స్వాతంత్ర్యపోరాట చరిత్రను వివరించి, దేశ సమగ్రతను కాపాడుకోవాలని కోరారు.

పోలీసు సూపరింటెండెంటు శ్రీ విశ్వేశ్వరుడు ఉత్సవాన్ని ప్రారంభిస్తూ వందేమాతరం గీతం రచించిన శ్రీ బంకిం చంద్రుడు వివాహ అర్పించారు.

శ్రీ యం తులా అనం సంజీవరెడ్డి(ఎం. ఎల్. సి.) వి. వెంకటశేషయ్య, నట్రూల్ ఎన్. ఎస్. (యూత్ ఆఫీసర్ హైదరాబాద్) సుకుమార్‌రెడ్డి వ్రభృతులు ప్రసంగించారు.

జిల్లా సమాచారశాఖ అధికారి శ్రీ యం. చంద్రశేఖరయ్య వందన సమర్పణ చేశారు.

నేత్ర చికిత్సాశిబిరం ముగింపు

పది రోజులపాటు యిక్కడ నిర్వహించబడిన ఉచిత నేత్ర చికిత్సాశిబిరం యీ నెల 11 వ తేదీన ముగిసింది.

ఈ శిబిరంలో 114 క్యాటార్టు ఆపరేషన్లు చేశారు. జిల్లా జడ్జి శ్రీ టి. ఎల్. ఎన్. రెడ్డి రోగులకు కళ్ళజోళ్ళు పంచిపెట్టారు.

ఈ సందర్భంగా జరిగిన సభకు జిల్లా కలెక్టర్ శ్రీ సి. అర్జునరావు అధ్యక్షత వహించారు.

సభలో శ్రీ అనం సంజీవరెడ్డి (ఎం. ఎల్. సి.), శ్రీ జి. రామచంద్రారెడ్డి (ఎం. ఎల్. సి.), శ్రీ రేపాల సుబ్బారామిరెడ్డి (రోటరీ క్లబ్ అధ్యక్షులు), శ్రీ గోపాల కృష్ణారెడ్డి (మాజీ జిల్లాపరిషత్ చైర్మన్), శ్రీ ఎ. వి. సుబ్బయ్య (లైన్స్‌క్లబ్ అధ్యక్షులు) ప్రసంగించారు. (వి.వి.)

అర్హులైన బి. యిడి. లను అప్‌గ్రేడ్ చేయాలని విజ్ఞప్తి

కడప, నవంబర్ 15

అర్హులైన బి. యిడి. లను అప్‌గ్రేడ్ చేయాలని ఇటీవల జరిగిన కడప జిల్లా ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ (రిజి) కార్యవర్గం ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించింది.

సమావేశానికి శ్రీ ఎస్. సుబ్బరాయుడు అధ్యక్షత వహించారు.

ఉపాధ్యాయుల బదిలీలకు సంబంధించి ఒక పద్ధతిని రూపొందించాలని, కంటిజెన్సీ సిబ్బందిసహా అందరికీ ఇంటి అద్దె అలవెన్సు, వైద్య సౌకర్యాలు కల్పించాలని ఇంకా కొన్ని తీర్మానాలు సమావేశం ఆమోదించింది.

పటుంబనియంత్రణ కార్యక్రమానికి ఉపాధ్యాయులు పూర్తిగా సహకరించాలని సమావేశం కోరింది. అయితే జీతాలు, ఇంక్రిమెంట్లు నిలుపుదల లాంటి చర్యలను గర్హించింది.

సమావేశంలో రాష్ట్ర ఫెడరేషన్ నాయకులు శ్రీ విజయకుమార్, హాజరయ్యారు. శ్రీ చెలగాని రాములు కార్యక్రమాన్ని ముందుకు తీసుకొని వెళ్ళాల్సిందిగా విజ్ఞప్తిచేశారు.

పిడుగుపడి యువకుని మృతి

తిరుపతి, నవంబరు 15

ఈ నెల 10వ తేదీన సాయంత్రం పిడుగు పడి ఇంజనీరింగ్ కళాశాల పట్టా చెట్టుక్రింద నిలబడివున్న 20 సంవత్సరాల యువకుడు మృతిచెందాడు.

ఆ యువకుడు ఆర్కోణంకు చెందిన వాడుగా చెప్పబడుతోంది.

గత నాలుగురోజులుగా తిరుపతి చుట్టుపట్ల ప్రాంతాలలో వర్షాలు పడుతున్నాయి.

బంగారుపాలెం ఫిర్కాలో 5 ఇరిగేషన్ పథకాలు

చిత్తూరు తాలూకా బంగారుపాలెం ఫిర్కాలో రు. 66.47 లక్షల వ్యయంతో 5 మైనర్ ఇరిగేషన్ పథకాలను చేపట్టడానికి ప్రభుత్వం అంగీకరించిందని రాయలసీమ అభివృద్ధి మండలి అధ్యక్షులు శ్రీ ఎన్. పి. వీరరాఘవులునాయుడు పత్రికలవారికి ఇటీవల తెలిపారు.

ఆ మైనర్ ఇరిగేషన్ పథకాలు : గొరిదెపల్లి చెరువు, దీపకన్న చెరువు, కొత్తచెరువు, తెల్లగుండ్లి చెరువులని ఆయన తెల

జెనీవా మహాసభ నిరవధిక వాయిదా

జెనీవా నవంబరు 14

రెండు రోజుల వివాదం అనంతరం నేడుదయం తిరిగి ప్రారంభమైన జెనీవా మహాసభ నిరవధికంగా వాయిదా పడింది. రొడీషియాకు స్వాతంత్ర్యం ప్రకటించే తేదీ గురించి అధ్యక్షులు బెల్టరిచెడ్డ చేసిన ప్రతిపాదనలను ఆఫ్రికా ప్రతినిధులు సరిలించే అవకాశం కల్పించేందుకు మహాసభ వాయిదా వేసినట్లు బ్రిటన్ ప్రతినిధి ఒకరు చెప్పారు.

జింబాబే దేశభక్తియుత సంఘటన నాయకులు రెవర్డ్ ముగాబే, జోషువా నకోమోలు మహాసభను వాయిదా వేయవలసిందిగా కోరారని ఆయన చెప్పారు.

నేడుదయం జరిగిన ఈ మహాసభలో జింబాబే దేశభక్తియుత సంఘటన నాయకులలోబాటుగా నేషనల్ అపెల్ ముబెర్వా, రెవరెండ్ సందింగి సిరోలే నాయకత్వాలలో జాతీయ ప్రతినిధివర్గాలుకూడా పాల్గొన్నాయి. రొడీషియా ప్రధానత్వ వ్యవస్థకానికి వివేకాంగ మంత్రి పీటర్ వంకర్ బైర్ నాయకత్వం వహించారు.

జాంబియా, మొజాంబిక్, జాంబియా, జోట్స్వానా, ఆఫ్రికా విద్యల సంస్థలనుండి కూడా మహాసభలో పరిశీలకులు పాల్గొన్నట్లు తెలుస్తున్నది.

బ్రిటన్ ప్రతిపాదనలు

రొడీషియాలో మెజారిటీ ఆఫ్రికనులకు అధికారాన్ని బదిలీ చేయడానికి సంకల్పించి బ్రిటన్ నేడు నూతన రాజీ ప్రతిపాదనలను చేసింది.

మహాసభ అధ్యక్షుడయిన బ్రిటన్‌కుచెందిన జనవరి రిచర్డ్, అధికారాన్ని మెజారిటీ ఆఫ్రికనులకు 1978 మార్చి ఒకటవ తేదీ లోపుగా బదిలీ చేయాలని ప్రతిపాదించారు. ఇందుకు అవసరమయిన రాజ్యాంగ, రద్దుచేస్తే విధానాలు ముందుగా పూర్తయితే 1977 డిసెంబర్ ఒకటవ తేదీ లోపునే అధికార బదిలీ జరగాలన్న నిబంధన కూడా ఆ ప్రతిపాదనలో వుంది.

ఈ ప్రతిపాదనలపై రకరకాల అభిప్రాయాలు మంగళవారాలు తెలియజేస్తామని ఆఫ్రికా జాతీయ నాయకులు ముగాబే, జోషువాలోమోలు నేడు ప్రకటించారు.

అధికార బదిలీ గడువును 1977 డిసెంబరుగా నిర్ణయించాలని, అవసరమైతే 1978 మార్చి వరకు ఈ గడువును పొడిగించాలని వారు కోరారు.

సల్లధనం వెలికితీతకు పాకిస్తాన్‌లో ఉద్యమం

న్యూఢిల్లీ, నవంబరు 15

సల్లధనాన్ని వెలికితీసి, ఆదేశితిని సిర్మాలించేందుకు జనాభా పెరుగుదలను అరికట్టే నిమిత్తం పాకిస్తాన్ ప్రభుత్వం ఒక ఉద్యమాన్ని ప్రారంభించింది.

తమ సంపదను ప్రకటించనందుగాను 500 మందిపై విచారణ జరుగుతున్నదని ఆర్థిక మంత్రి రాజాముహమ్మద్ హనీఫ్ ఇటీవల జాతీయ అసెంబ్లీలో పేర్కొన్నారు. స్వచ్ఛందంగా ప్రకటించడానికిగాను ఆగస్టు 31 వ తేదీ వరకు ప్రభుత్వ గడువు ఇచ్చిందని, ఆ తర్వాత గడువును అక్టోబరు 31 వరకు పొడిగించిందని ఆయన తెలిపారు.

ప్రభుత్వం ప్రత్యేక పన్ను రాయితీలను ప్రకటించినందున ఆగస్టు నాటికి రు. 146 కోట్లు మొత్తం ప్రకటింపబడిందని అక్టోబరు 31 నాటికి ఆ మొత్తం రు 4 కోట్లు మాత్రమే పెరిగిందని అన్నారు.

పెరుగుదలకు నిద్ర మాత్రల ముప్పు

న్యూఢిల్లీ, నవంబర్ 15

నిద్ర మాత్రల్ని అదే పనిగా మింగితే అవి అలవాటుగామారడం అటుంచి శరీరం పెరుగుదల దెబ్బతింటుంది.

ఈ విషయమై పరిశోధన చేసిన "ఎడింబరో స్లీప్ లాబొరేటరీ" ఇలా చెప్పింది:

మనం గాఢ నిద్రలో ఉన్నప్పుడు పెరుగుదల హార్మోన్ అనే రసాయనాన్ని శరీరం ఉత్పత్తి చేస్తుంది. ఇది శక్తి పునరుద్ధరణకూ దెబ్బతగులుతూ వుంటుంది. ఒక మనిషి గాఢ నిద్రలేకుండా పోయిందనుకోండి. పని గంటల్లో అలసి సొలసిన మెదడు, శరీరం భాగాలు అతని రాత్రి విశ్రాంతిలో కుంజుకోవు.

చాలా రకాల నిద్ర మాత్రలు పురోగతి హార్మోన్ ఉత్పత్తిని తగ్గిస్తున్నాయని దావింత దుమరోంది. దాదాపుల్ల నిద్రలో సుఖంగా పుంజుకునే అవకాశం కలగడం లేదు.

నిద్ర మందులు మానేసిన తర్వాత ఒకటి రెండు వారాలు నిద్రపట్టనేపట్టదు. ఒకటి రెండు రాత్రులు మాత్రం కొద్ది నిద్ర రావచ్చు. ఇది కేవలం తాత్కాలికి ఉపశమన మాత్రమే.

రామచంద్రన్ మృతి

న్యూఢిల్లీ, నవంబరు 14

గత ఫిబ్రవరిలో సి. టి. ఐ. జనరల్ మేనేజర్‌గా పదవీ విరమణ చేసిన శ్రీ కె. ఎస్. రామచంద్రన్ నేడిక్కడ కన్నుమూశారు. అయన వయస్సు 63 సంవత్సరాలు.

అయనకు భార్య, నలుగురు కుమారులు ఇద్దరు మనుమళ్లు ఉన్నారు.

అయన 1931 లో స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్నారు. సి. రాజగోపాలాచారితోపాటు జైలు శిక్షను అనుభవించారు.

క్రికెట్ టెస్టు టర్నర్ వ్యాఖ్య

బొంబాయి, నవంబరు 15

మొదటి టెస్టులో విజయం సాధించిన భారత జట్టు మంచిది. అయితే విజయం సాధించడం వలన అంత మంచిది కాదు అని న్యూజిలాండ్ జట్టు కెప్టెన్ గ్లెన్ టర్నర్ వ్యాఖ్యానించారు.

రెండవ ఇన్నింగ్స్‌లో మా జట్టు పుంజుకుందని సహచరులను ఎదుర్కొంది. టెలివిజన్ కెమెరాలు మాకు విజయం సాధించే అవకాశాన్నివ్వలేదు. కాబట్టి మా లక్ష్యం డ్రా చేయడమే అని అన్నారు.

పిచ్‌పిన్ బౌలర్లకు అనుకూలంగా వుంది. మొదటి రెండు రోజులు మాత్రమే మీడియం పేస్ బౌలర్లకు అనుకూలంగా వుంది. టాస్ గెలవడం భారతకు కొంత ప్రయోజనం చేకూర్చింది. టాస్ నేను గెల్చినట్లయితే పరిస్థితి మరో విధంగా వుండేది అని అయన అన్నారు.

వేడి వ్యాఖ్య

ఈ టెస్టులో మేము విజయం సాధించడం శుభసూచకం. అనేక నెలల విరామం అనంతరం మా లక్ష్యాన్ని టెస్టుపోటీలో పాల్గొని విజయం సాధించడం ఆనందదాయకం అని భారతజట్టుకెప్టెన్ బేడీ వ్యాఖ్యానించారు.

ఈ సీజన్ ముగిసే లోపు భారత జట్టు మరో 7 టెస్టు మ్యాచ్‌లలో పాల్గొనవలసి వుందన్నారు.

మరో ఇద్దరు లేక ముగ్గురు న్యూజిలాండ్ ఆటగాళ్ళు మరి కొంత సేపు నిలిచినట్లయితే పరిస్థితి మరో విధంగా వుండేది. అయితే రెండవ ఇన్నింగ్స్ ప్రారంభంలోనే గ్లెన్ టర్నర్ వికెట్‌ను పడగొట్టిన మదన్‌లాల్ విజయానికి మార్గం సుగమం చేశాడు అని అయనన్నారు.

ఈ విజయంతో భారత్ అదనాళ్ళు నైతిక స్థాయి బాగా పెరిగిందన్నారు.

బెల్గ్రేడ్‌లో బ్రెజ్నెవ్

బెల్గ్రేడ్, నవంబరు 15

యుగోస్లావియాలో రెండు రోజులపాటు అధికార పర్యటన జరిపేందుకుగాను సోవియట్ కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి లియోనిడ్ బ్రెజ్నెవ్ నేడు యిక్కడికు వచ్చారు.

యుగోస్లావియా అధ్యక్షులు మార్షల్ టిటో అధికార నివాస భవనమయిన వైట్ ప్యాలెస్‌ముందు జరిగిన సభలో బ్రెజ్నెవ్‌కు ఘనస్వాగతం యివ్వబడింది.

అనంతరం రెండు దేశాల నాయకులు చర్చలు జరిపారు.

చౌ-ఎన్-లై హత్యకు చియాంగ్-చింగ్ యత్నం

పెకింగ్, నవంబరు 15

1971 లో చియాంగ్ పర్యటన నుంచి తిరిగి వస్తుండగా ప్రధాని చౌ-ఎన్-లై విమానాన్ని కూల్చి వేసేందుకు మేడమ్ చియాంగ్-చింగ్ ప్రయత్నించారు.

సరిహద్దు ప్రాంతమైన యూనాన్‌లో ఒక ఉన్నత సీనియర్ అధికారికి మేడమ్ చియాంగ్, అప్పటి రక్షణ మంత్రి మార్షల్ లిన్ పియావో ఒక టెలిగ్రాం పంపారు

"మీ భూభాగం మీదకు నేడు ఒక శత్రు విమానం వస్తుంది. దానిని కూల్చి వేయవలసిందిగా ఉత్తర్వు లివ్వు" అని టెలిగ్రాంలో కోరారు.

ఆ వైమానికాధికారి విమానాన్ని కూల్చి వేయడానికి బదులుగా ఆ విమానాన్ని బలవంతంగా దించి, అందులో చౌ ఎన్ లై ప్రయాణం చేస్తున్నట్లు కనుగొన్నాడు.

విశ్వసనీయమయిన రాయబార వర్గాలు పై విషయాన్ని నేడు వెల్లడించినట్లు అసోసియేటెడ్ ప్రెస్ తెలిపాయి.

పెకింగ్‌లో భూకంపం

పెకింగ్, నవంబరు 15

నేటిరాత్రి పెకింగ్‌నగరంలో స్వల్పంగా భూమి కంపించింది'

భూప్రకంపనకు తలుపులు, కిటికీలు కొట్టుకోవడంతో ప్రజలంతా భయదాంతులతో ఇళ్ళలోనుంచి వీధుల్లోకి పరుగులు పెట్టారు.

చైనా కాలమానం ప్రకారం రాత్రి 7.25 నిముషాలకు 20 క్షణాలపాటు భూమి కంపించింది. ఈ విషయమై వెంటనే అధికారుల వ్యాఖ్య ఏదీ విడుదల లేదని రాయిటర్ వార్తా.

జపాన్‌లో ఎన్నికల ప్రచారం

టోక్యో, నవంబరు 15

జపాన్‌లో డిసెంబరు 5న జరుగనున్న పార్లమెంట్ దిగువసభ ఎన్నికల ప్రచారం నేడు లాంఛనంగా ప్రారంభమైంది.

511 సభ్యులుగల ఈ సభకు 900 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు.

1955 నుండి అధికారంలోగల లిబరల్ డెమోక్రటిక్ పార్టీలో చీలిక ఏర్పడింది. పార్టీలోని రెండు గ్రూపులు రెండు ఎన్నికల ప్రచార కార్యాలయాలను ఏర్పరచుకొని ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించాయి.

క్రిమినల్ లా సవరణ బిల్లు ధృవీకరణ

త్రిపుర శాసన సభలో

అగర్తలా, నవంబరు 15

పార్లమెంటు ఉభయ సభలు ఆమోదించిన 44 వ రాజ్యాంగసవరణ బిల్లును త్రిపుర శాసన సభ నేడు ధృవీకరించింది.

రాష్ట్ర న్యాయ శాఖ మంత్రి శ్రీ మనోరంజన్‌నాథ్ ఈ ధృవీకరణ తీర్మానాన్ని ప్రతిపాదించారు. మూజువాణి ఓటుతో ఆమోదించడం జరిగింది.

హర్యానా విధాన్ సభ ధృవీకరణ

చండీగఢ్, నవంబర్ 15

హర్యానా విధాన్ సభ 44 వ రాజ్యాంగ సవరణ బిల్లును నేడు ఏకగ్రీవంగా ధృవీకరించింది.

విజయవాడలో జరిగిన ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ బోర్డు ఇంజనీర్స్ అసోసియేషన్ సమావేశంలో ప్రసంగిస్తున్న మంత్రి శ్రీ రాజారాం.

రాష్ట్రంలో ఉత్పత్తి అయిన సరుకుల కొనుగోలుకు నిర్ణయం

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, నవంబరు 15

రాష్ట్రంలో ఉత్పత్తి అయిన వాటిలో వాణ్యత గరిగి వుంటే ప్రభుత్వ అవసరాలకు సరిపోయే వస్తువు లన్నింటిని విడిగా కొనుగోలు చేయాలన్న నిర్ణయం నేడిక్కడ మంత్రి మండలి తీసుకుందని చిన్న తరహా పరిశ్రమల మంత్రి శ్రీ నారాయణస్వామి నేడిక్కడ వెల్లడించారు.

రాష్ట్ర అవతరణ ద్విదశాబ్ద్యుత్సవాలను నేడు రాష్ట్ర పారిశ్రామిక విభాగం నిర్వహిస్తున్న సందర్భంగా చిన్న తరహా పరిశ్రమల శాఖ జీడిమెట్ల పారిశ్రామిక ప్రాంతాలలో ఏర్పాటు చేసిన సభలో ప్రసంగిస్తూ అయన పైవిధంగా అన్నారు.

ఇక్కడికి 20 కి.మీ. దూరంలో గల జీడిమెట్ల పారిశ్రామిక ప్రాంతంలో 5 కొత్త పరిశ్రమలను మంత్రి ప్రారంభించారు.

ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంవల్ల ఉత్పత్తి అయిన వస్తువుల విక్రయం కాక మూలపడే చిన్న తరహా పరిశ్రమల మంత్రి శ్రీ నారాయణస్వామి నేడిక్కడ వెల్లడించారు.

విక్రయ సదుపాయాలకొరత, పర్చింగ్ పెట్టుబడులు లేక మూత పడిన పరిశ్రమలను పేర్కొంటూ, వాటి ప్రభుత్వంతో సహకరించితే అవసరమయ్యే ఆర్థిక సహాయం చేయడానికి వాటిని తిరిగిపునరుద్ధరించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన తెలిపారు.

గత జనవరి నుండి స్థాపించిన కొత్త పరిశ్రమలు ఉత్పత్తి ప్రారంభమైన నాటి నుండి 3 సంవత్సరాల పాటు పన్నుమినహాయించిన విద్యుత్ టారిఫ్‌పై గల 25 శాతం రిబేటును ప్రస్తుతం నెలకొల్పబడి పుండి స్వయం సమృద్ధి కొరకై విస్తరించేవన్నలో వారికి కూడా పై రిబేటు వర్తించే చేయాలన్న నిర్ణయం కూడా నేటి మంత్రిమండలి తీసుకుందని ఆయన తెలిపారు.

రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి వ్యవసాయ, పారిశ్రామిక, రంగాలలో గణనీయంగా అభివృద్ధి చెందడంద్వారా కేవలం జీవనోపాధిగా లేకుండా స్వాగతం పలకాలు. శ్రీ ప్రసాద రావు వందన సమర్పణ చేశారు.

సెలవు, యితర సౌకర్యాల విస్తరణ

హృద్రోగంతో బాధపడుతున్న రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, నవంబరు 15

హృద్రోగంతో బాధపడుతున్న రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు సెలవు యితర సౌకర్యాలను విస్తరించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

పట్టు, క్యాన్సర్, ట్యూబర్క్యులోసిస్, హానికర అస్వస్థతతో బాధపడుతున్న 6గురు ఉద్యోగుల విషయంలో వారి పేరున వరుసతో నిమిత్తం లేకుండా 6 చూసాలపాటు పూర్తి వేతనాలు చెల్లింపడానికి ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది.

ఈ సౌకర్యాన్ని హృద్రోగంతో బాధపడుతున్నవారికి కూడా విస్తరించాలా లేదా అన్న సమస్య యిప్పుడు ఉత్పన్నం అయింది.

ప్రభుత్వం ఈ విషయాన్ని ఉగ్రత్తగా పరిశీలించి అనంతరం గుండె జబ్బులో బాధపడుతున్న క్రమబద్ధమయిన ప్రభుత్వ ఉద్యోగు లందరికీ ఈ సౌకర్యాన్ని విస్తరించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

హైదరాబాద్ సివిల్ సర్వీసుల నిబంధనలలోగల 3 రకాల సెలవు నిబంధనలు వర్తించే ప్రభుత్వ ఉద్యోగులకు కూడా ఈ ఉత్తర్వులు వర్తిస్తాయి.

గరిగి తరచు నిరుద్యోగావాత పడే గ్రామీణ నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలని ప్రభుత్వం కృషి చేస్తున్నదని ఆయన పేర్కొన్నారు.

సభకు అధ్యక్షత వహించిన పరిశ్రమల శాఖ డైరెక్టర్ శ్రీ జయదేవతర్కెడ్డి ప్రసంగిస్తూ, రాష్ట్రంలో రిజిస్టరయిన చిన్నతరహా పరిశ్రమల సంఖ్య పదివేలకు చేరుకున్నదన్నారు. మొత్తం 25 కోట్ల రూపాయల పెట్టుబడితో స్థాపించిన ఈ పరిశ్రమలలో 35 వేల మందికిపైగా ఉపాధి కల్పించబడిందని ఇదిగాక, స్వయం ఉపాధి కల్పన పథకం క్రింద స్థాపించబడిన 8 వేల పరిశ్రమలలో 30 వేల మందికి ఉపాధి సౌకర్యం కలిగించన్నారు.

అంతకుముందు జీడిమెట్ల పారిశ్రామిక ప్రాంతంలో నెలకొల్పబడిన కాంతా లోకోపరి మోల్డ్స్, ఫిషర్ కెమికల్స్ (విస్తరణ) కనకదుర్గా కెమికల్స్, ఆరోర్ కెమి, సిపి ఇంజనీరింగ్ అను మంత్రి ప్రారంభోత్సవం చేశారు.

యువ పారిశ్రామికవేత్త శ్రీ సురుమార్ రాయల స్వాగతం పలకాలు. శ్రీ ప్రసాద రావు వందన సమర్పణ చేశారు.

గుంటూరులో ఎ. ఐ. టి. యు. సి. వారోత్సవాలు

(విశాలాంధ్ర విలేకరి)

గుంటూరు, నవంబరు 15

ఎ. ఐ. టి. యు. సి పిలుపు మేరకు నిర్వహించిన వారోత్సవాలు ప్రారంభమైన సందర్భంగా ఈ రోజు సాయంత్రం యిక్కడి మల్లయ్య లింగం భవనంలో ఎ. పి. టి. యు. సి ఆధ్వర్యంలో కార్మిక సంఘ కార్యకర్తల సభ్యుల సమావేశం జరిగింది.

సమావేశానికి ఎ. పి. టి. యు. సి. కార్యదర్శి శ్రీ జి. సూర్యం అధ్యక్షత వహించారు.

ఎ. పి. టి. యు. సి. ఉపాధ్యక్షులు శ్రీ కనకదుర్గారావు, జూట్‌మిల్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ యం. జె. మోహన్‌రావు, ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ పంచాయతీ వర్కర్స్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ వి. కోటేశ్వరరావు, జి. సూర్యంలు ఎ.ఐ.టి.యు.సి. వారోత్సవాల ప్రాముఖ్యతను వివరించారు.

రేపటి నుండి 21 వ తేదీ వరకు కార్మికులు అత్యధికంగా నివసించే పేటలలో, పరిశ్రమలలో సభలు, సమావేశాలు జరిపి ఈ వారోత్సవాల ప్రాముఖ్యతను వివరించాలని 21 వ తేదీన పెద్ద ఎత్తున కార్మిక వర్గాన్ని సమీకరించి హైకోర్టు జరిపి జిల్లా కలెక్టర్‌కు మెమొరాండం యిచ్చి, అక్కడే బహిరంగసభ జరపాలని నిర్ణయించారు.

'లఘు ఉద్యోగరత్న' అవార్డులు

న్యూఢిల్లీ, నవంబరు 15

లఘు పరిశ్రమల రంగంలో సేవలు చేసిన నంద్యాలగాను ఆంధ్రప్రదేశ్‌లోని పరిశ్రమల డైరెక్టర్ శ్రీ పి. యస్. కృష్ణన్, కేరళ లఘు పరిశ్రమల అభివృద్ధి కమిషనర్ శ్రీ కృష్ణమూర్తులకు 1976 సంవత్సరానికి గాను లఘు ఉద్యోగరత్న అవార్డులను నేడు ప్రదానం చేశారు.

ఇక్కడ ఏర్పాటు చేసిన యువ పారిశ్రామికవేత్తల ద్వితీయ సమావేశంలో కేంద్ర పారిశ్రామిక శాఖ మంత్రి శ్రీ సయ్యద్ మీర్‌ఖాసిం వారికి అవార్డులను అందచేశారు.

లఘు ఉద్యోగ్ ప్రత్యేక అవార్డులను శ్రీమతి లీలా దామోదర్ మీనన్, శ్రీ వసంత పాత్రి (ఇద్దరూ పార్లమెంటు సభ్యులు) లకు యివ్వడం జరిగింది.

బెంగుళూరు, నవంబరు 15

కర్నాటక ప్రభుత్వం 20 మంది సభ్యులు గల న్యాయ సహాయక సంస్థను నియమించింది.

ఖమ్మంజిల్లాలో సహాయక చర్యలకై విజ్ఞప్తి : రైతు సంఘ కార్యవర్గ తీర్మానం

ఖమ్మం, నవంబరు 15

ఖమ్మంజిల్లాలో రైతాంగానికి ఎదురైన పరిస్థితిని ప్రభుత్వం సరిదిద్దాలని తక్షణమే సహాయక చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా రైతు సంఘ కార్యవర్గం ఆగస్టు 8 న సమావేశాన్ని తీర్మానించింది.

సమావేశానికి జిల్లా సంఘ అధ్యక్షులు శ్రీ కర్నాటి కృష్ణయ్య అధ్యక్షత వహించారు.

ఈ సంవత్సరం జిల్లాలో ఏర్పడిన అతి వృష్టి అనావృష్టివల్ల పంటనష్టం పైన్లు దెబ్బ తినడం తర్వాత అధిక శిస్తులు వేసిన మిర్చిపోటులు, వేరుశనగ, కందులు, పరిపంట పప్పు జొన్న పంటలకు జరిగిన నష్టాన్ని గురించి సమావేశం చర్చించింది.

శిస్తురెమిషన్‌యివ్వాలని, నాణ్యతగల పన్ను రద్దుచేయాలని, సహకార, ఐ. ఎం. ఎస్., ఎం. ఎం. బి. తదితర ద్యాంకులలో అప్పులు వాయిదా వేయాలని, అనంతరం రైతాంగానికి పరపతి సౌకర్యం కల్పించాలని, ఇతర వర్గాలకు యిచ్చే అప్పులు కూడా రైతాంగానికి సైతం యిప్పించాలని సమావేశం తీర్మానాల్లో విజ్ఞప్తి చేసింది.

ఇళ్ళు, పశువుల నష్టానికి ఆర్థిక సహాయం

ఈనెల 4 వ తేదీ పెనుతుపానువల్ల కృష్ణాజిల్లాలో నష్టాల అంచనాలు రోజురోజుకు పెరుగుతున్నాయి.

తుపానుగాలి తీవ్రంగావీచిన ప్రాంతంలో పూరిళ్ళు పశువుల చావిళ్ళు, కొన్ని యిళ్ళు గోడలు వాడ కూలిపోయాయి.

పశువుల చావిళ్ళు పడిపోయి చూలాలు, నిట్టాళ్ళనడి పశువులు అరవడంతో కట్టి చేసినతాళ్ళు తెగకోసి పశువులను బైటకు రోలివేశారు. అయినా గ్రామానికి ఒకటి, రెండు పశువులు, మేకలు, గొర్రెలు మృత్యు వాతపడ్డాయి. రోడ్డు ప్రక్క చిన్న చిన్న బడ్డీలు, పాకలు మరా కూలిపోయాయి. ఇక పంటల నష్టం వివరీతంగా వుంది.

కనుక రెవిన్యూఅధికారులు వెంటనే నష్టపోయిన ప్రాంతాలను, ముఖ్యంగా పూరి జనవాడలను పేదలు నివసించే ప్రాంతాలను వెళ్ళి తనిఖీచేసి వెంటనే ఆర్థిక సహాయము చేయాల్సిందిగా కృష్ణాజిల్లా ద్వితీయ సహకార సంఘ అధ్యక్షులు శ్రీ కాకుమూరి దేవసుందరరావు ఒక ప్రకటనలో కోరారు.

కంకిపాడు సమితిలో నష్టాలు; మంత్రికి మెమొరాండం

కంకిపాడు పంచాయతీసమితిప్రాంతంలో యీ నెల 4 వ తేదీ తుపానువల్ల జరిగిన పంటల, భవనాల నష్టాలు వివరిస్తూ సంపూర్ణంగా పరిస్థితిని పరిశీలించి బాధితులకు తగిన సహాయం చేయాల్సిందిగా కోరుతూ మంత్రి శ్రీ కృష్ణమూర్తి నాయుడుకు ఒక మెమొరాండం యిచ్చారు.

ఈ తుపానువల్ల పేద జనానికి పెద్ద నష్టం జరిగిందని, ఈ ప్రాంతంలో అక్కుపల్లు 18 వేల ఎకరాల్లో రు. 45 లక్షలు, మచిలీ 16 వేల ఎకరాల్లో రు. 30 లక్షలు, యితర అధికోత్పత్తి వంగడాలు 12 వేల ఎకరాల్లో రు. 32 లక్షలు, చెరకు 6500 ఎకరాల్లో రు. 52 లక్షలు యింకా ప్రత్తి, పొగాకు, కూరగాయలు వగైరా అన్నీ కలిపి రు. 2 కోట్ల 87 లక్షల నష్టం జరిగింది, అంతేగాక యీ ప్రాంతంలో 22 ప్రాథమిక వాళ్ళలాల భవనాలు దెబ్బతిని రు. 1 కోటి నష్టం సంభవించిందని, ప్రభుత్వం నిర్మించిన రెండు హరిజన కాలనీలలో ఇళ్ళు దెబ్బతిని రు. 20 వేల నష్టం దాకా జరిగిందని, అలాగే సతిమిరోట్లు దెబ్బతిని రు. 2 లక్షల నష్టం జరిగిందని మొత్తం రు. 3 కోట్ల నష్టం అంచనా వేయబడిందని వారు ఆ మెమొరాండంలో వివరించారు.

కృష్ణా రెమిషన్ యివ్వాలి, 50 శాతం సబ్సిడీతో ఎరువులయివ్వాలని అవసరమైన వారికి రుణ సౌకర్యం కలిగించాలని వారు విజ్ఞప్తి చేశారు.

దెబ్బతిన్న పాఠశాలలకు నిధుల మంజూరుకై వినతి

తుపానువల్ల జిల్లాలో పలు పాఠశాలల భవనాలు కూలిపోవటం మరికొన్ని నష్టపోవడం జరిగినందున వాటి పునర్నిర్మాణానికై అదనపు గ్రాంట్లు మంజూరు చేయాల్సిందిగా ప్రదేశ్ ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ కార్యదర్శి శ్రీ ఎస్. నాగలింగం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు.

అలాగే తుపానువల్ల నష్టపోయిన ఉపాధ్యాయులకు పడ్డీరేటు సరిదుపై ఒకనెల వేతనం చొప్పున మంజూరు చేయాలని అందుకై తగిన ఉత్తర్వులు జారీ చేయాలని అయన ప్రభుత్వాన్ని కోరారు.

ఆర్. టి. సి. కార్మికులకు సాయం

మచిలీపట్నంలో తుపానువల్ల యిళ్ళు కోల్పోయిన ఆర్. టి. సి. కార్మికులకు కృష్ణాడిపో మేనేజరు శ్రీ యస్. వెంకట నారాయణ ఆధ్వర్యంలో రు. 10 వేలదాకా ఆర్థికసహాయం అందజేశారు.

మచిలీపట్నం డిస్ట్రిక్ట్ మేనేజరు శ్రీ టి. కృష్ణారావు, చీఫ్ ఇన్‌స్పెక్టరు శ్రీ ఈశ్వరయ్య, మెకానికల్ ఫోర్మన్ శ్రీ టి. రామమూర్తి స్వయంగా యిళ్ళను పరిశీలించి యీ సహాయం అందించారు.

గిద్దలూరు తాలూకా రైతుసంఘం విజ్ఞప్తి

ప్రకాశంజిల్లా గిద్దలూరు తాలూకాలో గత సంవత్సరం అతివృష్టి వల్లయీ సంవత్సరం అనావృష్టివల్లపంటలుపోయినందునగ్రాస్తులెమిషన్ ప్రకటించి, సహాయక కార్యక్రమాలు ప్రారంభించాలని కూడా యీ నెల 10 వ తేదీన గిద్దలూరులో జరిగిన తాలూకా రైతుసంఘ కార్యకర్తల సమావేశం ప్రభుత్వానికి ఒక తీర్మానంలో విజ్ఞప్తి చేసింది. 100 మంది హాజరైన యీ సమావేశానికి సంఘ ఉపాధ్యక్షులు శ్రీ బిల్లంకొండ వెంకట రంగయ్య అధ్యక్షత వహించారు. శ్రీతుపాకుల జనయ్య జిల్లాలోని పరిస్థితిని, జిల్లాసంఘ నిర్ణయాలను వివరించారు. కార్యకర్తలు తమ తమ గ్రామాలలోని పరిస్థితి వివరించారు.

30 గ్రామాలలో 2 వేల సభ్యత్వం చేర్పించాలని, గ్రామ సంఘాలు ఏర్పరచి రైతాంగ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కార్యక్రమం తీసుకున్నారు.

ప్రతి పంటను సక్రమంగా అమ్మకాయిస్తే చేయించి, శిస్తురెమిషన్ ప్రకటించాలని, అన్నిరకాల అప్పుల వసూళ్ళు, శిస్తువసూళ్లు వాయిదా వేయాలని, కనుక అప్పులను విడివిగాయిచ్చి పనులు ప్రారంభించి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు.

ఆర్. టి. సి. కార్మికులకు సాయం

మచిలీపట్నంలో తుపానువల్ల యిళ్ళు కోల్పోయిన ఆర్. టి. సి. కార్మికులకు కృష్ణాడిపో మేనేజరు శ్రీ యస్. వెంకట నారాయణ ఆధ్వర్యంలో రు. 10 వేలదాకా ఆర్థికసహాయం అందజేశారు.

మచిలీపట్నం డిస్ట్రిక్ట్ మేనేజరు శ్రీ టి. కృష్ణారావు, చీఫ్ ఇన్‌స్పెక్టరు శ్రీ ఈశ్వరయ్య, మెకానికల్ ఫోర్మన్ శ్రీ టి. రామమూర్తి స్వయంగా యిళ్ళను పరిశీలించి యీ సహాయం అందించారు.

గిద్దలూరు తాలూకా రైతుసంఘం విజ్ఞప్తి

ప్రకాశంజిల్లా గిద్దలూరు తాలూకాలో గత సంవత్సరం అతివృష్టివల్లయీ సంవత్సరం అనావృష్టివల్లపంటలుపోయినందునగ్రాస్తులెమిషన్ ప్రకటించి, సహాయక కార్యక్రమాలు ప్రారంభించాలని కూడా యీ నెల 10 వ తేదీన గిద్దలూరులో జరిగిన తాలూకా రైతుసంఘ కార్యకర్తల సమావేశం ప్రభుత్వానికి ఒక తీర్మానంలో విజ్ఞప్తి చేసింది. 100 మంది హాజరైన యీ సమావేశానికి సంఘ ఉపాధ్యక్షులు శ్రీబిల్లంకొండ వెంకట రంగయ్య అధ్యక్షత వహించారు. శ్రీతుపాకుల జనయ్య జిల్లాలోని పరిస్థితిని, జిల్లాసంఘ నిర్ణయాలను వివరించారు. కార్యకర్తలు తమ తమ గ్రామాలలోని పరిస్థితి వివరించారు.

30 గ్రామాలలో 2 వేల సభ్యత్వం చేర్పించాలని, గ్రామ సంఘాలు ఏర్పరచి రైతాంగ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కార్యక్రమం తీసుకున్నారు.

ప్రతి పంటను సక్రమంగా అమ్మకాయిస్తే చేయించి, శిస్తురెమిషన్ ప్రకటించాలని, అన్నిరకాల అప్పుల వసూళ్ళు, శిస్తువసూళ్లు వాయిదా వేయాలని, కనుక అప్పులను విడివిగాయిచ్చి పనులు ప్రారంభించి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు.

11 వ తేదీన శ్రీ పూలి సుబ్బయ్య నాయకత్వాన కమ్యూనిస్టుపార్టీ, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు డిప్యూటి కలెక్టరు, తహశీల్దారులను కలుసుకొని సహాయ కార్యక్రమాలకై విజ్ఞప్తి చేశారు పరిస్థితులను జిల్లాకలెక్టరుకు తెలియగా, తగిన సహాయం చేస్తామని వారు వాగ్దానం చేశారు.

రాజ్యసభ వాయిదా

న్యూఢిల్లీ, నవంబరు 15

రాజ్యసభ సమావేశం నేడు నిరవధికంగా వాయిదా పడింది.



ఈ నెల 12వ సందిగామ - జగ్గయ్యపేటలమధ్య జరిగిన ఆర్.టి.సి బస్సుప్రమాదంలో మరణించిన డ్రైవరుశ్రీ యం. వెంకటేశ్వరరావుభౌతిక కాయాన్ని పోస్టుమార్టంఅనంతరం విజయవాడ ప్రభుత్వ ఆస్పత్రి నుండి ఆర్. టి. సి. కాలనీకి ఊరేగింపుగా తీసుకొని వెళుతున్న దృశ్యం.

ఆర్.టి.సి. కార్మిక నాయకులు శ్రీ వెంకటేశ్వరరావు అంతిమయాత్ర: సంతాపసభ

విజయవాడ, నవంబరు 15

ఈ నెల 12 వ తేదీన జరిగిన ప్రమాదంలో మృతిచెందిన విజయవాడ ఆర్. టి సి డిపో ఎంప్లాయీస్ యూనియన్ కార్యదర్శి శ్రీ పెదగుడూరు వెంకటేశ్వరరావు(డ్రైవరు) భౌతికకాయాన్ని ఆరోజు సాయంత్రం వందలాది కార్మికులు పాల్గొంటూ తీసుకు వెళ్ళి దహనం చేశారు.

ప్రభుత్వ హాస్పిటల్‌లో పోస్టు మార్టమ్ అయిన తర్వాత అయన భౌతికకాయాన్ని అరుణ పతాకాలతో, లారీపై అలంకరించి పూలతో అలంకరించి ఊరేగించారు. ఆర్. టి సి. బస్టాండుకు రాగానే

ప్రసంగిస్తున్న ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు, వేదికపై వరుసగా ఎడమ నుండి శ్రీ యుతులు హావిలాల గోపాలకృష్ణయ్య, సి. దాస్, చేబ్రోలు హనుమయ్య, ఆర్. దశరథ రామిరెడ్డి, ఆర్. ప్రభాకరరావు, సి. నరసింగరావు, అనంత.

పెకింగ్‌లో భూకంపం

మావో సమాధి నిర్మాణానికి అంతరాయం

పెకింగ్, నవంబరు 16

మావో సమాధి నిర్మాణానికి నిన్నటేలాది కార్మికులు తీన్ అమీన్ స్క్వేర్ చేరుకొని ఒక గంటపాటు మమ్మరంగా నిర్మాణ కార్యక్రమం కొనసాగించిన అనంతరం పెద్ద భూకంపం వచ్చింది.

20 సెకండ్లపాటు భూమి కంపించడంతో యిళ్ళలోని ప్రజలంతా బజార్లలోకి వచ్చారు.

ఈ భూప్రకంపన కేంద్రం టాంగ్‌షాన్ పారిశ్రామిక పట్టణ సమీపంలో పున్నట్లు అధికార యంత్రంగా ప్రకటించబడింది.

గత జులైలో టాంగ్‌షాన్‌లో లక్షమంది ప్రాణాలను బలిగొన్న భూకంపం లేగి గత రాత్రి సంభవించిందని దీని ప్రభావం పెకింగ్‌లోనూ, ఉత్తర చైనాలోని విశాల ప్రాంతంలో తీవ్రంగా వుందని వెనువెంటనే చేయబడిన అధికార ప్రకటన తెలియచేస్తున్నది.

నష్టం వివరాలు మాత్రం ఏమీ ప్రకటించలేదు.

మావో సమాధి నిర్మాణానికి సంబంధించిన నిర్మాణ కార్యక్రమం ముందుగా ప్రకటించబడలేదు.

తీన్‌ఆమీన్ స్క్వేర్‌లో రెండు మీటర్ల ఎత్తు కర్రలో కంచె నిర్మించారు. ఆ ప్రాంతంలోని చెట్లను, విద్యుత్ స్తంభాలను గ్రేస్లలో పెకలించి వేశారు.

మృతవీరుల స్మారక చిహ్నం వెనుక స్క్వేర్ దక్షిణ చివరన "స్మారక మండపం" నిర్మిస్తారని ఆ తరువాత వాళ్ళుత్కిల్ల విలేకరులు తెలియపర్చింది.

మావో భార్య చియాంగ్‌చింగ్ వ్యతిరేకించినప్పటికి గత సెప్టెంబరు 9 న మరణించిన మావో భౌతికకాయాన్ని పరిరక్షిస్తామని అక్టోబరు 8 న చైనా ప్రకటించింది. కాని ఈ రోజు వరకు సమాధిని ఎక్కడ నిర్మిస్తారో తెలియలేదు.

వైద్యి చేయబడిన చియాంగ్‌చింగ్, మావో సుగ్గరులు అతివాదులు మావో భౌతికకాయాన్ని పరిరక్షించడాన్ని వ్యతిరేకించారని వాల్ పోస్టర్లు తెలియచేశాయి.

"దుష్టవతుష్టయాన్ని" అంతిమ్తూ నేడు మావో నిర్మాణ ప్రదేశంలో అధికార పోస్టర్లు వెలిశాయి.

సాహిత్య వారోత్సవంలో రు.1,11,826 ల అమ్మకం

రాష్ట్ర సమితి ఆదేశానుసారంగా నవంబరు 1 నుండి ప్రారంభించి 15 వ తేదీలో ముగించిన యీ కార్యక్రమంలో సమధికోత్సాహంతో వార్లొని సాహిత్యాన్ని వాడవాడలలో వివిధ రూపాలలో అమ్మి తమ కర్తవ్యాన్ని నిర్వహించిన జిల్లా, తాలూకా, పట్టణ, గ్రామ, వార్డు పార్టీ కమిటీలకు, పార్టీ సభ్యులకు అభినందనలు అర్పించుచున్నాం.

విజయవాడ పట్టణంలో 4.7.19 వార్డులు. విద్యార్థి ఫెడరేషన్ తరపున కామ్రేడ్ కె.సుబ్బరాజు, గుంటూరుజిల్లా కొల్లూరునుండి కామ్రేడ్ ఎస్.ఎ. యస్. నారాయణ, వరంగల్‌జిల్లా సిద్దిపేట తాలూకానుండి కామ్రేడ్ కంది మల్లారెడ్డి, తూ॥గోదావరిజిల్లా గొల్లప్రోలునుండి కామ్రేడ్ మొగలి సూర్యారావు, రాజమండ్రి పట్టణంలో కామ్రేడ్ ఆళపు పోలయ్యగార్లు చివరి రోజుల్లో కదిలి, ఉద్యమానికి తోడ్పడినందుకు అభినందనలు.

అమ్మకం వివరాలు

విజయవాడ బ్రాంచి	రు. 66,304-10
రాజమండ్రి సెంటరు	28,258-04
హైదరాబాద్ బ్రాంచి	5,652-77
తిరుపతి బ్రాంచి	6,052-12
వరంగల్ సెంటరు	2,908-65
అనంతపూర్ బ్రాంచి	2,650-40
మొత్తం —	1,11,826-08

ఇంకా అన్ని బ్రాంచీలు, సెంటర్లనుండి చదివి రిపోర్టులు, బిల్లులు రావలసి వున్నవి. అవి రాగానే, మొత్తం అమ్మకాలు చేసిన జిల్లా, తాలూకా, పట్టణ, గ్రామ, వ్యక్తుల వివరాలు త్వరలో ప్రకటించబడును.

అభివందనలతో,

విశాలాంధ్ర పబ్లిషింగ్‌హౌస్
విజయవాడ-4.

రెండేళ్లలో మొత్తం బస్సు రూట్లు జాతీయం

— ముఖ్యమంత్రి పునరుద్ఘాటన

హైదరాబాదు, నవంబరు 16

వచ్చే రెండుసంవత్సరాల్లో అన్నిజిల్లాల్లో అన్ని బస్సు రూట్లు జాతీయకరణ పూర్తి అవుతుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు ఇక్కడ గౌలిగూడ బస్ స్టాండ్‌లో నిన్న ఏర్పాటుచేసిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ తెలియచేశారు.

ఆంధ్రప్రదేశ్ ద్విదశ వార్షికోత్సవాల సందర్భంగా ఈ సభ ఏర్పాటు చేశారు.

నవభారత రాష్ట్ర రోడ్డురవాణా సంస్థ అధ్యక్షులు శ్రీ పి. నరసింగరావు అధ్యక్షత వహించారు.

రైల్వేలలో మాదిరిగానే రోడ్డు రవాణా సంస్థలవారు ప్రయాణీకుల సౌకర్యాల కల్పన, ఇబ్బందుల నివారణకు సూచనలు చేసే నిమిత్తం అధికారులతో డివిజనల్ స్థాయిలో సలహా సంఘాలు ఏర్పాటు చెయ్యాలని ముఖ్యమంత్రి సూచించారు.

ఆర్.టి.సి.కి వచ్చే లాభాల్లో ప్రతి రూపాయి, ప్రయాణీకుల సౌకర్యాలకు, సిబ్బంది సంక్షేమానికి ఖర్చు చేయబడుతుందని చెప్పారు. ఆర్. టి. సి. వికేంద్రీకరణ చెయ్యవలసిన అవసరం వుందని శ్రీ వెంగళరావు అన్నారు.

ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన మొదటి 17 సంవత్సరాల్లోకంటె గత 3 సంవత్సరాల్లోనే బస్సులసంఖ్య 11 శాతం పెరిగిందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి శ్రీ చేబ్రోలు హనుమయ్య చెప్పారు.

బదవ సంవత్సర ప్రణాళిక చివరకు సంస్థలో సిబ్బంది సంఖ్య 65 వేలకు పెరుగుతుందని, 28 లక్షల మంది ప్రయాణీకులను రోజుకు తీసుకువెళ్లే స్థితి ఏర్పడుతుందని అందుకు అనుగుణంగా సౌకర్యాలు కల్పించాలని శ్రీ హనుమయ్య వివరించారు.

ప్రయాణీకులకు రోడ్డు రవాణా సంస్థ నిర్భాంతి గృహాలు నిర్మించాలని శాసనసభ స్పీకర్ శ్రీ దేవాల దశరథరామిరెడ్డిఅన్నారు. ఈ సంస్థ సాధించిన ప్రగతిని అభినందిస్తూ అధికార భాషా కమిషన్ అధ్యక్షులు శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య ప్రసంగించారు. రోజుకు ఒక కొత్త బస్సు ప్రవేశపెడుతున్నట్లు సంస్థ అధ్యక్షులు శ్రీ నరసింగరాజు చెప్పారు. బస్సు స్థానాలలోపాటు దుకాణాల సముదాయానికి ప్రాధాన్యత ఇవ్వబడుతుందన్నారు.

కడపలో ప్రాంతీయవర్క్‌షాపు నిర్మాణం పూర్తి అయిందని, కరీంనగర్‌లో స్థలసేకరణ జరిగిందని చెప్పారు.

ఆర్. టి. సి. జనరల్ మేనేజర్ శ్రీఆర్. ప్రభాకరరావు స్వాగతం చెపుతూ రెండు నెల్రాబు ఉద్యమాల్లో రాష్ట్రాన్ని పైకి తీసుకు పరిరక్షణకు ఈసంస్థ సిబ్బంది నిర్వహించిన పాత్రను వివరించారు. ఈ సంస్థ డిప్యూటీ జనరల్ మేనేజర్ ఎం. వి. అనంతం వందన సమర్పణ చేశారు. ఆర్. టి. సి. ప్రధాన కార్యాలయంనుండి గౌలిగూడకు ఊరేగింపు జరిపారు.

రైలులో ఘరానా దొంగతనం

హైదరాబాదు, నవంబరు 16

రైలులో ప్రయాణంచేస్తున్న ప్రయాణీకులను మోసగించి రు. 10 వేలు అపహరించుకుపోయిన ఘటన ఒకటి నేడిక్కడ తెలియవచ్చింది.

ఈ నెల 8 వ తేదీన శ్రీమతి కమ్మ కృష్ణమూర్తి, కుమార్తె శ్రీలతలు ఒక చిన్న పాకెట్‌కలిని బ్యాంకులో గుంటూరు పాసింజర్ రైలు ఎక్కారు.

మెడికల్ విద్యార్థులు పోజు పెట్టిన ఇద్దరు యువకులుకూడా అదే రైలుపెట్టెలోకి ఎక్కారు.

ఆ సంధ్యాల చీకటిపడి రాత్రి 8 గంటలయింపే ఆ యువకులలో ఒకరు పెడుగు, నాందాడు అన్నం పొట్లాలు తెచ్చియిస్తానని చెప్పి తీసుకవచ్చి తల్లి, కూతురికి యిచ్చాడు. ఆ రెండు పొట్లాలలో అన్నం తిన్న వెంటనే తల తిరిగినట్లుగా అయి కొంచెం సేపటికి వారిద్దరూ స్పృహ కోల్పోయారు.

వారికి స్పృహ తప్పిన వెంటనే ఇద్దరు యువకులు కలసి రు. 10 వేలు విలువచేసే నగలు, బట్టలుపున్న పెట్టెలను తీసుకొని పారిపోయారు.

మరుసటిరోజు ఉదయం రైలు గుంటూరు చేరిన రూపతగాని వారిద్దరికి స్పృహలేదు. ఈ విషయాన్ని వారు వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు.

డి. ఎం. కె. నిషేధానికి డిమాండ్

మద్రాసు, నవంబరు 16

డి. ఎం. కె. యింకా దేశ వ్యతిరేక కార్యకలాపాలను నిర్వహిస్తున్నట్లయితే ఆ పార్టీని నిషేధించాలని మొన్న ఇక్కడజరిగిన తమిళనాడు కాంగ్రెసు కమిటీ సమావేశంలో అనేక మంది వక్తలు డిమాండు చేశారు.

44 వ రాజ్యాంగ సవరణ బిల్లును అత్యంత ఉత్సాహంతో ఆహ్వానిస్తూ శ్రీ తంబియ్ రామమూర్తి ఒక ప్రతిపాదన చేశారు.

ఈ బిల్లులో ప్రత్యేకించి దేశ వ్యతిరేక కార్యకలాపాల అంశం ఇతర రాష్ట్రాలంటే తమిళనాడుకు చాలా బాగా సరిపోతుందని ఆయన అన్నాడు.

డి. ఎం. కె. పార్టీ ప్రభుత్వం నుండి తొలగించినతర్వాత దేశవ్యతిరేకకార్యకలాపాలను ఉధృతం చేసిందని శ్రీరామమూర్తి పేర్కొన్నారు.

దేశ సమగ్రతకు, సమైక్యతకు ప్రయోజనాలదృష్ట్యా అవసరమనుకుంటే కేంద్ర ప్రభుత్వం డి. ఎం. కె. ను నిషేధించాలని ఆయన కోరాడు.

ఇటీవల డి. ఎం.కె. నాయకుల వ్రాతలు మాటలు జాతీయ వ్యతిరేకంగా వున్నాయని, అది అలాగే కొనసాగినట్లయితే అల్లరల్లోంచి అవుతుందని ఆయన అన్నాడు.

ప్రతిపాదనను శ్రీ టి. తంగర్వియాన్ సమర్థిస్తూ, రాజ్యాంగసవరణలు దేశంలో జరిగే జాతి వ్యతిరేక శక్తులను సులభంగా గుర్తించేందుకు సహాయపడుతుందని చెప్పారు.

జాతీయ సమైక్యత సమగ్రత మొదలు డి. ఎం. కె. ఇంకా పరిమితులు కలిగి వుందని కేంద్ర మాజీమంత్రి శ్రీ ఎ. వి. అలాగేశన్ అన్నారు.

సహకార సంస్థలో ప్రతి రెండేండ్లకు నూతన ఆఫీసు బేరర్లు: శ్రీ జగ్‌జీవన్‌రామ్ సూచన

సూర్యాపేట, నవంబర్ 16

ప్రతి రెండు సంవత్సరాలకు సహకార సంస్థల ఆఫీసు బేరర్లను నూతనంగా ఎన్నుకోవాలని కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ సూచించారు.

రెండు సంవత్సరాల అనంతరం సహకార సంస్థల ఆఫీసు బేరర్ల నిర్బంధ పదవీ విరమణ చేసే విధానం అనేక రాష్ట్రాల్లో వాడుకలో వుందని, నిన్న ఇక్కడ సహకార వారోత్సవాలను ప్రారంభోత్సవం చేస్తూ శ్రీ జగ్‌జీవన్‌రామ్ తెలిపారు. అయితే మహారాష్ట్రలో దానికి పూర్తి వ్యతిరేకంగా వుందన్నారు. బలహీనవర్గాలవారు సహకార సంస్థల ద్వారా పరస్పరం సహాయం చేసుకోవాలని, ఆ విధంగా పున్నట్లయితే గరిష్ట స్థాయిలో ఉపయోగంవుందని ఆయన చెప్పారు.

సహకారవారోత్సవాన్నిసహకారసంస్థల్లో పున్న లోపాలను సరిదిద్ద కొనేందుకు ఉపయోగించుకోవాలని, ఆదరంగా సాంఘిక ఆర్థిక మార్పులకు దోహదపడాలని మంత్రి చెప్పారు.

దేశంలో వివిధ ప్రదేశాల్లో 23వ జాతీయ స్థాయి సహకార వారోత్సవాలు జరిగాయి.

భోపాల్‌లో

ప్రజలను పేదరికంనుండి, దోపిడీనుండి తప్పించేందుకు చెరుకుబడిన, అభివృద్ధి చెందుతున్న ప్రాంతాలకు సహకార సంస్థలు తమ కార్యకలాపాలనువిస్తరించాలని కేంద్ర హోంశాఖ స్టేట్ మంత్రి శ్రీ ఓం మెహతా నిన్న ఇక్కడ చెప్పారు.

ఇక్కడ సహకార సంస్థ ప్రదర్శనను అయన ప్రారంభోత్సవం చేస్తూ జవహర్‌లాల్ నెహ్రూ కన్న కలలు పూర్తి చెయ్యాలన్నారు. దేశంలో సహకార ఉద్యమం స్వేచ్ఛయుతమైంది కాదు. దాని అవసరం వుంది అన్న నెహ్రూ మాటలను శ్రీ మెహతా తన సందర్భంగా పుటంకించారు.

కోహీమా లో

నాగాలాండ్‌లో బహిరంగ సభల ద్వారాను, వివిధ కార్యక్రమాల ద్వారా 23 జాతీయ స్థాయి సహకార వారోత్సవాలు జరిగాయి.

నిన్న ఇక్కడ రాష్ట్ర సహకార సంస్థ రిజిస్ట్రారు శ్రీ ఎన్. జి. లాబూ సహకార పతాకాన్ని ఆవిష్కరించారు.

బీహార్ లో

బీహార్‌లో సహకార వారోత్సవాలు వివిధ ప్రదేశాల్లోజరిగాయి. పాట్నాలో రాష్ట్రముఖ్యమంత్రి డా. జగన్నాథమిశ్రా ఈ వారోత్సవాలను ప్రారంభించారు.

సాంఘిక ఆర్థిక మార్పులకు సహకార సంస్థలు పరికరాల్లాగా పని చెయ్యాలని అన్నారు.

వ్రస్తుత రబీసంట సీజన్‌లో గ్రామీణ ప్రజలు రు. 20 కోట్ల రుణాలను మంజూరు చెయ్యాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిపారు.

పశ్చిమ బెంగాల్ సహకారశాఖ మంత్రి డాక్టర్ జైనల్ అబిదిన్ సహకార వారోత్సవాలను ప్రారంభిస్తూ అన్ని వర్గాల ప్రజలు సహకార ఉద్యమం జయప్రదం కావడానికి తోడ్పడాలని అన్నారు.

పోలీసు అకాడమీ ప్రదర్శనలో రాష్ట్రపతి వందన స్వీకారం

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాదు, నవంబరు 16

ఈ నెల 29 న సర్దార్ వల్లభాయిపటేల్ జాతీయ పోలీసు అకాడమీ బి. పి. యస్. ప్రొబేషనర్లు 28 వ బ్యాచ్ శిక్షణ కోర్సు ముగింపు సందర్భంగా నిర్వహించే ప్రదర్శనలో రాష్ట్రపతి శ్రీ నీలంసంజీవ్ అలీ అహ్మద్ వందనం స్వీకరిస్తారు.

ఈ అకాడమీ ఏర్పడిన 28 సంవత్సరాలలో రాష్ట్రపతి పై ప్రదర్శనలో వందనం స్వీకరించడం యిదే ప్రథమం.

అకాడమీ నుండి బయటికి వెళుతున్న 77 మంది ప్రొబేషనర్లలో శేఖరం చెందిన ఒక మహిళ తమారి జడూహావన్, 4గురు అస్సాంలు, ఇద్దరు భూటాన్ లు, ఒక నేపాలీ వున్నారు.

28 వ అకాడమీ వార్షోత్సవం ఈ నెల 18 నుండి ప్రారంభమై పై ప్రదర్శనలో అంతమవుతుందని అకాడమీ డైరెక్టర్ శ్రీ యస్. యం. దయాన్ నిన్న పత్రికల వారికి తెలిపారు.

పోలీసు శిక్షణపై గోరే కమిటీ సిఫార్సుల మేరకుగానూ, ప్రస్తుత సామాజిక నిర్బంధాలను, మారుతున్న ధోరణులను దృష్టిలో వుంచుకుని ప్రొబేషనర్లకు సంబంధించిన మొత్తం శిక్షణా కోర్సును పునర్వ్యవస్థీకరించడం జరిగిందని ఆయన అన్నారు.

వచ్చే నెలలో "పోలీసు శాఖలో మానవ వనరుల గరిష్ట వినియోగం" అన్న అంశంపై 6 రోజుల జాతీయ సదస్సు జరుగుతుంది. అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్‌కాలేజ సహకారంతో జరిగే ఈ సదస్సును కేంద్ర హోం శాఖ కార్యదర్శి శ్రీ యస్. యస్. ఖురానా డిసెంబర్ 18 న ప్రారంభిస్తారని ఆయన తెలిపారు.

మరుసటి రోజున కేంద్ర హోం మంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి ప్రసంగం చేస్తారు.

నీటి అవిరి అదుపు

ఇందిరా సరస్సులో ప్రయోగం

పూనా, నవంబరు 16

రిజర్వాయర్లలో నీటి అవిరిని అదుపు చేసేందుకు దేశంలో ప్రప్రథమంగా ప్రయోగం చేయబడుతున్నది. కొడే సమీపంలోని ఇందిరా సరస్సులో జవహర్‌లాల్ జన్మదినం రోజున ఈ ప్రయోగం ప్రారంభించబడింది.

వాతావరణ పరిస్థితి ప్రయోగశాలకు చెందిన శాస్త్రవేత్తలు జరిపే ప్రయోగంద్వారా అవిరినుండి 30 శాతం నీరును పొదుపు చేయవచ్చునని భావించబడుతున్నది.

ఈ కార్యక్రమంలో నీటిపై ఏర్పడే అణుపొర రసాయనాన్ని పోలిన పల్లుతాలు. మహారాష్ట్రలోని అహ్మద్‌నగర్, బారంగాబాదు, మంత్రపూర్ జిల్లాలోని నాలుగు చెరువులకు మరియు ఈ ప్రయోగం విస్తరింపజేస్తారు.

కమ్యూనిస్ట్ పెపరేషన్ ప్రాంతీయపంచాయితీ కేంద్రాన్ని చిరాగ్‌అలీలేన్ (హైదరాబాదు) ముఖ్యమంత్రి ప్రారంభించిన దృశ్యం. ఇందులో మంత్రులు పాగి సూర్యనారాయణరాజు, శ్రీ బత్తిన సుబ్బారావు, శ్రీ పి. సత్యారెడ్డి పెపరేషన్ వర్క్స్. ఆర్.ఎస్.డి శ్రీ ఎస్. ఎ. జనార్దనపుపుడు మరియు చూడవచ్చు.

పంటల తెగుళ్ళ గుర్తింపుకై రెండేళ్ళలో ఉపగ్రహప్రయోగం

శ్రీహరికోట రాకెట్ ప్రయోగ కేంద్ర అధికారి వెల్లడి

[విశాలాంధ్ర విలేకరి]

నెల్లూరు, నవంబర్ 16

పంటలకువచ్చే తెగుళ్ళను, సహజ వనరులను గుర్తించేందుకుగాను 1978 లో భారతదేశం మరో ఉపగ్రహాన్ని ప్రయోగించనున్నదని శ్రీహరికోట రాకెట్ ప్రయోగ కేంద్ర ప్రాజెక్టు ఆఫీసర్ డాక్టర్ వై. జి. రావు తెలియచేశారు.

విజ్ఞాన, సాంకేతికశాస్త్రరంగాలలోను, అణుశక్తి అధ్యయనంలోను ఇటీవల అనేక విజయాలను సాధించడం జరిగిందన్నారు. అర్యభట్ట ప్రయోగంలో భారతదేశం అంతర్జాతీయ స్థాయి సందర్శనన్నదన్నారు.

"శాంతియుత ప్రయోజనాలకు అణుశక్తి వినియోగం"అన్న అంశంపై నెల్లూరు లైబ్రరీ అసోసియేషన్ నెహ్రూ జన్మదినోత్సవసందర్భంగా ఏర్పాటుచేసినసెమినార్‌కు డాక్టర్ రావు ప్రారంభోత్సవం చేశారు.

ఈ సభకు మాచేనుమంత్రి శ్రీ ఆనం సంజీవరెడ్డి అధ్యక్షత వహించారు. గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు శ్రీ నాగిరెడ్డి హరిశ్చంద్రరెడ్డి అతిథులకు స్వాగతం చెబుతూ జాతీయ గ్రంథాలయ ఉత్సవాలలో భాగంగా నెల్లూరు జిల్లా గ్రంథాలయ సంస్థ రజతోత్సవాలను జరుపుకొంటున్నదన్నారు.

గ్రాంథికాభ అణుశక్తి పరిశోధనసంస్థకు చెందిన డా॥ అన్వర్ హుదా ఎగ్జిబిషన్‌ను వివిధఅంశాలను వివరించారు. ఇటీవలకాలంలో అణుశక్తి పరిశోధన రంగంలో సాధించిన విజయాలను చూసేందుకు ఎగ్జిబిషన్‌ను చూడవలసిందిగా ప్రజలను ఆయన విజ్ఞప్తి చేశారు.

అనంతపురం పోస్టు గ్రాడ్యుయేట్ సెంటర్‌కు చెందిన డాక్టర్ క్రిష్ణోజీరావు మాట్లాడుతూ జాతీయ పరిశోధన సంస్థలలో సాధించిన ఫలితాలు దేశంలో వ్యవసాయం, పరిశ్రమల అభివృద్ధిపై కలుగచేసిన ప్రభావాన్ని వివరించారు. సభలో

ప్రధాన న్యాయవాది శ్రీ వి. వి. రమణారెడ్డి తమ ప్రసంగంలో రాజ్యాంగ సవరణల పరిధిని వివరిస్తూ దేశ విజయం ఆత్మ సాధనకు తగినవరణలు రూపొందగలవన్నారు. దేశ సర్వతోముఖాభివృద్ధి సాధనకు సమతాహారాగా యీసవరణలుపుంజుగల వన్నారు.

ఈ సందర్భంగానే ఏర్పాటుచేసిన పుస్తకప్రదర్శనను హుడా గవర్నర్ డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి ప్రారంభిస్తూ దేశంలో విద్యా శాస్త్ర అభివృద్ధిని చూచినట్లయితే జవహర్‌లాల్ నెహ్రూ చేసిన కృషికి నివాళి అర్పించారు.

జిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ యస్. సి. ద్వివేది ఈ కార్యక్రమాలలో అతిథిగా పాల్గొన్నారు. గ్రంథాలయసంస్థ కార్యదర్శి శ్రీ ఎ. రామిరెడ్డి వందన సమర్పణ చేశారు.

శ్రీ రాంపం పురుషోత్తమరెడ్డి సభకు అధ్యక్షత వహించగా శ్రీయుతులు బండి రమణారెడ్డి, పుట్ట బలరామిరెడ్డిలు ప్రసంగించారు. పాఠశాలవాలకు శ్రీ హరిశ్చంద్ర రెడ్డి మిఠాయిలను పంచిపెట్టారు.

సేవాదళం అధికార్ల శిక్షణా శిబిరం ప్రారంభం

హైదరాబాద్, నవంబర్ 16

నవిరోజులపాటు జరిగే సేవాదళ అధికార్ల శిక్షణా శిబిరాన్ని రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ తాడేపల్లి మునలయ్య గత శుక్రవారం ప్రారంభించారు. అన్ని జిల్లాలనుండి 65 మంది అధికార్లు ఇందులో పాల్గొన్నారు.

నిస్వార్థసేవ, క్రమశిక్షణ మొదలైన సేవాదళ కార్యక్రమంలో ప్రాథమిక సూత్రాలలో వాటిని సేవాదళ అధికార్లు అమలు చేస్తూ ప్రజలకు సేవ చెయ్యాలని శ్రీ మునలయ్య కోరారు.

శిక్షణ ముగిసిన అనంతరం ఈ అధికార్లు వారివారి ప్రదేశాలకు వెళ్ళి సేవాదళసభ్యులకు సహాయపడతారు.

పోలీసు అకాడమీ ప్రదర్శనలో రాష్ట్రపతి వందన స్వీకారం

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాదు, నవంబరు 16

ఈ నెల 29 న సర్దార్ వల్లభాయిపటేల్ జాతీయ పోలీసు అకాడమీ బి. పి. యస్. ప్రొబేషనర్లు 28 వ బ్యాచ్ శిక్షణ కోర్సు ముగింపు సందర్భంగా నిర్వహించే ప్రదర్శనలో రాష్ట్రపతి శ్రీ నీలంసంజీవ్ అలీ అహ్మద్ వందనం స్వీకరిస్తారు.

ఈ అకాడమీ ఏర్పడిన 28 సంవత్సరాలలో రాష్ట్రపతి పై ప్రదర్శనలో వందనం స్వీకరించడం యిదే ప్రథమం.

అకాడమీ నుండి బయటికి వెళుతున్న 77 మంది ప్రొబేషనర్లలో శేఖరం చెందిన ఒక మహిళ తమారి జడూహావన్, 4గురు అస్సాంలు, ఇద్దరు భూటాన్ లు, ఒక నేపాలీ వున్నారు.

28 వ అకాడమీ వార్షోత్సవం ఈ నెల 18 నుండి ప్రారంభమై పై ప్రదర్శనలో అంతమవుతుందని అకాడమీ డైరెక్టర్ శ్రీ యస్. యం. దయాన్ నిన్న పత్రికల వారికి తెలిపారు.

పోలీసు శిక్షణపై గోరే కమిటీ సిఫార్సుల మేరకుగానూ, ప్రస్తుత సామాజిక నిర్బంధాలను, మారుతున్న ధోరణులను దృష్టిలో వుంచుకుని ప్రొబేషనర్లకు సంబంధించిన మొత్తం శిక్షణా కోర్సును పునర్వ్యవస్థీకరించడం జరిగిందని ఆయన అన్నారు.

వచ్చే నెలలో "పోలీసు శాఖలో మానవ వనరుల గరిష్ట వినియోగం" అన్న అంశంపై 6 రోజుల జాతీయ సదస్సు జరుగుతుంది. అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్‌కాలేజ సహకారంతో జరిగే ఈ సదస్సును కేంద్ర హోం శాఖ కార్యదర్శి శ్రీ యస్. యస్. ఖురానా డిసెంబర్ 18 న ప్రారంభిస్తారని ఆయన తెలిపారు.

మరుసటి రోజున కేంద్ర హోం మంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి ప్రసంగం చేస్తారు.

శ్రీ శ్రీ కృష్ణ

[1వ పేజీ తరువాయి]

దళప్రజాతంత్ర వ్యతిరేకశక్తుల ఎత్తుగడలను వ్యతిరేకంగా, అభివృద్ధికాముక కాంగ్రెస్ వాదులు, ప్రజాతంత్రశక్తులు, కమ్యూనిస్టు పార్టీ జోక్యంకావాలని శ్రీ శ్రీకృష్ణ విజ్ఞప్తి చేశారు.

కాంగ్రెస్ సభ్యులు శ్రీ ఎ.మదన్‌మోహన్ ప్రసంగిస్తూ ఈ రాజ్యాంగ సవరణలు ప్రజల అభిమతాన్ని ప్రతిబింబిస్తాయని సమర్థించారు.

శ్రీ పడిపూడి ప్రభాకరరావు (కాం) సవరణలను సమర్థించారు.

సెక్యులరిజాన్ని ఆదర్శంగా తీసుకున్న వప్పటికి ప్రభుత్వం మతతత్వ సంస్థలను నిషేధించలేదని రివిజిస్ట్ పార్టీ సభ్యురాలు శ్రీమతి జె.తేశ్వరీబాయి చెప్పారు.

శ్రీ నాగిరెడ్డి ఉపన్యసిస్తూ, ప్రభుత్వం తీసుకుదల్చిన రాజ్యాంగ సవరణలు నిజ్ఞ వాక్యకమైనవిగా వర్ణించారు. ప్రధాని శ్రీమతి గాంధీని యిందిరై లభినందించారు.

ఎ. పి. పి. డి. నాయకులు శ్రీ చీకటి పరశురామనాయుడు ప్రసంగిస్తూ, పార్లమెంటుఅధికారాలు హద్దులుండాలనిచెప్పారు.

ప్రాథమిక హక్కులను మార్చడానికి వీలులేదని "స్థైర్యం"గా బ్రతికే అస్తిహక్కు వుందాని తెలియచేశారు. ఎన్నికలను త్వరగా నిర్వహించాలని కోరారు.

కాంగ్రెస్ సభ్యులు శ్రీ ఎ. కోటయ్య సవరణలను బలపరుస్తూ ప్రసంగించారు.

శ్రీ దామోదరరావు మాట్లాడుతూ జాతి వ్యతిరేక కార్యకలాపాలను నిర్వహించడం దుస్థితి ప్రజలహక్కులను దెబ్బతగిలే అవకాశం ఏర్పడిందని వ్యక్తంచేశారు. ఎన్నికలను త్వరగా నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు.

శ్రీ అనంత వెంకటరెడ్డి (కాం): సవరణలు బలహీన వర్గాల అభివృద్ధికి దోహదపడగలవన్నారు. వీటికి రెఫరెండం పెట్టడం సాధ్యంకాని విషయమని తెలిపారు.

శ్రీ జనార్దనరెడ్డి సవరణలను వ్యతిరేకించారు.

కమ్యూనిస్టు సభ్యులు శ్రీ పుచ్చలపాటి నాగిరెడ్డి బూర్జువాయి వాస్తవాన్ని పట్టిస్తూ ఆయనలు ఎన్నికలు మేధావులే తయారుచేసి వుంటారన్నారు. ప్రసంగంలో, దేశంలో ఎన్నో మార్పులు వచ్చాయి. అందుకు అనుగుణంగా రాజ్యాంగాన్ని మార్చడానికి వీలులేదనడం హాస్యాస్పదమని అన్నారు.

కోర్టుల తీర్పులు సంపన్న వర్గాలకు అనుకూలంగా వుంటున్నాయి. ప్రాథమిక హక్కులకు సమాజంలో ధనిక వర్గాలు అభివృద్ధి కార్యక్రమాలకు అవరోధం కల్గిస్తున్నాయి.

కోర్టుల తీర్పులకు తగినట్లుగా ముల్కీ నిబంధనల తీర్పు ప్రస్తావించారు.

ప్రభుత్వానికి వైర్యం వుంటే అన్ని హక్కులను రద్దుచెయ్యాలని శ్రీ నాగిరెడ్డి కోరారు. అలాగే స్థూలంగా ఆలోచిస్తే రాజ్యాంగాన్ని ఇంకా విస్తృతంచెయ్యి వుంచవన్నారు.

విస్తృతమైన ప్రజాప్రాతినిధ్యం పార్లమెంటులో వున్నందున సవరణలకు రాజ్యాంగ పరమైన ఏర్పాటు అవసరమని శ్రీ నాగిరెడ్డి చెప్పారు.

కాబట్టి ఈ సవరణలను 1971లోనే తీసుకురావాల్సిందన్నారు. వాటిని యింతవరకు కాంగ్రెసువారే వాయిదా వేసిందన్నారు.

శ్రీ నాగిరెడ్డి ప్రసంగానంతరం సభ సాయంత్రానికి వాయిదా పడింది.

కొత్తిమీరతప్పినవిమానప్రమాదం

హ్యూస్టన్, నవంబరు 15

మెక్సికో దక్షిణప్రాంతంలోనివేమూరు పట్టణానికి సమీపంలో కొండలో విమాన ప్రమాదం తప్పింది. విమానం దిగుతున్న సందర్భంగా రన్‌వే ప్రక్కనఉన్న ఇనుపుల పట్టుకుపోకుండా వారిని యాలుతగిలాలు

శాసనసభ సంతాపం

రాష్ట్ర మంత్రివర్గ సభ్యులు శ్రీ వెంకట్రామరెడ్డి, మాజీ మంత్రి శ్రీ శివరామ

[మిగతా శివ కాలంలో]

వెంకట్రామరెడ్డి, విశ్వనాథ ప్రభృతుల మృతికి సంతాపం

శాసన మండలిలో

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాదు, నవంబరు 16

మంత్రి, శాసన మండలి సభ్యులు వెంకట్రామరెడ్డి, అష్టావధాని, మాజీ శాసనమండలి సభ్యులు విశ్వనాథ సత్యనారాయణ, మాజీ మంత్రి శివరామప్రసాద్, మాజీ సభ్యులు మాల కొండారెడ్డి మృతికి నేడు శాసన మండలి ప్రగాఢ సంతాపాన్నిప్రకటిస్తూ శ్రద్ధాంజలి ఘటించింది.

ఈ తీర్మానాలను సభా నాయకులు శ్రీ కృష్ణమూర్తి నాయుడు ప్రతిపాదించారు.

విశ్వనాథ సత్యనారాయణకు శ్రద్ధాంజలి ఘటిస్తూ పలువురు సభ్యులు చేసిన కవితాత్మకమైన ప్రసంగాలు నేటి శాసనమండలిలో ఒక విశేషం.

అధునాతన పోతన శ్రీ వానమామలై వరదాచార్యులు తమ శ

రేడియో

గురువారం నవంబరు 18
శక 1898 కార్తీక 27

హైదరాబాదు-ఎ

ప్రసారము I

6.00 వందేమాతరం, సుప్రభాతం, 6.10 భక్తి రంజని; 6.45 వార్తలు సమీక్ష; 7.15 సి. తన్యతరంగ; 7.30 చిత్రసీమ; 8.00 ఇష్టమైన సంగీతం; 8.00 జాతీయ సమైక్యత, ప్రసార సమాప్తి.

ప్రసారము II

11.45 ఉన్నత పాఠశాలలు; 12.05 ప్రాథమిక పాఠశాలలు; 12.20 హిందీ పాఠం; 1.00 చిత్రమాల; 1.30 గ్రామీణుల 2.10 ఉన్నత పాఠశాలలు; 2.30 ప్రసార సమాప్తి.

ప్రసారము III

5.30 సంస్కృత పరిచయం; 5.45 సంగీత సుధ - జి. ఎస్. బాలసుబ్రహ్మణ్యం గానం; 7.45 రేపటి పరిచయం; 8.00 నాటికి కలలుకన్న పథం చేరం - నాటిక రచన: టి. లలిత. జి. కె. మేనన్; 8.15 సంగీత సుధ - ఎం. ఎస్. బాలసుబ్రహ్మణ్యం గానం; 8.45 జానపద లహరి; 9.30 శ్రీకృష్ణ కరోకరం - బాలకం, రమ, సుబ్రహ్మణ్య; తె. చిరంజీవి; 10.30 వాతావరణ సూచన,ప్రసార సమాప్తి.

విజయవాడ

ప్రసారము I

6.00 వందేమాతరం, సుప్రభాతం, ప్రసార వివరాలు, చేతి భక్తిగీతం; 6.15 భక్తిరంజని; 6.50 పొలం పనులు, 7.15 సి తన్యతరంగ; 7.30 సంగీత శిక్షణ (రాగ తత్త్వం); 7.45 బర్మా స్కూల్ నేలు - పద్మ; రాగ సంధ్యరాగ; 8.30 సుమధుర గీతాలు వెంకటేశ్వర్లు, మాధురీదేవి హైదరాబాద్ సమన్వయం యువరంగ; 9.00 ప్రసార సమాప్తి.

ప్రసారము II

11.45 ఉన్నత పాఠశాలలు; 12.05 మామిడిపూడి వెంకటరత్నం మాధవపెద్ది సత్యం - నాదస్వరం యుగళగీతం; 12.40 హార్మోనియం కార్యక్రమం; 1.00 చిత్రగీతం గానం; 2.10 ఉన్నత పాఠశాలలు; 2.30 ప్రసార సమాప్తి.

ప్రసారము III

5.30 సంస్కృత పరిచయం; 5.45 జయశ్రీలు బృందం - గానం; 6.30 యువవాణి; 8.15 పద్య పఠనం; 8.30 పాట్నా బాణీ; 8.50 లాల్గుడి జయరామన్ వయలిన్ కచేరి; 9.15 ప్రశంసించదగిన పాటలు; 9.50 గాయకుడు (వైణికుడు) కుమార్; 10.30 ప్రసార సమాప్తి.

పరోక్షపట్టణం

ప్రసారము I

6.00 వందేమాతరం, సుప్రభాతం 6.05 భక్తిరంజని, 7.15 అలనాటి పాటల భక్తిగీతాలు; 8.00 ప్రార్థన ప్రసారాలు, సినిమా పాటలు.

ప్రసారము II

12.05 మధుసూదన్, 1.05 సుంకా జగన్నాథ శర్మ - వీణపై. (I, II ప్రసారాలలో మిగతా కార్యక్రమాలు విజయవాడ పలె)

ప్రసారము III

5.45 ఎమ్. ఎస్. గోపాలకృష్ణన్ - మృదంగం; కార్యగొర్డి, 6.00 ఉపన్యాసాలు 8.00 నాటిక; 8.30 స్వరమాలిక; 9.30 శ్రీకృష్ణ కరోకరం - నాటకం; 10.30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

(మిగతా కార్యక్రమాలు హైదరాబాదు పలె)

కడప

ప్రసారము I

6.00 వందేమాతరం, సుప్రభాతం; 6.05 భక్తిరంజని; 6.35 పాడి పంటలు; 7.00 సంగీత శిక్షణ (రాగ తత్త్వం); 7.45 బర్మా స్కూల్ నేలు - పద్మ; రాగ సంధ్యరాగ; 8.30 సుమధుర గీతాలు వెంకటేశ్వర్లు, మాధురీదేవి హైదరాబాద్ సమన్వయం యువరంగ; 9.00 ప్రసార సమాప్తి.

ప్రసారము II

11.45 ఉన్నత పాఠశాలలు; 12.05 మామిడిపూడి వెంకటరత్నం మాధవపెద్ది సత్యం - నాదస్వరం యుగళగీతం; 12.40 హార్మోనియం కార్యక్రమం; 1.00 చిత్రగీతం గానం; 2.10 ఉన్నత పాఠశాలలు; 2.30 ప్రసార సమాప్తి.

ప్రసారము III

5.30 సంస్కృత పరిచయం; 5.45 జయశ్రీలు బృందం - గానం; 6.30 యువవాణి; 8.15 పద్య పఠనం; 8.30 పాట్నా బాణీ; 8.50 లాల్గుడి జయరామన్ వయలిన్ కచేరి; 9.15 ప్రశంసించదగిన పాటలు; 9.50 గాయకుడు (వైణికుడు) కుమార్; 10.30 ప్రసార సమాప్తి.

పరోక్షపట్టణం

ప్రసారము I

6.00 వందేమాతరం, సుప్రభాతం 6.05 భక్తిరంజని, 7.15 అలనాటి పాటల భక్తిగీతాలు; 8.00 ప్రార్థన ప్రసారాలు, సినిమా పాటలు.

ప్రసారము II

12.05 మధుసూదన్, 1.05 సుంకా జగన్నాథ శర్మ - వీణపై.

(I, II ప్రసారాలలో మిగతా కార్యక్రమాలు విజయవాడ పలె)

ప్రసారము III

5.45 ఎమ్. ఎస్. గోపాలకృష్ణన్ - మృదంగం; కార్యగొర్డి, 6.00 ఉపన్యాసాలు 8.00 నాటిక; 8.30 స్వరమాలిక; 9.30 శ్రీకృష్ణ కరోకరం - నాటకం; 10.30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

(మిగతా కార్యక్రమాలు హైదరాబాదు పలె)

మార్కెట్ ధరలు

విజయవాడ, నవంబరు 16

విజయవాడ అగ్రికల్చరల్ మార్కెటింగ్ సొసైటీ నేడు అందించిన 15-11-76 నాటి మార్కెట్ ధరలు (కిలోగ్రాములకు పంచి అమ్మినవి, పట్టణాల మధ్యలో)

ధాన్యం

	పసుపాని	బంగారు
విజయవాడ	106-67	90-00

బియ్యం

విజయవాడ	180-00	170-00

అపరాలు

	కందులు-మిసుములు	
విజయవాడ	180-00	237-00
కొత్తపేట	—	—
గుంటూరు	—	—

	పెసలు	శనగలు
విజయవాడ	146-00	135-00
నాగపట్టి	—	—
గుంటూరు	—	—

వేరుశనగ

	పప్పు	నూనె
విజయవాడ	—	700-00
నంద్యాల	312-00	670-00

బెల్లం

	1వ రకం	2వ రకం
అనకాపల్లి	—	—
రాజమండ్రి	171-00	144-00

ధనియాలు

	కాయలు	పుడులు
గుంటూరు	420-00	369-00
రాజమండ్రి	350-00	327-00

మిర్చి

	1వ రకం	2వ రకం
గుంటూరు	—	—

ప్రత్తి

	పారం	లిస్టు
కోస	—	—
పొలాక్రా	—	—

చింతపండు

	1వ రకం	2వ రకం
విజయవాడ	—	—

కొబ్బరికాయలు

(1000) కొత్తవి పాతవి

విజయవాడ	850-00	950-00
పాలకొల్లు	650-00	8 0-00

బంగారం-వెండి

బంగారం స్టాండర్డ్ 10 గ్రాములు	561-00
వెండి స్పాట్ (కిలో)	1244-00



మాస్కో మెట్రోలో ఆటోమాటిక్ సౌకర్యం

మాస్కో, నవంబర్ 16

క్రిక్కిరిసిన ప్రయాణీకులతో మంగళవారం మధ్యలో ప్రయాణించే మాస్కో మెట్రో రైలు దానంతట అదే గమ్యం చేరుకోగలిగింది.

దానంతట అదే ఆటోమాటిక్‌గా ఆగి పోయే మెట్రో రైలు ప్రయాణీకులను ఎక్కించుకుని తిరిగి ప్రయాణాన్ని సాగిస్తుంది. రైలును నడిపేందుకు ఒక వ్యక్తి ఉంటూ ఎప్పుడూ వుండరు.

ముందు, వెనుక వస్తున్న రైళ్ళు వేగాలు అనుగుణంగా యీ రైలు తన వేగాన్ని సర్దుబాటు చేసుకుంటుంది. మెట్రోలో ప్రయాణం చేసేందుకు నామమాత్రంగా బస్సు కూపన్లు కొనాలి. సరి కొంత మంది ఉచితంగానే ప్రయాణం చేస్తారు.

రష్యా సమయాల్లో మాస్కో మెట్రో రైలు 70 లక్షల మంది ప్రయాణీకులను తమ గమ్యానికి చేరుస్తాయి. అందేం థిర్డ్ జనరేషన్ ఒకటిన్నర కోట్లమంది యీ రైళ్ళలోనే ప్రయాణం చేస్తారు.

పూర్తిగా ఆటోమేటిక్ పద్ధతిలో నడిచే యీ రకం మెట్రో రైళ్ళను త్వరలోనే మరికొన్ని చోట్లలో ప్రవేశపెడతారు. సంవత్సరానికి ఈ రైలు దాదాపు 20 కోట్ల ప్రయాణీకులను చేరవేస్తుందని ఇక్కడి సమీపంచేసిన పత్రికా ప్రకటనలో తెలియచేశారు.

లండన్, పారిస్, టోక్యో మెట్రోలలో ప్రయాణంచేసే వారికన్నా యీ సంఖ్య చాల ఎక్కువ. మాస్కో మెట్రో భవిష్యత్తు అభివృద్ధికి సంబంధించిన వివరాలను పత్రికా ప్రకటనలో తెలియచేశారు.

మాస్కోనగర పరిధిలో సర్వీసులలో ప్రయాణంచేసే వారిలో 38 శాతం మంది మెట్రోలలోనే తిరుగుతారు. సర్క్యులర్ మార్గంలో ప్రయాణంచేసే రైలుతో కలుపుకుని రోజుకి 7000 సర్వీసులు నిర్వహించడ జరుగుతున్నాయి.

ఒక రైలు పోయేందుకు, మరో రైలు వచ్చేందుకు పున్న 80 సెకండ్ల కాల వ్యవధిని 73 సెకండ్లకు తగ్గించేందుకు ప్రస్తుతం సోవియట్ ఇంజనీర్లు కృషి చేస్తున్నారు.

1976-80 మధ్యకాలంలో మెట్రో రైలు మార్గాన్ని ప్రస్తుతంవున్న 165 కిలోమీటర్ల నుండి 1 6 కిలోమీటర్లకు పెంచుతారు. అలాగే స్టేషన్ల సంఖ్యకూడా పెంచుతారు. 1980 నాటికి చెర్నిగ్ మాస్కో జనాభాను వ్యక్తిలో వుంచుకొని యీ విస్తరణ కార్యక్రమాన్ని చేపడుతున్నారు.

మాస్కోనగర శివార్లలో జనాభా పరిపోయేవిధంగా 320 కిలోమీటర్ల మెట్రో మార్గాన్ని నిర్మించాలనే ప్రణాళికసహా సోవియట్ నిపుణులు తయారుచేశారు.

లండన్ మెట్రోలో గత అనేక సంవత్సరాలుగా అనేకమార్పులు జరుగుతున్నప్పటికీ ఒక్కటిమాత్రం మారలేదు. అదేమంటే వర్షా అనేక సంవత్సరాలుగా మెట్రో రాజీ పడుతూంటే హామీచేయడం జరుగుతోన్నట్లు నాడే వుండిపోయింది.

ఎటువంటి పన్ను లేకుండా ఉచితంగా ప్రయాణం చేసే ఆంగ్లకవులు, వృద్ధుల కొరకు మాగ్నెటిక్ పంచ్ కార్డును ప్రవేశపెట్టారు. ఈ పరిస్థితి మార్చుకు మరా చేసే వక్షంలో మెట్రో రైలు మార్గం పూర్తిగా ఆటోమేటిక్ అయిపోతుంది. ప్రస్తుతం నెలవారి టిక్కెట్లు కొన్నవారు, ఉచితంగా ప్రయాణం చేసే వారు గేటువద్ద తమ కార్డును చూపించి లోపలికి వెళ్ళాలి. దీని స్థానే ఆటోమేటిక్ పంచింగ్ కార్డును ప్రవేశ పెడతారు.

గత 41 సంవత్సరాలుగా ప్రయాణీకుల మండే వసూలు చేసిన ఛార్జీ కేవలం 67 కోపెక్స్ రైలు మార్గం చేసేందుకు అత్యల్ప వ్యయానికి మాత్రమే సరిపోతుంది.

"చాచా నెహ్రూ"

(విశాలాంధ్ర విలేకరి)

ఒంగోలు, నవంబరు 16

నెహ్రూకు పిల్లలంటే అమితమైన ప్రేమ అని, అందుకే పిల్లలు ఆయనను "చాచా నెహ్రూ" అని పిలుస్తారని ఆర్థిక మంత్రి శ్రీ పి.వి.రంగారెడ్డి పేర్కొన్నారు.

నెహ్రూ జన్మదినోత్సవం సందర్భంగా ఎ.బి.యం జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఒక సభలో మాట్లాడుతూ ఆయన పై విధంగా అన్నారు.

ఆయన జన్మదినోత్సవాన్ని బాలల దినోత్సవంగా పాటించడం జరుగుతుందని ఆయన అన్నారు.

క్రమశిక్షణాయుతమయిన సరళీకరణ, అలవరచుకోవలసిందిగా ఆయన విద్యార్థులను ఉద్బోధించారు.

అంతకుముందు, జిల్లా కలెక్టరు శ్రీ కె. సాంబశివరావు యస్. సి. ఇన్సిస్ వందనాన్ని సమర్పించారు: లెఫ్టినెంట్ పద్మనాభ దీనిని నిర్వహించారు.

ఈ ఉత్సవాల సందర్భంగా జిల్లా స్థానిక సైన్యాలు మార్చ్ ఫిల్లు నిర్వహించింది. క్రీడలు నిర్వహించారు.

అంతకు ముందు శ్రీ స్వామివారి జాతీయ జెండాను ఎగుర వేశారు. క్రీడలు ప్రారంభోత్సవం చేశారు.

డి.ఆర్.ఓ. శ్రీ నారాయణరెడ్డి, పోలీసు సూపరింటెండెంటు శ్రీ కాంతమోహన్, ఏడు కలెక్టరు శ్రీ వంశీ, కార్యాల ప్రిన్సిపాళ్లు అధికారులు, అనధికారులు ఈ ఉత్సవాలలో పాల్గొన్నారు.

ఉత్సవానికి ముందుగా కలెక్టర్ సమక్షాన "మా తెలుగుతల్లికి మల్లెపూదండ" గీతాన్ని ఆలపించారు.

పిల్లలకు ఆహార పొట్లాలు పంపిణీ

ఇక్కడి తూర్పు క్రిస్టియన్‌పాలెంలోని పిల్లలకు కలెక్టర్ సకిమణి శ్రీమతి జ్ఞానాస్వామినాథన్ 400 ఆహార పొట్లాలను పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమాన్ని స్థానిక మహిళా సంఘాలు ఏర్పాటు చేసింది.

డాక్టర్ శ్రీమతి సుందరం మహిళాసంఘపు సభ్యులు ఇంటింటా పాల్గొన్నారు.

100 మంది పిల్లలకు బట్టలుకూడా పంపిణీ చేశారు.

మంగళగిరిలో పేరుకుపోయినచేనేతనిల్వలు

తక్షణ చర్యలకై శ్రీ చిమ్మన నాగభూషణం విజ్ఞప్తి

మంగళగిరి, నవంబరు 16

మంగళగిరిలో చేనేతబట్ట నిల్వలు పేరుకుపోయి మార్కెట్ వీధుల్లో పని చెప్పలేని స్థితి ఎర్పడింది.

మంగళగిరిలోవున్న 6 వేల మగ్గాలలో కో-ఆపరేటివ్ సొసైటీక్రింద పనిచేసే 100 మగ్గాలు మినహా మిగిలినవి నూటికి తొంభై మగ్గాలు మార్కెట్ వీధుల్లోనే పనిచేయాల్సి వస్తోంది. ఇవి కొద్ది మంది స్వంతంగా బట్ట తయారుచేసి అమ్ముబడుతాయి.

ఇటీవలి మార్కెట్ వీధుల్లో బట్ట నిలవలు చేరుకొని పోయాయి. సుమారు 70 లక్షల విలువగల చీరలు, సు. 4 లక్షల విలువగల అమెరికన్ షర్టింగ్, బట్ట నిల్వలు పేరుకొని వున్నాయి.

చేనేత కార్మికులకు పని చూపించాలంటే కనీసం గిట్టుబాటు ధర కైనా నిలవబడ్డ బట్టలు అమ్ముడు గాని పని చూపించలేమని ఏప్రిల్ నెలలో పని చూపించడానికి చేనేత బట్ట మార్కెట్టు పెట్టితే 7 గజాలచీరకు రు. 4 నష్టంతో అమ్మవలసి వస్తున్నదని అంటున్నారు. ఈ గడ్డు పరిస్థితిలో చిక్కుకున్న మార్కెట్ వీధుల్లో నిలవలేక పోవడంతో తయారవుతున్నారు. కొందరు అసలు వ్యాపారం మానుకొంటున్నారు. చేనేత బట్ట నిలవల మాంద్యంతో పాటు, నూలు, రంగుల ధరలు పెరుగుదల కారణాలు చేనేత కార్మికులు మరింత దుస్థితికి గురవుతున్నారు.

నూలు ధరలు 1975 నవంబరు నుండి 76 నవంబరు నాటికి:

60 నెంబరు తెలుపు పై పీర్‌పుల్- రు. 96 నుండి రు. 133 కు, రామకృష్ణపుల్ రు. 97 నుండి రు. 123 కి, కార్నెల్ రామకృష్ణ రు. 86 నుండి రు. 124 కు,

40 నెంబరు స్వామిజి పుల్ రు. 69 నుండి రు. 99 కి

ఇ. ఎ. టి. పుల్ రు. 60 నుండి రు. 91 కు పెరిగాయి.

రంగుల ధరలు:

గ్రీన్ రు. 400 నుండి 500 కి,
బ్లూ రు. 400 నుండి రు. 400 కు,
పైలెట్ రు. 300 నుండి రు. 500 కి,

పెరిగాయి.

ఈ పరిస్థితిలో వెంటనే చేనేత కార్మికులకు పని కల్పించడానికి, మార్కెట్ వీధుల్లో వున్న లక్షలాది రూపాయలు విలువగల చీరలు, అమెరికన్ షర్టింగు నిలువలకు తగు చర్యలు తీసుకోవాలని చేనేత కార్మికసంఘ కార్యదర్శి శ్రీ చిమ్మన నాగభూషణం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు.

నూలు ధరలు అదుపులో పెట్టేందుకు 1976 సంవత్సరం స్థూలకి నూలుధరలు ఉద్గంచాలని, రంగులు, రసాయనాలకు దాదాపు మార్కెట్టుకు విడుదల అయ్యేందుకు తగు చర్యలు తీసుకోవాలని, చేనేత బట్ట ఎగుమతులకు విదేశాలలో వున్న మార్కెట్టు అవకాశాలను పరిశీలించి అందుకనుగుణమైన బట్ట తయారీకి తగు చర్యలు తీసుకోవాలని, మొత్తం చేనేత పరిశ్రమలో నిర్వహిస్తున్న సంక్షోభం నివారించి పెట్టుకొని సహకార రంగాన్ని అభివృద్ధిపరుస్తూనే ప్రస్తుతం సహకార రంగం బయటవున్న సుమారు 90 మంది చేనేత కార్మికుల సంక్షేమం కొరకు తగు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

సూనె ధరలపెంపుదలను వద్దని సోమిరెడ్డి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, నవంబర్ 16

"కొత్తగా నూనె సరఫరాపై నిషేధం విధించే విషయం మేం ఆలోచించలేదు. అలా చేయడానికి పరిస్థితులు మారాలి. ఒత్తిడి చేయడానికి ఆర్థికాంశం" అని సోమిరెడ్డి అనే పేరయ రాజు అన్నారు.

న్యూఢిల్లీ పత్రికకు ఇంటర్వ్యూ ఇస్తూ నూనె ధరలు పెంచే సమస్యను అధ్యయనం చేయడంలో సోమిరెడ్డి తలెత్తిన విని సయపరిశీలనకు సమయం లేకుండా కాలక్షేపం ప్రయత్నిస్తుంది" అన్నారు.

నూనె ధరలు పెంచే విషయం పరిశీలించేందుకు పార్లమెంటు ఎగువసభ నేతల సంప్రదింపులు "డిసెంబర్ మధ్యలో జరుపుతారు. 8 నుండి 10 శాతం వరకు నూనె ధరలు పెరగవచ్చునని పరిశీలన దిశగానం.

"నూనె ధరలు ఒక్క మాకు మాత్రమే సంబంధించిన వైతే 1977 సంవత్సరాంతం వరకూ వాటిని స్థిరీకరించే వాళ్ళం. కాని ఒకేసారి మా హామీలు, కార్యక్రమాలు ఇలాటి స్థిరీకరణకు అవకాశ మివ్వ పోవచ్చు. తమ పెట్రోలియం ఉత్పత్తులకు అవసరమైన ముడి చమురు ధరలు తగిన చర్యలు తీసుకోకపోతే వారి ఆర్థిక సమస్యలు కొనసాగుతాయి. ఇతర దేశాలను దెబ్బ తీస్తాయి" అని అరిట్ న్యూస్ ఏజెన్సీకు చెప్పారు.

భర్తకా లేక భార్యకా?

ముజఫర్‌పూర్, నవంబరు 16

కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్స ఎవరు చేయించుకోవాలి, భర్తా లేక భార్యా? ఇది ఎంతోమంది దంపతుల్లో గందరగోళం కల్గిస్తున్నదని శ్రీ నవల్ కిషోర్ సిన్హా ఎం. పి. (కాం) అన్నారు.

ఇక్కడ రెండురోజులపాటు జరిగిన కుటుంబ నియంత్రణ శిబిరం ముగింపు సందర్భంగా మాట్లాడుతూ ఈనాటి దపాడ్ ప్రాంతంలో భర్తలు శస్త్ర చికిత్స చేయించుకోవాలని కార్యాలు, భార్యలు శస్త్రచికిత్స చేయించుకోవాలని భర్తలు పట్టబడుతున్నారని శ్రీ సిన్హా అన్నారు.

భర్తను వత్తిడి చేయడంలో విఫలమైన ఒకరోజు ఇద్దరూ పారిపోయినటువంటి కథలు తెలుసునని, అంతే చివరకు ఆమె తిరిగానికి వెళ్ళి శస్త్ర చికిత్స చేయించుకున్నారని. ఆ ప్రాంతంలో జరిగిన 500 శస్త్ర చికిత్సలో ఆత్మచికిత్స ట్యూబెక్టమీ అవసరమైనవి, సరిగా నడ్డుడు ముస్లిం స్త్రీలుకూడావున్నారని ఆయన అన్నారు.

భరత్-చైనాల సత్సంబంధాలు పాక్‌కు శ్రేయోదాయకమే

పాక్ ప్రధాని భుట్టో పత్రికా ఇంటర్వ్యూ

న్యూఢిల్లీ, నవంబరు 16

భారత్ - చైనాల మధ్య సంబంధాలు మెరుగైనట్లయితే పాకిస్తాన్‌కు కూడా ప్రయోజనకరమని పాకిస్తాన్ ప్రధాని జుల్ఫికర్ అలీ భుట్టో ఒక పత్రికా ఇంటర్వ్యూలో పాక్ రేడియో విస్తృత పరచుచేసింది.

చైనా-భారత సంబంధాలు మెరుగైతే ఉపఖండంలో శాంతి నెలకొంటుందని ఆయన అన్నారు.

విద్యుత్ హరణ బిల్లుకు పార్లమెంట్ ఆమోదం

న్యూఢిల్లీ, నవంబరు 16

కేంద్ర విద్యుత్‌మంత్రి శేషాద్రిగారు విద్యుత్ అవసరాల్ని కార్యక్రమాల్లో తమకార్యకలాపాలను అభివృద్ధిపరచడానికి బిల్లుకల్పించే 1976 విద్యుత్ (సవరణ) సవరణ బిల్లును నిన్న పార్లమెంటు ఆమోదించింది.

అలాగే విద్యుత్ చౌర్యాన్ని దుర్వినియోగాన్ని అరికట్టేందుకు ఉద్దేశించిన బిల్లుకు ఆమోదం లభించింది.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల క్రింద నెలకొల్పే జనరేటింగ్ కంపెనీలను సంఘాలు చేసే అధికారం యీ బిల్లుద్వారా కలుగుతుంది.

ఇంధన శాఖ డిప్యూటీ మంత్రి శ్రీ నిత్యానందప్రభుత్వ తన్నుకు జవాబుగా మాట్లాడుతూ సాధారణంగా జనరేటింగ్ కేంద్రాలు నెలకొల్పే బాధ్యత రాష్ట్రప్రభుత్వాలకు మాత్రమే వుండాలన్నారు.

పరికోతల ద్వారా వ్యవసాయ కార్మిక సంఘ నిధి

చుక్కలూరు, వాతనపర్తురు గ్రామాల్లో

తెనాలి, నవంబరు 16

తెనాలి తాలూకా చదలవాడ గ్రామ కమ్యూనిస్టుపార్టీ శాఖ ఆధ్వర్యాన యీ నెల 12 వ తేదీన 90 మంది వ్యవసాయ కార్మికులు, పేద రైతులు, రుసుములు, 5 ఎకరాల 27 సెంట్లలో పరికోతలని, సుమారు రు. 236-25 వ్యవసాయ కార్మిక సంఘ నిధికి సమర్పించారు.

అంతేగాక గ్రామ పార్టీ శాఖకై మరో 4 ఎకరాల 80 సెంట్లలో పరికోతలు రు. 216 సంపాదించారు.

ఈ కార్యక్రమంలో పాల్గొనవారికి ఎంతో ఉత్సాహంతో కృషి చేసింది.

పాతపాడుకుదురులో

దివి తాలూకా పాత పాడుకుదురు గ్రామ వ్యవసాయ కార్మిక సంఘం సభ్యులు 26 మంది స్త్రీలు 42 మంది గ్రామ కమ్యూనిస్టుపార్టీ శాఖ ఆధ్వర్యాన 4 ఎకరాల 30 సెంట్లలో పరికోతలు నిర్వహించారు.

పాలంపాడు ప్రాజెక్టుకు ప్రవేశద్వారం నుండి రు. 34.32 కోట్లు, నాగార్జునసాగర్ కుడికాలువకు రు. 6 కోట్లు, నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు రు. 136 కోట్లు అదనంగా కేటాయించినట్లు ప్రకటించారని తెలిపారు.

శ్రీ ఈశ్వరరెడ్డి కొత్త చిరునామా

న్యూఢిల్లీ, నవంబరు 16

లోక్ సభలోని కమ్యూనిస్టుపక్ష సభ్యులు శ్రీ పి. ఈశ్వరరెడ్డి ఎం.పి. చిరునామా ఈ క్రింది విధంగా మారిందని తెలుపుతున్నారు.

శ్రీ పి. ఈశ్వరరెడ్డి, ఎం. పి
12.ఎ, పికెట్ రోడ్,
న్యూఢిల్లీ-110001.

మంగళగిరిలో కుటుంబ నియంత్రణ

5 రోజుల్లో 670 ఆపరేషన్లు

మంగళగిరి, నవంబర్ 15

మంగళగిరిలో యీ నెల 5 వ ప్రారంభ సమయ కుటుంబ నియంత్రణ కేంద్రంలో 9 వ తేదీ నాటికల్లా వేసక్టమీ, ట్యూబెక్టమీ ఆపరేషన్లు మొత్తం 670 దాకా జరిగాయి.

ఇప్పటికే లక్ష్యాన్ని మించిన యీ కేంద్రాన్ని మెడికల్ ఆఫీసర్ డా॥ టి. సుధీర్ నిర్వహిస్తున్నారు.

వ్యవసాయంలో అధునాతన ఉత్పత్తిరకాల ప్రదర్శన

హైదరాబాదు, నవంబర్ 16

వ్యవసాయ రంగంలో యిటీవల వచ్చిన అధునాతన సాంకేతిక పరిజ్ఞానం, అందులోనూ ప్రాయోగిక కేంద్రాలలో రూపొందించే ప్రత్యేకించి పంటరకాలకు చెందిన రకాలను రాష్ట్ర వ్యవసాయశాఖ డైరెక్టరేట్ ఫీల్డ్ సిబ్బంది మెన్న రాజేంద్ర నగర్‌లో ప్రదర్శన ఏర్పాటుచేశారు.

ఈ ప్రదర్శనను రాజేంద్ర నగర్, హిమాయత్‌నగర్ సమితులలోని సుమారు 5000 మంది రైతులు తిలకించారు.

'రైతుల దినోత్సవం' సందర్భంగా గాంధీ భవన్‌లో ప్రదర్శన ఏర్పాటు చేశారు. నేటి పాడుదల, విద్యుత్ బావులనీని ఏర్పాటు చేశాయి.

ప్రదర్శనలో 2.71 లక్షల హెక్టార్లకు నీటి సరఫరాచేసేందుకు వీలయిన 20 కోట్ల రూపాయలతో నిర్మించబడ్డ జోడంపాయి బహుద్దేశ్య సారక ప్రాజెక్టు నమూనా తరహాలో కనావుంది.

ప్రాజెక్టుకుసంబంధించి 100 రిజర్వాయర్ పథకాలు, 188 గిరిజన ప్రాంతాల ఇరిగేషన్ కాలువల నమూనాలు కూడా చూపబడ్డాయి. నీటితోపాటు ఆహార, ధాన్యాల విద్యుత్ కర్మాగారాల దర్శనాన్ని ఇంజన్ల నమూనాలు కూడా ప్రదర్శించారు.

పాకిస్తాన్ పార్లమెంటు అనౌపచారిక ఎన్నికలు

వాయిదాకు అధికారం

న్యూఢిల్లీ, నవంబరు 17

పార్లమెంటులో పాకిస్తాన్ పార్టీల అనౌపచారిక సమావేశం ఎన్నికలు వాయిదా వేయడానికి ప్రధాని జుల్ఫికర్ అలీ భుట్టోకు అధికారం ఇవ్వాలని తీర్మానించింది.

ఎన్నికలు ఎప్పుడు జరుపుతారో పార్టీలు నిర్ణయించుకోవాలని ఆయన అన్నారు.

అయితే ఎన్నికలు ఎప్పుడు జరిగేదీ కూడా చెప్పలేనని ఆయన అన్నారు.

పార్టీలు కూడా ఎన్నికలు చేసే సంప్రదాయం పరస్పర గౌరవంతో జరిగాలని సూచించాయి.

నాణ్యమైన ప్లాస్టిక్ వస్తువుల ఉత్పత్తి

మంత్రి మూలవ్యాపి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, నవంబరు 16

పట్టణ, గ్రామీణ ప్రాంతాల ప్రజలు వాడుకోనేందుకు అధిక నాణ్యత, మన్నిక, కళాత్మకంగా వుండేట్లు ప్లాస్టిక్ వస్తువులను ఉత్పత్తిచేయాలని పరిశ్రమలు ఉత్పత్తిదారులను పెట్రోలియం కాలపిందాల శ్రీ కె. టి. మూలవ్యాపి కోరారు.

ప్లాస్టిక్ ఉత్పత్తిదారుల అసోసియేషన్ నిర్వహించిన సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తూ ఆయన ఈ విధంగా పిలుపునిచ్చారు.

ఇటీవల ప్రభుత్వం ప్లాస్టిక్ వస్తువుల ఉత్పత్తిపై నిషేధాన్ని ఎత్తివేసిన తరువాత ఈ పిల్లలు ఉనికిస్తున్నాయి.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల క్రింద నెలకొల్పే జనరేటింగ్ కంపెనీలను సంఘాలు చేసే అధికారం యీ బిల్లుద్వారా కలుగుతుంది.

ఇంధన శాఖ డిప్యూటీ మంత్రి శ్రీ నిత్యానందప్రభుత్వ తన్నుకు జవాబుగా మాట్లాడుతూ సాధారణంగా జనరేటింగ్ కేంద్రాలు నెలకొల్పే బాధ్యత రాష్ట్రప్రభుత్వాలకు మాత్రమే వుండాలన్నారు.

రాష్ట్రప్రభుత్వాల చేత తగు లాభం కలిగించేందుకు లేక చేపట్టిన పథకాలు నెలకొల్పలేని సమయంలో కేంద్రప్రభుత్వం జనరేటింగ్ కార్యక్రమాన్ని చేపడుతుంది.

దేశంలో మారుమూల ప్రాంతాల్లో రాష్ట్రాల్లో మినహా విద్యుత్ సరఫరా వర్తించేదాకా మెరుగ్గా వుండాలని మంత్రి చెప్పారు.

వ్యవసాయరంగానికి సంబంధించి గ్రామీణ విద్యుదీకరణ గరిష్ట పరిధిలోనే పొందడానికి పంపుసెట్లను విద్యుదీకరించడానికి ప్రాధాన్యత యివ్వాలని గ్రామీణ విద్యుదీకరణ కార్పొరేషన్‌ను కోరుతున్నట్లు గుర్తించిన ప్రొఫెసర్ ప్రసాద్ తెలిపారు.

వ్యవసాయ నిరోధించడం ద్వారా లభ్యమవుతున్న విద్యుత్‌ను గరిష్ట స్థాయిలో సద్వినియోగం చేసుకోవాల్సినట్లయితే కఠినమైన పథకాలు అవసరమని ఆయన వాక్రుచ్చారు.

ఎనిమిదిగంటల విద్యుత్ సరఫరాను అందరాయం కలగనివిధంగా గ్రామీణ విద్యుదీకరణ సమర్థవంతం చేయడానికి అన్ని చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.

మణిపూర్‌లోని లోక్‌తక్ జల విద్యుత్ కేంద్రాన్ని ప్రస్తావిస్తూ, అనివార్యమైన ఊగిసలాడ వ్యవస్థల్లో దాని సమర్థతకు ప్రతిబంధక పేర్కొనబడిందని, ఈ సమస్యలను నిపుణుల కమిటీ పరిశీలిస్తుందని ఆయన పేర్కొన్నారు.

కమ్యూనిస్టు సభ్యులు

శ్రీ కె.ఎస్. ఆనంద్ రిసూండ్

మొదటి చట్టాన్ని సవరించే సమగ్ర బిల్లును ప్రభుత్వం తూర్చాలని, జాతీయ విద్యుత్ గ్రిడ్‌ను నెలకొల్పి, ప్రస్తుత తన్ను ప్రయోజిత రంగ విద్యుత్ కేంద్రాలను ప్రభుత్వం స్వాధీనం చేయాలని కమ్యూనిస్టు సభ్యులు శ్రీ కె. ఎస్. ఆనంద్ చర్చను ప్రారంభిస్తూ డిమాండ్ చేశారు.

కేరళలో మరిన్ని విద్యుత్ కేంద్రాలను నెలకొల్పాలని శ్రీమత